ప్రభాత

# నేటి సాక్షి

తెలుగు దిన పత్రిక | TGTEL/25/A0100 | వాస్తవాలే వార్తలుగా..

29.7.2025 మంగళవారం Tuesday | సంపుటి (volume): 1 సంచిక (Issue): 53 | పేజీలు : 17 Pages : 17 | వెల రూ. 2.00 | Published from : Hyderabad Circulated to : Telangana



## రిపోర్టర్లు కావలెను

జర్నలిజంలో ఆసక్తి ఉన్నవారికి నేటి సాక్షి ఆహ్వానం పలుకుతుంది.

తెలుగు రాష్ట్రాలలో జిల్లా, నియోజకవర్గ, మండల స్థాయిల్లో రిపోర్టర్లుగా పని చేయుటకు ఆసక్తి, అనుభవం ఉన్నవారు ఈ క్రింది నంబర్లకు కాల్ చేసి సంప్రదించగలరు.

9119949944

7897222788 - 7897222789






అడవితల్లి నుదిట..

కొడిగడుతున్న నక్సలిజం

# రక్తతిలకం

మార్చి 31లోగా 'అంతం చేయడం' సాధ్యమేనా.?

- ఓవైపు 'అగ్రనేత'లు హతం..
- మరోవైపు 'పెద్ద ఎత్తున క్యాడర్ లొంగుబాటు'..
- సతమవుతున్న పార్టీ పైచేయి సాధించేనా.?
- జూలై 28 నుంచి ఆగస్టు 3 వరకు 'అమరవీరుల సంస్మరణ వారోత్సవాలు'
- అప్రమత్తమైన పోలీసులు.. భయంగుప్పిట అటవీ గ్రామాలు

05





## పరువు హత్య

- అక్కను చంపిన తమ్ముడు
- ప్రేమ వ్యవహారంలో విషాదం

.. వివరాలు 3లో



## ఫిడే చెస్ ఛాంపియన్ దివ్య దేశ్‌ముఖ్

అభినందించిన సీఎం రేంవత్

.. వివరాలు 2లో

## గోల్కొండ పరిధిలో చిరుత

సీసీ కెమెరాకు చిక్కిన దృశ్యాలు

.. వివరాలు 2లో



# భారత రత్న ఇవ్వాలి

## విలువల రాజకీయాలకు ఆద్యుడు జైపాల్ రెడ్డి

- తెలంగాణ సాధనలో ఆయన పాత్ర అసామాన్యం
- ఆయనకు భారత ఇవ్వాలి
- జైపాల్‌రెడ్డి వర్ధంతిలో మంత్రి పొన్నం ప్రభాకర్
- పలువురు మంత్రులు, నేతల నివాళి

**హైదరాబాద్, జులై 28:** తెలంగాణ ముద్దుబిడ్డ, విలువల విఖ్యాతకుడు ఎస్ జైపాల్ రెడ్డి అని రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. సోమవారం నెక్లెస్ రోడ్ స్మృతి స్థలంలో ఎస్ జైపాల్ రెడ్డి ఆరవ వర్ధంతి సందర్భంగా ఆయన మెమోరియల్ వద్ద పుష్పగుచ్చాలు ఉంచి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలో జైపాల్ రెడ్డి పాత్ర ఎనలేనిదని అలాగే అభివృద్దే లక్ష్యంగా రాజకీయాలకు అతీతంగా గణనీయమైన సేవలందించారని, ముఖ్యంగా యువతరానికి ఆయన ఆదర్శమనిన్నారు. విద్యార్థిదశ నుండి ఒక లీడర్‌గా, కేంద్ర మంత్రిగా అందించిన మహనీయ సేవలు నేటి యువతకు ఆదర్శంగా నిలుస్తాయని అన్నారు. అజాతశత్రువు కీర్తిశేషులు ఎస్ జైపాల్ రెడ్డి అని రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. స్మృతి స్థల్ లో పుష్ప గుచ్చాలు ఉంచి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కేంద్ర మంత్రి, ఎంపీ, రాజ్యసభ సభ్యులుగా

మిగతా 2 లో



## ఆపరేషన్ సిందూర్

# భారత్ సత్తాకు నిదర్శనం

- మన సైనిక సత్తాను ప్రపంచమంతా గుర్తించింది
- ఉగ్రదాడికి ప్రతీకారంగానే ఉగ్రమూకలపై దాడి
- పాక్ దాడిని ప్రతిదాడితో ఘోరంగా దెబ్బతీసాం
- మన సైన్యం నిర్వహించిన పాత్ర అమోఘం
- లోక్‌సభలో ఆపరేషన్ సిందూర్‌పై చర్చలో కేంద్ర రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్

04



**న్యూఢిల్లీ, జులై 28:** ఆపరేషన్ సిందూర్ భారత్ సత్తాకు నిదర్శనమని, మన వీరజవాన్ల పాత్ర వెలకట్ట లేనిదని కేంద్ర రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. ఆపరేషన్ సిందూర్‌తో ప్రపంచానికి మన సత్తా చాటామని తెలిపారు. పహల్గాం ఉగ్రదాడి, ఆపరేషన్ సిందూర్‌పై లోక్‌సభలో సోమవారంనాడు ప్రత్యేక చర్చను రాజ్‌నాథ్ సింగ్ ప్రారంభించారు. ఏప్రిల్ 22న పహల్గాం ఉగ్రదాడికి ప్రతిగా ఆపరేషన్ సిందూర్ పేరుతో మిలటరీ యాక్షన్ చేపట్టింది. దీనిపై ప్రత్యేక చర్చలో రాజ్‌నాథ్ సింగ్ పాల్గొంటూ, కేవలం 22 నిమిషాల్లో ఆపరేషన్ సిందూర్ పూర్తి చేశామని చెప్పారు. పహల్గాం దాడిలో అమాయకులు ప్రాణాలు కోల్పోయారని రాజ్‌నాథ్ ఆవేదన వ్యక్తం చేశారు. ఇందుకు ప్రతిగా పాక్ ఉగ్రవాద స్థావరాలపై వ్యూహాత్మకంగా దాడి చేశామని, 9 ఉగ్ర శిబిరాలను భారత సైన్యం ధ్వంసం చేసిందని, 100 మందికి పైగా

మిగతా 4 లో



04

## కాశ్మీర్‌లో భారీ ఎన్‌కౌంటర్

### పహల్గామ్ ఉగ్రవాదుల హతం

నలుగురిలో ముగ్గురిని మట్టుబెట్టినట్లు సమాచారం

కాశ్మీర్‌లో భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. 2 నెలల క్రితం పహల్గామ్ ఉగ్రదాడికి పాల్పడ్డ నలుగురిలో ముగ్గురిని భద్రతా బలగాలు ఎన్‌కౌంటర్ చేశాయి.



## గద్వాల పత్తి రైతులకు 700కోట్లు చెల్లించండి

- విత్తన కంపెనీలకు మంత్రి తుమ్మల ఆదేశం
- ఆలస్య చెల్లింపులపై మంత్రి ఆగ్రహం
- మంత్రి జూపల్లితో కలసి సచివాయంలో సమీక్ష

02

జోగులంబ గద్వాల జిల్లా పత్తి రైతులకు సంబంధించిన పెండింగ్ బిల్లులను నెలలోగా చెల్లించాలని సీడ్స్ కంపెనీలను మంత్రి తుమ్మల ఆదేశించారు. సుమారు 700కోట్లు బకాయిలు ఉన్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు.

# అజాతశత్రువు జైపాల్‌రెడ్డి

మొదటి పేజీ తరువాయి

ఎన్నో సేవలు అందించారని హైదరాబాద్ మెట్రో, అండర్ గ్రౌండ్ డ్రైనేజీకి ఎంతో కృషి చేశారని అలాగే కేంద్ర మంత్రిగా ఉన్నప్పుడు తెలంగాణలో వివిధ అభివృద్ధి పనులకు పదివేల కోట్ల రూపాయలు అలాగే నల్గొండ జిల్లాకు 400 కోట్ల రూపాయలు కేటాయించడం జరిగిందని అన్నారు. విశిష్ట సేవలు అందించిన వ్యక్తిగా జైపాల్ రెడ్డిని కేంద్ర ప్రభుత్వం గుర్తించి భారతరత్న అందించాలని అన్నారు. రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ జైపాల్ రెడ్డి ప్రజా సేవకు నిలువెత్తు సాక్ష్యం అని, తెలంగాణ రాష్ట్ర అవతరణలో ఆయన పాత్ర కీలకమని అన్నారు. స్టూడెంట్ లీడర్‌గా, కేంద్ర మంత్రిగా అటు దేశానికి ఇటు తెలంగాణకు ఎన్నో విలువైన సేవలు అందించారని విలువలకు ఎంతో ప్రాధాన్యత ఇచ్చే వారని, ఉత్తమ పార్లమెంటేరియన్ అవార్డు అందుకోవటం ఆయన గొప్పతనానికి నిదర్శనమని అన్నారు. రాజకీయాల్లో మచ్చలేని మనిషిగా ఎదిగారని నేటి తరం ఆయనను స్ఫూర్తిగా తీసుకోవాలని అన్నారు. స్వర్గీయ జైపాల్ రెడ్డి కుటుంబాన్ని శాసనసభ స్పీకర్, శాసనమండలి చైర్మన్, మంత్రులు, ప్రజా ప్రతినిధులు, ప్రముఖులు పరామర్శించారు.స్మృతి స్థల్ లో మాజీ కేంద్రమంత్రి కీర్తిశేషులు ఎస్ జైపాల్ రెడ్డి ఘాట్ నందు శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, మంత్రి వాకిటి శ్రీహరి, హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ, కేంద్ర మాజీ మంత్రి పల్లం రాజు, సుప్రీం కోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ సుదర్శన్ రెడ్డి ప్రభుత్వ సలహాదారులు కేశవరావు, రైతు కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డి, తెలంగాణ ప్రణాళిక



సంఘం ఉపాధ్యక్షులు చెన్నారెడ్డి, బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్, మాజీ మంత్రులు సంబాని చంద్రశేఖర్, మాజీ ఎంపీలు హనుమంతరావు, రవీంద్ర నాయక్, మధు యాష్కీ గౌడ్ ఎమ్మార్పీ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ, స్వర్గీయ జయపాల్ రెడ్డి కుటుంబ సభ్యులు, ముఖ్యమంత్రి కుటుంబ సభ్యులు, పుర ప్రముఖులు, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు వర్ధంతి సందర్భంగా ఘాట్ వద్ద ఘనంగా నివాళులర్పించారు. జైపాల్ రెడ్డి వె-ంమోరియల్ వద్ద శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి,శాసన సభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, రాష్ట్ర మంత్రులు పొన్నం ప్రభాకర్, కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి, గడ్డం వివేక్ వెంకటస్వామి, వాకిటి శ్రీహరి, ఇతర ప్రమ-ంఖులు నివాళులు అర్పించారు. జైపాల్ రెడ్డి కుటుంబ సభ్యులను నేతలు పరామర్శించారు.

# గోల్కొండ పరిధిలో చిరుత

## సీసీ కెమెరాకు చిక్కిన దృశ్యాలు



**హైదరాబాద్, జులై 28:** నగర శివార్లలోని గండిపేట్ మండలంలోని వివిధ గ్రామాల ప్రజలకు గతవారం రోజులుగా చుక్కలు చూపిస్తున్న చిరుత గోల్కొండ ఆర్మీ పరిధిలోని ఇబ్రహీంబాగ్‌లో ప్రత్యక్షమయ్యింది. లంగర్‌హౌజ్-నార్సింగి ప్రధాన రహదారిలో ఆర్మీ సెంటర్ సమీపంలో ఆదివారం రాత్రి చిరుతపులి రోడ్డు దాటుతుండగా గమనించిన ప్రయాణికులు పోలీసులకు సమాచారం అందించగా, సిసి కెమెరాలను పరిశీలించి నిర్ధారణ చేసుకున్న పోలీసులు పరిసర ప్రాంతాలప్రజలను అప్రమత్తం చేశారు. గతవారం రోజులక్రితం మంచిరేవులలో ఓ కొండపై చిరుతపులి కూర్చోగా,సమీపంలోని ఓ విల్లా వాసులు గమనించి ఫోటోలు తీసి అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. దీంతో రంగంలోకి దిగిన అటవీశాఖ అధికారులు గ్రేహౌండ్స్ సమీపంలో 4 బోన్‌లు, సిసి కెమెరాలను ఏర్పాటు-చేశారు. వారంరోజులుగా పరిసర ప్రాంతాల్లో వెదికినా చిరుతపులి ఆచూకి లభించలేదు. అయితే, ఆదివారం రాత్రి ఇబ్రహీంబాగ్ సమీపంలో ప్రధాన రోడ్డు దాటుతుండగా ప్రయాణికుల కంటబడింది. దీంతో స్థానికప్రజలు ఆందోళన చెందుతున్నారు. మంచిరేవుల, బైరాగిగూడ, నార్సింగి, ఇబ్రహీంబాగ్ పరిసర ప్రాంతాల్లోనే చిరుతపులి సంచరిస్తున్నట్లు-గా అటవీశాఖ అధికారులు వలవేసి పట్టు-కునేందుకు మరిన్ని బోన్‌లు ఏర్పాటు చేస్తున్నారు. పరిసర ప్రాంతాల ప్రజలూ అప్రమత్తంగా ఉండాలని పోలీసులు,అటవీశాఖ అధికారులు హెచ్చరిస్తున్నారు. చిరుతపులి సంచారం మంచిరేవుల,నార్సింగి వాసులకు కంటిమీద కునుకులేకుండా చేస్తోంది. మంచిరేవుల సమీపంలో ఉన్న పార్కుసైతం తాళం వేశారు. ఔటర్ సర్వీసు రోడ్డుపై ప్రయాణించాలంటేనే ప్రజలు ఆందోళన చెందుతున్నారు.

# రాష్ట్రంలో మీనాక్షి పాదయాత్ర

## జూలై 31 నుంచి ఆగస్టు 6 వరకు పర్యటన



**హైదరాబాద్, జులై 28:** తెలంగాణ కాంగ్రెస్ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ తన నియోజకవర్గ పర్యటనలో భాగంగా పాదయాత్రలను ప్రారంభించబోతున్నారు. జూలై 31 నుంచి ఆగస్టు 6 వరకు వివిధ నియోజకవర్గాల్లో పాదయాత్రలు, శ్రమదానం కార్యక్రమాలు, పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమావేశాలు నిర్వహించనున్నట్లు- పార్టీ వర్గాలు వెల్లడించాయి. పాదయాత్రల షెడ్యూల్ ప్రకారం, జూలై 31న పరిగి పట్టణంలో సాయంత్రం పాదయాత్ర చేపట్టనున్నారు. ఈ పాదయాత్ర అనంతరం పరిగిలో రాత్రి బస చేయనున్నారు. ఆగస్టు 1న ఉదయం శ్రమదానం కార్యక్రమంలో పాల్గొని పార్టీ నాయకులు, కార్యకర్తలతో ప్రత్యేక సమావేశం నిర్వహిస్తారు. అదేరోజు సాయంత్రం ఆందోల్ నియోజకవర్గంలో పాదయాత్ర చేస్తారు.ఆగస్టు 2న శ్రమదానం కార్యక్రమంతోపాటు కార్యకర్తల సమావేశం ఉంటుంది. సాయంత్రం 5 గంటలకు ఆర్మూరులో పాదయాత్ర చేపడతారు. ఆగస్టు 3న ఉదయం శ్రమదానం నిర్వహించి, అదే రోజు సాయంత్రం 5 గంటలకు ఖానాపూర్‌లో పాదయాత్ర ఉంటుంది.ఆగస్టు 4న ఉదయం శ్రమదానం అనంతరం కార్యకర్తలు, నాయకులతో



సమావేశం నిర్వహిస్తారు. అదే రోజు సాయంత్రం చొప్పదండి లో పాదయాత్ర చేసి రాత్రి బస చేస్తారు. ఆగస్టు 5న ఉదయం శ్రమదానం అనంతరం సమావేశం నిర్వహించి, సాయంత్రం వర్ధన్నపేట లో పాదయాత్ర చేపడతారు. చివరిగా ఆగస్టు 6న శ్రమదానం, కార్యకర్తలతో సమావేశం నిర్వహించి పాదయాత్రలను ముగిస్తారు.

# ఎంబీబీఎస్ సీట్ల స్థానికతపై తెలంగాణ హైకోర్టు కీలక తీర్పు

**హైదరాబాద్, జులై 28 :** ఎంబీబీఎస్ సీట్ల స్థానికతపై తెలంగాణ హైకోర్టు కీలక తాత్కాలిక తీర్పును ఇచ్చింది. కేఎన్‌ఆర్‌యూహెచ్‌ఎస్ కౌన్సెలింగ్ దరఖాస్తుదారులను స్థానికులుగా



పరిగణించాలని హైకోర్టు ఆదేశించింది. తుది తీర్పు వచ్చే వరకు రిజిస్ట్రేషన్‌లో చేర్చాలని ఉత్తర్వులు జారీ చేసింది. హైకోర్టు తీర్పుతో సుమారు 100 మంది అభ్యర్థులకు తాత్కాలిక ఊరట లభించింది. జూలై 30వ తేదీతో రిజిస్ట్రేషన్ ముగియనుండటంతో హైకోర్టు ఈ కీలక తీర్పు నిచ్చింది. శాశ్వత నివాసంతోనూ స్థానికత మంజూరు చేయాలని కోర్టు అభిప్రాయపడింది. గత ఏడాది ఇచ్చిన హైకోర్టు ఆర్డర్స్ ఫాలో కావాలని ఆదేశించింది. కాగా, జూలై 15వ తేదీన విడుదలైన ప్రాస్పెక్టస్, నోటిఫికేషన్‌పై అభ్యంతరాలు వ్యక్తం అయ్యాయి.

# గద్వాల పత్తి రైతులకు 700కోట్లు చెల్లించండి

- విత్తన కంపెనీలకు తుమ్మల ఆదేశం
- ఆలస్య చెల్లింపులపై మంత్రి ఆగ్రహం
- మంత్రి జూపల్లితో కలసి సమీక్ష



**హైదరాబాద్, జులై 28:** జోగులంబ గద్వాల జిల్లా పత్తి రైతులకు సంబంధించిన పెండింగ్ బిల్లులను నెలలోగా చెల్లించాలని సీడ్స్ కంపెనీలను రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు ఆదేశించారు. అన్ని కంపెనీలు కలిపి సుమారు రూ.700 కోట్లు రైతులకు బకాయిలు ఉన్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. రైతులు, వారిపై ఆధారపడిన రైతుకూలీలు ఆర్థిక సమస్యలతో ఇబ్బంది పడుతున్నారని, వారికి చెల్లించాలని బకాయిలను వెంటనే చెల్లించాలని స్పష్టం చేశారు. సోమవారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో జరిగిన సమీక్షా సమావేశంలో మంత్రి మాట్లాడుతూ గద్వాల జిల్లా రైతులు సుమారు 50వేల ఎకరాల్లో పత్తి విత్తనాలను సాగు చేశారని, నెలల గడిచినా ఇప్పటి వరకు వారికి సంబంధిత కంపెనీలు చెల్లింపులు చేయలేదని స్థానిక ఎంఎల్ఏ కృష్ణామోహన్‌రెడ్డి ప్రభుత్వ దృష్టికి తీసుకొచ్చారన్నారు. రైతుల సంక్షేమమే ప్రభుత్వ ప్రథమ లక్ష్యమని, రైతులకు ఎలాంటి అసౌకర్యం కలిగినా సహించేది లేదని మంత్రి స్పష్టం చేశారు.గద్వాల జిల్లా రైతాంగం పత్తి విత్తనాల ఉత్పత్తిలో దేశంలోనే ప్రథమ స్థానంలో ఉందని, దేశానికి తలమానికమని రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. విత్తన ఉత్పత్తి చేసి కంపెనీలకు అందిస్తే ఆయా కంపెనీలు రైతులకు ఇప్పటి వరకు ఇవ్వాల్సిన డబ్బులు చెల్లించకపోవడం విచారకరమని అన్నారు. ఇప్పటికైనా ఆయా కంపెనీలు తక్షణమే స్పందించి నెలరోజుల్లోగా ఉన్న బకాయిలను రైతులకు చెల్లించి వారిని ఆదుకోవాలని కంపెనీల ప్రతినిధులను ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం రైతుభరోసా లాంటి కార్యక్రమాలతో రాష్ట్ర రైతాంగానికి వెన్నుదన్నుగా నిలిచిందన్నారు. వేల కోట్ల రూపాయలు రైతులకు ఇచ్చి ఆర్థికంగా ప్రభుత్వం ఆదుకుంటు-ందన్నారు. రైతులకు లాభం, సౌకర్యం, సంక్షేమం మా ప్రాధాన్యమని మంత్రి అన్నారు. రాష్ట్ర పర్యాటకశాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, స్థానిక ఎంఎల్ఏ కృష్ణమోహన్ రెడ్డి, రాష్ట్ర విత్తన అభివృద్ధి స్థంస్థ చైర్మన్ అన్వేష్‌రెడ్డి, రాష్ట్ర వ్యవసాయ శాఖ సంచాలకులు డాక్టర్ గోపిలు పలు సీడ్ కంపెనీ ప్రతినిధులతో సచివాలయంలో సమావేశమయ్యారు. ఈ సమావేశంలో రాష్ట్ర సీడ్స్ మెన్ అసోసియేషన్ ప్రతినిధులు రామకృష్ణ, ప్రవీణ్, వివిధ కంపెనీల ప్రతినిధులు, రాష్ట్ర వ్యవసాయశాఖ అధికారులు పాల్గొన్నారు.

# విద్యుత్ సరఫరాలో అలర్ట్‌గా ఉండాలి

## ఇంధనశాఖ ముఖ్యకార్యదర్శి నవీన్ మిట్టల్



**హైదరాబాద్, జులై 28:** గతేడాదితో పోల్చుకుంటే ఈ వర్షాకాలంలో విద్యుత్ డిమాండ్ భారీగా పెరుగుతున్నదని, రానున్న రోజుల్లో మరింతగా పెరిగే అవకాశమున్నందున విద్యుత్ అధికారులు మరింత అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర ప్రభుత్వ ఇంధనశాఖ ముఖ్యకార్యదర్శి నవీన్ మిట్టల్ విద్యుత్ అధికారులను ఆదేశించారు. దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణి సంస్థ అధికారులతో చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ ముషారఫ్ ఫరూఖీతో కలిసి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో మిట్టల్ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి, ఉప ముఖ్య మంత్రి విద్యుత్ శాఖకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నారని, విద్యుత్ సరఫరాపై నిరంతర పర్యవేక్షణ చేస్తున్నారని తెలిపారు. గ్రేటర్ హైదరాబాద్ నగరంలో పారిశ్రామిక, వాణిజ్య రంగాలతో పాటు గృహ రంగంలో కూడా భారీ వినియోగం నమోదవుతుంది. దీనికి తోడు, వ్యవసాయానికి నిరంతర విద్యుత్ అందుబాటులో ఉండటంతో లక్షలాది మోటర్లు నిరంతరం నడుస్తున్నాయి. ఫలితంగా వర్షాల సీజన్‌లో కూడా భారీగా డిమాండ్ నమోదవుతున్నది. గతేడాదిజులై 31 న 13541 మెగావాట్లుగా నమోదయిన గరిష్ట డిమాండ్ ఈ ఏడాది జులై 16న 14.05 శాతం పెరుగుదలతో 15443 మెగావాట్లు-గా నమోదయ్యిందన్నారు. పుష్కలంగా వర్షాలు పడుతుండటంతో నీటి లభ్యత బాగా పెరిగింది. వరి నాట్లు జోరందుకోవడంతో రానున్న రోజుల్లో విద్యుత్ డిమాండ్ భారీగా పెరిగే అవకాశముంది. ఈ నేపథ్యంలో సీఎండీ స్థాయి నుండి కింది స్థాయి సిబ్బంది వరకు అప్రమత్తంగా వుంటూ ఎలాంటి అవాంతరాలు ఉత్పన్నం కాకుండా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ముఖ్యంగా ఈ వర్షాల సీజన్‌లో అధికారులు, సిబ్బంది మరింత అప్రమత్తంగా వుంటూ, వర్షాలు కురిసేటప్పుడు తప్పనిసరిగా తమ కార్యాలయాల్లో అందుబాటులో వుంటూ సరఫరా పర్యవేక్షించాలని నవీన్ మిట్టల్ అధికారులను ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో డైరెక్టర్లు డా. నర్సింహులు, చక్రపాణి, కృష్ణా రెడ్డి, చీఫ్ ఇంజినీర్లు, సూపెరింటెండింగ్ ఇంజినీర్లు, డివిజనల్ ఇంజినీర్లు పాల్గొన్నారు.



# ఫిడే ప్రపంచ మహిళల చెస్ ఛాంపియన్‌గా దివ్య

## అభినందించిన సిఎం రేంవత్ రెడ్డి

**హైదరాబాద్, జులై 28:** ఫిడే ప్రపంచ మహిళల చెస్ ఛాంపియన్‌గా అవతరించిన దివ్య దేశ్‌ముఖ్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభినందించారు. ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా సిఎం రేవంత్ పోస్టు పెట్టారు. దివ్య దేశ్‌ముఖ్ తోటి భారతీయ గ్రాండ్‌మాస్టర్ కోనేరు హంపితో తలపడి ప్రతిష్టాత్మక -టైటిల్‌ను సాధించడం చాలా గొప్ప విషయమని, ఇద్దరూ కలిసి దేశం గర్వపడేలా చేశారని ఆయన కొనియాడారు. సెమీ-ఫైనల్స్‌లో ప్రపంచ స్థాయి ప్రత్యర్థులను ఓడించి, మన సత్తా ఏంటో చూపించారని ఆయన ప్రశంసించారు. సరైన అవకాశాలు లభించినప్పుడు మహిళలు ఎంత ఎత్తుకు ఎదగగలరో నిరూపించారని ఆయన తెలిపారు. మీ ప్రయాణం ఎంతో మందిలో స్ఫూర్తి నింపుతుందని, దివ్య దేశ్‌ముఖ్ , కోనేరు హంపిలు ఇద్దరూ రాబోయే రోజుల్లో మరిన్ని గొప్ప విజయాలు సాధించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆకాంక్షించారు. కాగా, ఫైనల్స్‌లో వీరిద్దరి మధ్య జరిగిన తొలి ర్యాపిడ్ -టై బ్రేకర్ డ్రాగా ముగియగా రెండో గేమ్‌లో మొత్తం 75 ఎత్తుల్లో దివ్య విజయం సాధించారు. 2025 ఫిడే మహిళల ప్రపంచ కప్ ఫైనల్స్‌కు చేరిన తొలి క్రీడాకారిణిగా ఆమె నిలిచిన విషయం తెలిసిందే. ఇప్పుడు అదే టోర్నీలో విజేతగా ఆవిర్భవించడం విశేషం.

నేటి సాక్షి
TGTEL/25/A0100 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
మంగళవారం 29 జూలై 2025 హైదరాబాద్


# సిగాచీ బాధితులకు అందని సాయం

- కోటి పరిహారం ప్రకటించినా మృతుల కుటుంబాలకు దక్కలేదు
- కుటుంబాలతో కలిసి కలెక్టరేట్‌కు హరీష్ నిరసన



**సంగారెడ్డి, జూలై 28:** సిగాచీ బాధిత కుటుంబాలకు ఇప్పటికీ పరిహారం అందలేదని మాజీ మంత్రి హరీశ్‌రావు అన్నారు. సిగాచీ ప్రమాద బాధిత కుటుంబాలకు న్యాయం చేయాలంటూ ఆయన సంగారెడ్డి అదనపు కలెక్టర్‌ను కలిశారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. సిగాచీ ప్రమాదంలో మృతుల కుటుంబాలకు రూ.కోటి పరిహారం ఇప్పిస్తామని సీఎం చెప్పారు. రోజులు గడుస్తున్నా.. ఎవరూ పట్టించు కోవడం లేదు. పరిహారం అందలేదని బాధిత కుటుంబసభ్యులు ఆందోళనలో ఉన్నారు. ఎప్పుడు పరిహారం ఇస్తారని నిలదీస్తున్నారు. పరిహారం కోసం అధికారులను కలిస్తే నిర్లక్ష్యంగా సమాధానాలు ఇస్తున్నారు. కొన్ని కుటుంబాలకు రూ.లక్ష పరిహారమే అందింది. మృతులు, క్షతగాత్రుల వివరాలు ఇంకా అధికారికంగా ప్రకటించలేదు. ఎంత మందికి పరిహారం ఇచ్చారో అధికారికంగా చెప్పాలని హరీశ్‌రావు డిమాండ్ చేశారు. సిగాచీ పరిశ్రమలో పేలుళ్లు సంభవించి 54 మంది మరణించారని, ఈ దుర్ఘటన జరిగి నెలరోజులైనా బాధిత కుటుంబాలకు పరిహారం అందలేదని హరీశ్‌రావు ఆవేదన వ్యక్తంచేశారు. సోమవారం బాధిత కుటుంబాలతో కలిసి ఆయన సంగారెడ్డి కలెక్టరేట్ వరకు నిరసన ర్యాలీ నిర్వహించారు. అక్కడ అడిషనల్ కలెక్టర్‌ను కలిసి.. బాధిత కుటు-ంబాలకు మృతదేహాలను అందించడంలో, పరిహారం అందించడంలో ప్రభుత్వ వైఫల్యంపై నిలదీశారు. ఆ తర్వాత హరీశ్ రావు మీడియాతో మాట్లాడుతూ.. 'సిగాచి ఘటన జరిగి నెల రోజులు కావొస్తున్నది. బాధిత కుటుంబాలు కన్నీళ్ల మధ్య నెలమాసికాలు చేసుకుంటు-న్నారు. ఘటన జరిగినప్పుడు సీఎం వచ్చి కోటి రూపాయల ఎక్స్ గ్రేషియా ప్రకటించారు. ఇప్పటికి నెల రోజులు అయ్యింది. ఒక్కరికి కూడా ఎక్స్‌గ్రేషియా అందలేదు. అంతిమ కార్యక్రమాలు జరిపేందుకు శవాలు కూడా ఇవ్వని దుస్థితి ఉంది. బూడిదను తీసుకువెళ్లి గోదావరిలో కలుపుకున్నమని బాధితులు కన్నీరు పెట్టు-కుంటు-



న్నారు. ఉమ్మడి ఏపీలో, మన రాష్ట్రంలో ఇంత దారుణమైన ప్రమాద ఘటన ఎన్నడూ జరగలేదు. 54 మంది చనిపోతే ప్రభుత్వ స్పందన అత్యంత దయనీయంగా ఉంది. ఇది పూర్తిగా బాధ్యతారాహిత్యం. ఎక్స్ గ్రేషియా, డెత్ సర్టిఫికెట్ ఎప్పుడు ఇస్తారని అడిగితే.. ఎస్ఎల్బీసీ ఘటనలో శవాలు కూడా దొరకలేదు, మీకు బూడిదైనా దొరికిందని అత్యంత అమానవీయంగా మాట్లాడుతున్నారని బాధితులు చెబుతున్నారు. ఏపీ, బీహార్, జార్ఖండ్, యూపీ నుంచి వచ్చి ఉండాలంటే 20 నుంచి 30 వేలు ఖర్చవుతుందని బాధితుల కుటు-ంబసభ్యులు బాధపడుతున్నారు. సీఎం కోటి ఇస్తామన్నరు, ఎప్పుడు ఇస్తారు, ఎవరు ఇస్తారని అడిగితే ఎవరూ చెప్పడం లేదని బాధిత కుటు-ంబీకులు అంటు-న్నారు. చాలామంది ఆసుపత్రుల్లో వైద్యం పొందుతున్నారు. తీవ్రంగా గాయపడ్డవారికి సీఎం పది లక్షల రూపాయలు ఇస్తామని చెప్పారు. కానీ రూ.50 వేలు ఇచ్చి చేతులు దులుపుకున్నారు. నెల గడిచినా ఎంతమంది చనిపోయారు, ఎంతమంది క్షతగాత్రులు అనే విషయాన్ని అధికారికంగా వెల్లడించలేదు. చనిపోయి-నవారి పేర్లు, ఎవరెవరికి ఎంత ఇచ్చారు, క్షతగాత్రులకు ఎంత ఇచ్చారు అనేది ఈ ప్రభుత్వం ఎందుకు దాచి పెడుతున్నది..? ఇప్పటివరకు నష్టపరిహారం వివరాలు వెల్లడించకుండా ఎందుకు గోప్యంగా ఉంచారో సమాధానం చెప్పాలన్నారు. చనిపోయిన జగన్మోహన్ కొడుకు యశ్వంత్ ఇచ్చిన ఫిర్యాదులో.. సిగాచి కంపెనీలో పాత మిషన్ వల్ల ప్రమాదం జరిగే అవకాశం ఉందని అనేకసార్లు కార్మికులు చెప్పినా, కంపెనీ పట్టించుకోలేదని పేర్కొన్నారు. అంటే యాజమాన్యం పూర్తి నిర్లక్ష్యంగా ఉంది. ఎందుకు యాజమాన్యం మీద కేసు పెట్టలేదు. ఫిర్యాదులో స్పష్టంగా ఉంది. ఎఫ్ఐఆర్ కూడా అయ్యింది. ఎందుకు యాజమాన్యాన్ని కాపాడుతున్నవు రేవంత్ రెడ్డి..? ఎందుకు యాజమాన్యంతో కుమ్మక్కు అయ్యావు..? కంపెనీతో ఉన్న లాలూచి ఏమిటి? బయటపెట్టాలని డిమాండ్ చేస్తున్నాం. శవాలు ఇవ్వకుండా 8 మంది మిస్సింగ్ అంటూ ఎందుకు వేధిస్తున్నారు. వెంటనే డెత్ సర్టిఫికెట్ ఇచ్చి, ఆ కుటుంబాలకు పరిహారం ఇచ్చి ఆదుకోవాలి' అని హరీశ్‌రావు డిమాండ్ చేశారు. కంపెనీ కూడా 15 రోజుల్లో పరిహారం ఇస్తామని పత్రికా ప్రకటన ఇచ్చింది. ఇప్పటికీ దిక్కులేదు. ఏపీలో 2024 ఆగస్టు 20న అనకాపల్లిలో ఓ కంపెనీలో ప్రమాదం జరిగి 17 మంది మరణించారు. పలువురికి గాయాలయ్యాయి. వారికి మూడు రోజుల్లో పరిహారం అందించారు. మృతుల కుటు-ంబాలకు కోటి రూపాయలు, తీవ్రంగా గాయపడితే రూ.50 లక్షలు, తక్కువగా గాయపడితే రూ.25 లక్షలు పరిహారం ఇచ్చారు. అసలు ఈ సిగాచీ ప్రమాదం ఎలా జరిగిందో ఎందుకు బయట పెట్టడంలేదన్నారు. అందరికీ డెత్ సర్టిఫికెట్, పంచనామా కాపీ, ఎఫ్ఐఆర్ కాపీలు ఒక ఫోల్డర్‌లో పెట్టి కుటుంబసభ్యులకు ఇవ్వాలన్నారు. ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవడంలో రేవంత్ ప్రభుత్వం వైఫల్యం చెందిందన్నారు. చావుబతుకుల్లో కొట్టుమిట్టాడుతున్న వారికైనా మంచి వైద్యం అందించాలన్నారు. ఎస్ఎల్బీసీ ఘటన జరిగితే సమన్వయం చేయలేదు. సొరంగం భవిష్యత్తు ప్రశ్నార్థకం అయ్యింది. ఎస్ఎల్బీసీలో ఆరు శవాలు, సిగాచిలో 8 మంది శవాలు మొత్తం 14 శవాలు ఏమయ్యాయి..? మిస్సింగ్ అని ఎలా తప్పించుకుంటారు..? బాధితుల గోస వినపడటం లేదా..? సీఎం ఇలాంటి విషయంలో బాధ్యతారాహిత్యంగా ఉండటం సరికాదు. ఇప్పటి-కై-నా కళ్ళు తెరువాలి. రాష్ట్ర ప్రభుత్వం స్పందించకుంటే బీఆర్ఎస్ తరఫున పోరాటం తీవ్రతరం చేస్తాం అని హరీశ్‌రావు హెచ్చరించారు.

# బీఆర్ఎస్ ఫోన్ ట్యాపింగ్ చేయలేదు

**కాంగ్రెస్‌ప్రభుత్వమే విచ్చలవిడిగా ట్యాపింగ్‌చేస్తున్నది**

**డార్క్ వెబ్‌సైట్స్ ద్వారా ఫోన్ల ట్యాపింగ్.. సీఎంపై సిట్‌కు ఫిర్యాదు చేశా**

**బీఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ సంచలన ఆరోపణ**



**హైదరాబాద్, జూలై 28:** ఫోన్ ట్యాపింగ్ కేసులో బీఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ సంచలన ఆరోపణలకు దిగారు. బీఆర్ఎస్ హయాంలో ఎక్కడా ఫోన్ ట్యాపింగ్ జరగలేదని, ఇప్పుడు కాంగ్రెస్ హయాంలోనే అది విచ్చలవిడిగా జరుగుతోందని ఆరోపించారు. సోమవారం ఫోన్ ట్యాపింగ్ కేసులో విచారణకు ప్రవీణ్‌కుమార్ హాజరయ్యారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌లో నమోదైన కేసులో భాగంగా సోమవారం సాక్షిగా వచ్చానని, కాంగ్రెస్ ప్రభుత్వం విచ్చలవిడిగా ఫోన్ టాపింగ్ చేస్తుందని ఫిర్యాదు చేశాను. రేవంత్ రెడ్డి పై సిట్ అధికారులకు ఫిర్యాదు చేశానని, డార్క్ వెబ్‌సైట్‌ద్వారా మంత్రుల ఫోన్‌లను సైతం సీఎం ట్యాపింగ్ చేయిస్తున్నారన్నారు. 'గతంలో నా ఫోన్ హ్యాక్ అయినట్టు యాపిల్ సంస్థ నుంచి మెసేజ్ వచ్చింది. అదే విషయంలో కమిషనర్ కు ఫిర్యాదు చేశా. బీఆర్ఎస్ ఎక్కడ ఫోన్ టాపింగ్ పాల్పడలేదు. కాంగ్రెస్ ప్రభుత్వమే విచ్చలవిడిగా ఫోన్ టాపింగ్ పాల్పడుతోంది' అని ఆరోపించారు. అప్పట్లో బీఆర్ఎస్ ప్రభుత్వం, కేసీఆర్‌పై ప్రవీణ్ కుమార్ తీవ్ర స్థాయిలో ఆరోపణలు చేశారు. ఫోన్ ట్యాపింగ్‌ను బీఆర్ఎస్ రాజకీయంగా వాడుకోలేదని ఇప్పుడు మాట మార్చారు. బీఆర్ఎస్‌కి అనుకూలంగా స్టేట్‌మెంట్ ఇచ్చారు. అప్పటి ఫిర్యాదుపై వాంగ్మూలం ఇవ్వమంటే, సీఎం రేవంత్‌రెడ్డిపై ఆయన ఫిర్యాదు చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి మంత్రులు, తన ఫోన్ ట్యాపింగ్ చేయిస్తున్నట్లు సిట్‌కి ఫిర్యాదు చేశారు. తన ఫోన్‌ను బీఆర్ఎస్ ప్రభుత్వం హ్యాక్ చేస్తోందని, ఫోన్ ట్యాపింగ్‌కి పాల్పడుతోందని గతంలో బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు హోదాలో ప్రవీణ్ కుమార్ ఈసీ, డీజీపీకి ఫిర్యాదు చేశారు. ప్రవీణ్ కుమార్ ఫిర్యాదు ఆధారంగానే సిట్ అధికారులు విచారణకు పిలిపించారు. ప్రవీణ్ కుమార్ స్టేట్‌మెంట్ రికార్డ్ చేశారు సిట్ అధికారులు. 2023 అసెంబ్లీ ఎన్నికల సమయంలో ప్రవీణ్ కుమార్ ఫోన్ ట్యాప్ అయినట్లు సిట్ అధికారులు గుర్తించారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో ప్రవీణ్ కుమార్ స్టేట్‌మెంట్ ఆసక్తికరంగా మారింది. బీఆర్ఎస్‌కు వ్యతిరేకంగా లేదా అనుకూలంగా ప్రవీణ్ కుమార్ వాంగ్మూలం ఇచ్చాడా? అనేది చర్చనీయాంశంగా మారింది.

# మోడీ కాదు.. రాహుల్ కన్వర్టెడ్

- కులగణన అంతా తప్పుల తడక
- రాబోయే ఎన్నికల్లో బిసిలకు పెద్దపీట వేస్తాం
- మీడియా సమావేశంలో బిజెపి అధ్యక్షుడు రామ్



**హైదరాబాద్, జులై 28:** మోడీని క్వర్టెడ్ బీసీ అని సఎం రేవంత్ విమర్శలు చేయడంపై బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు తీవ్రంగా మండిపడ్డారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. రాహుల్ గాంధీ కన్వర్ట్ అయ్యారు.. మోడీ కాదు అని ఆయన విమర్శించారు. కేసీఆర్ గతంలో ఎంబీసీ చైర్మన్ పెట్టి రూ.1000 కోట్లు-కేటాయిస్తామన్నారు.. కానీ ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదని, కేసీఆర్.. సమగ్ర కుల సర్వే చేశాడు.. కానీ నివేదిక బయటపెట్టలేదన్నారు. తెలంగాణలో బీసీలు 52 శాతానికి పైగా ఉన్నారని, కులగణన కొన్ని మండలాల్లో జరగనే లేదు.. ఎలా పూర్తిచేశారన్నారు. నిజంగానే రాష్ట్ర ప్రభుత్వం చేస్తే నిజాలు ఎందుకు బయపెట్టడంలేదని, అందుకే కేంద్ర ప్రభుత్వం జన గణనతో పాటు కుల గణన కూడా చేపట్టనుందన్నారు. అందులో వాస్తవాలు చెప్పి దాని ప్రకారం సంక్షేమ పథకాలు ఇంప్లిమెంట్ చేస్తామని, రాజ్యాంగం మారుస్తారని, ఎస్సీలకు రిజర్వేషన్లు ఎత్తేస్తారని అమిత్ షా మాట్లాడినట్లు కాంగ్రెస్ సృష్టించిందన్నారు రాంచందర్ రావు. ఈ కేసు సీఎంపైనే ఉందని, రాష్ట్ర ప్రభుత్వం రిజర్వేషన్లు ఇచ్చినా ఇవ్వకున్నా.. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు పెద్దపీట వేస్తామని, 42 శాతం పక్కాగా ఓన్లీ బీసీలకే ఇస్తామన్నారు. కాంగ్రెస్ చెబుతున్నట్లుగా వాటిలో కూడా 10 శాతం ముస్లింలకు ఇవ్వబోమని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అవగాహన లేకుండా మాట్లాడుతున్నారని, బీసీలకు లబ్ధి చేకూర్చేలా కేంద్రం ముందుకు వెళ్తుంటే తమకు నష్టమని భావించి కాంగ్రెస్ దుష్ప్రచారాలకు దిగుతోందని ఆయన మండిపడ్డారు. ఎలక్షన్స్ ముందు సీఎం రేవంత్ ఇచ్చిన స్టేట్ మెంట్లు బయటపెడతాం.. ఆయన ఏం మాట్లాడాడో బయటపెడతామని ఆయన వ్యాఖ్యానించారు. బీసీల సంక్షేమంపై కాంగ్రెస్ చేసేదంతా యాక్టింగే అని, వచ్చేనెల 2వ తేదీన ధర్నా చౌక్ వద్ద బీసీ రిజర్వేషన్లపై మహాధర్నా నిర్వహిస్తున్నామన్నారు. బీసీల సంక్షేమం గురించి ఆలోచించే పార్టీ బీజేపీ మాత్రమే అని, కాంగ్రెస్ కేవలం ఓట్ల కోసమే ఆలోచిస్తుంది.. కానీ బీజేపీ ప్రజా సంక్షేమం గురించి ఆలోచిస్తుందన్నారు రాంచందర్ రావు. తెలంగాణలో బీజేపీని అధికారంలోకి తీసుకురావడంలో బీసీల పాత్ర కీలకం.. వారికి అంతేస్థాయిలో ప్రయారిటీ- ఉంటుందని ఆయన వ్యాఖ్యానించారు.

# కేసీఆర్ పాలనలో ఎస్టీ సబ్‌ప్లాన్ నిధులు దుర్వినియోగం

**గిరిజన సంక్షేమశాఖ మంత్రి సీతక్క**



**హైదరాబాద్, జూలై 28:** గిరిజన సంక్షేమం విషయంలో గత కేసీఆర్ ప్రభుత్వం చేసిన తప్పులను సరిదిద్దుతున్నామని మంత్రి సీతక్క స్పష్టం చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను పక్కదారి పట్టించిందని ధ్వజమెత్తారు. ఆదివాసి గిరిజన ప్రాంతాలకు రోడ్లు, బ్రిడ్జిలు అవసరమని, కానీ, గతంలో నిధులు పక్కదారి పట్టించడంతో గర్భిణుల ప్రసవవేదన వంటి వార్తలు వస్తున్నాయని చెప్పుకొచ్చారు. హైదరాబాద్‌లో సోమవారం మంత్రి సీతక్క మీడియాతో మాట్లాడారు. ఏ ప్రభుత్వమైనా నిధులను పక్కదారి పట్టించవద్దని మంత్రి సీతక్క సూచించారు. ఎస్టీలకు కేటాయించిన నిధులను వారికే ఖర్చు చేయాలని కోరారు. కేటాయించిన నిధులను అదే అసెంబ్లీ నియోజకవర్గంలో, అదే జిల్లాలో సర్దుబాటు చేయాలి.. తప్ప మైదాన ప్రాంతాలకు తరలించవద్దని ఆకాంక్షించారు. సబ్‌ప్లాన్ నిధులను పక్కదారి పట్టిస్తే ఏజెన్సీ ఏరియా వెనకబాటులోనే మగ్గిపోతుందని మంత్రి సీతక్క తెలిపారు. అందుకే ఎస్టీలకు కేటాయించిన ప్రతి పైసా వారికి ఖర్చు చేయాలని సూచించారు. ఎస్టీల్లో ఎక్కువమందికి ఉండటానికి ఇండ్లు లేవని తెలిపారు. కాబట్టి ఎస్టీల ఇండ్ల నిర్మాణం కోసం బడ్జెట్ నిధులను పెంచే అంశాన్ని పరిశీలిస్తున్నామని అన్నారు. ఎస్టీలకు ఇందిరమ్మ ఇండ్ల విషయంలో కనీస స్థల అర్హతను సడలించాలనే డిమాండ్ ఉందని గుర్తుచేశారు. సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి ఈ విషయాన్ని తీసుకెళ్లి పరిష్కరిస్తామని మంత్రి సీతక్క పేర్కొన్నారు.

**రేపు ఫీల్డ్ అసిస్టెంట్లతో సమావేశం**

ఈ నెల 30న అధికారులు, ఫీల్డ్ అసిస్టెంట్లతో సమావేశం ఏర్పాటు చేస్తామని మంత్రి సీతక్క హామీ ఇచ్చారు. సోమవారం ఐఎన్టీయూసీ జాతీయ అధ్యక్షుడు సంజీవరెడ్డి, రాష్ట్ర అధ్యక్షుడు నాగన్న గౌడ్ నేతృత్వంలో ఫీల్డ్ అసిస్టెంట్లు సచివాలయంలో మంత్రి సీతక్కను కలిశారు. తమ సమస్యలను పరిష్కరించాలని ఈ సందర్భంగా వినతిపత్రం సమర్పించారు. వారి సమస్యలు విన్న మంత్రి.. పెండింగ్ సమస్యలు పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. సమస్యల విషయంలో బుధవారం అధికారులు, ఫీల్డ్ అసిస్టెంట్లతో సమావేశం ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు.

# పరువు హత్య

**అక్కను చంపిన తమ్ముడు**

**ప్రేమ వ్యవహారంలో విషాదం**

**రంగారెడ్డి, జులై 28:** పెద్దల సమక్షంలో పంచాయతీ పెట్టి మందలించిన యువకుడు ఆ అమ్మాయికి తిరిగి ఫోన్ చేయడమే పాపమైంది. నలుగురిలో మన పరువు తీసినవాడు ఫోన్ ఎందుకు చేశాడని ఆగ్రహించిన తమ్ముడు అక్కను హత్య చేసిన ఘటన రంగారెడ్డి జిల్లా కొత్తూరు మండలం పెంజర్లలో కలకలం రేపింది. పోలీసుల కథనం ప్రకారం... గ్రామానికి చెందిన దేశాల రాఘవేందర్ మేస్త్రీ పనులు చేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. ఈ నేపథ్యంలోనే రాఘవేందర్ కుమార్తె రుచిత (21) అదే గ్రామానికి చెందిన ఈర్లపల్లి దినేష్ ప్రేమించింది. ఈ విషయమై పంచాయతీ పెట్టి ఇకపై అమ్మాయితో మాట్లాడవద్దని ఒప్పందం చేసుకున్నారు. అయితే రుచితకు దినేష్ ఫోన్ చేసి మాట్లాడుతుండగా గమనించిన ఆమె తమ్ముడు రోహిత్ మన పరువు తీసినవాడితో ఎందుకు మాట్లాడుతున్నావని ప్రశ్నించగా ఇద్దరి మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. ఈ క్రమంలో కోపోద్రిక్తుడైన తమ్ముడు అక్క రుచితను చంపి ఉంటాడని మృతురాలి తండ్రి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. మృతురాలి తండ్రి ఫిర్యాదు మేరకు సంఘటనా స్థలాన్ని వెళ్లిన పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.



# 5కోట్ల విలువైన గంజాయి స్వాధీనం

**హైదరాబాద్, జులై 28:** ఈగల్ టీమ్ దాడుల్లో భారీగా గంజాయి పట్టుబడింది. గంజాయి, డ్రగ్స్ రవాణాకు పాల్పడుతున్న వారి పట్ల ఉక్కుపాదం మోపుతోంది. హైదరాబాద్‌లో ఈగల్ టీమ్ భారీగా గంజాయిని పట్టుకుంది. ఏకంగా రూ. 5 కోట్లు- విలువైన 935 కిలోల గంజాయిని సీజ్ చేసింది. బాటసింగరం ఫ్రూట్ మార్కెట్ సమీపంలో ఈగల్ టీమ్ దీనిని పట్టుకుంది. ఒడిశా నుంచి మహారాష్ట్ర కు తరలిస్తుండగా పట్టు-కుంది. 35 సంచుల్లోని 455 గంజాయి ప్యాకెట్లు సీజ్ చేశారు. తెలంగాణ 2025లో అతి పెద్ద గంజాయి పట్టివేత ఇదే. గంజాయి ముఠాను గుట్టు-రట్టు-చేసింది ఈగల్ టీమ్. ఖమ్మం-రాచకొండ నార్కోటిక్ పోలీసుల జాయింట్ ఆపరేషన్. టాటా ఐచ్చర్ వాహనంలో ఫలమండీ ట్రే క్రింద దాచిన గంజాయి.. గంజా రవాణాకు ఎస్కార్ట్ చేసిన టయోటా ఇన్నోవా..మహారాష్ట్రకు గంజాయి తరలిస్తున్న ముఠా పట్టుబడింది.. ముఠా సారధి పవార్ కుమార్ బాదు అరెస్ట్ అయ్యాడు.. సమాధాన్ భీస్, వినాయక్ పవార్ అరెస్ట్.. మొత్తం 455 ప్యాకెట్ల గంజా, 6 మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. డ్రగ్ ఫైనాన్సింగ్, డిస్ట్రిబ్యూషన్ నెట్‌వర్క్ ఛేదించిన ఈగల్ టీ-మ్.. పరారిలోనే సప్లేయర్స్ సచిన్ గంగారాం చౌహాన్, విక్కీ సేథ్‌లు.

# తెలంగాణకు కొత్తగా నలుగురు జడ్జిలు

**హైదరాబాద్, జులై28:** తెలంగాణ హైకోర్టుకు మరో నలుగురు కొత్త జడ్జిలు రానున్నారు. దేశవ్యాప్తంగా పలు హైకోర్టులకు సోమవారం 19మంది జడ్జీలు, అదనపు జడ్జిలు నియమితులయ్యారు. దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు కోలీజియం సిఫారసులను రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోదించారు. వీరి నియామకానికి గ్రీన్ సిగ్నల్ ఇస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. దీంతో న్యాయ మంత్రిత్వ శాఖ ప్రకటన విడుదల చేసింది. కాగా, 19 మందిలో తెలంగాణ హైకోర్టుకు నలుగురు జడ్జీలను నియమించారు. గాడి ప్రవీణ్‌కుమార్, చలపతిరావు, వాకిటి రామకృష్ణారెడ్డి, గౌస్ మీరా మొహుద్దీన్ లు తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తులుగా ప్రమాణం చేయనున్నారు. తెలంగాణతోపాటు-మధ్యప్రదేశ్ హైకోర్టుకు ఏడుగురు జడ్జీలు, నలుగురు అదనపు జడ్జీలు.. ఇక, అస్సాం

ప్రభాత
నేటి సాక్షి
TGTEL/25/A0100 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..



# కాశ్మీర్‌లో భారీ ఎన్‌కౌంటర్

## పహల్గామ్ ఉగ్రవాదుల హతం

## నలుగురిలో ముగ్గురిని మట్టుబెట్టినట్లు సమాచారం



**శ్రీనగర్, జూలై 28:** జమ్మూ కాశ్మీర్‌లో భారీ ఎన్‌కౌంటర్ జరగింది. 2 నెలల క్రితం పహల్గామ్ ఉగ్రదాడికి పాల్పడ్డ నలుగురిలో ముగ్గురిని భద్రతా బలగాలే ఎన్‌కౌంటర్ చేశాయి. అమాయకుమైన 26మంది టూరిస్టుల్ని పాక్ ప్రేరేపిత ఉగ్రవాద సంస్థ, లష్కరే తోయిబా అనుబంధ సంస్థ 'ది రెస్టిస్టెంట్ ఫ్రంట్(టీఆర్ఎఫ్)' ఉగ్రవాదులు చంపేశారు. పర్యాటకుల్ని మతం పేరు అడుగుతూ చంపేశారు. ఈ ఘటన తర్వాత సంఘటనా స్థలం నుంచి పారిపోయారు. అయితే, ఈ ఘటనకు పాల్పడిన ముగ్గురు పాకిస్తాన్ అనుమానిత ఉగ్రవాదుల్ని జమ్మూ కాశ్మీర్‌లో సైన్యం చుట్టుముట్టినట్లు తెలుస్తోంది. ఈ ఉగ్రవాదులు సైన్యం జరుపుతున్న ఎన్‌కౌంటర్‌లో చిక్కుకున్నట్లు సంబంధిత వర్గాలు చెప్పాయి. హిర్వాన్-లిద్వాస్ ప్రాంతంలో ఎన్‌కౌంటర్ జరుగుతోంది. గత 2 నెలలుగా ఈ ఉగ్రవాదుల కోసం భద్రతా బలగాలు జమ్మూ కాశ్మీర్ వ్యాప్తంగా విస్తృతంగా సెర్చ్ ఆపరేషన్ నిర్వహిస్తున్నాయి. 'ఆపరేషన్ మహదేవ్' పేరుతో భద్రతా బలగాలు ఉగ్రవాదుల కోసం వేట మొదలుపెట్టి, ఉగ్రవాదుల్ని హతం చేశారు. భారత సైన్యం, సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్(సీఆర్పీఎఫ్), జమ్మూ కాశ్మీర్ పోలీసులు సంయుక్తంగా ఈ ఆపరేషన్ నిర్వహించాయి. నివేదికల ప్రకారం, ఈ ముగ్గురు ఉగ్రవాదుల్ని భద్రతా బలగాలు మట్టుపెట్టినట్లు తెలుస్తోంది. అయితే, ఈ విషయం అధికారికంగా ధ్రువీకరించాల్సి ఉంది. శ్రీనగర్‌లోని దాచిగమ్ నేషనల్ పార్క్ సమీపంలో భద్రతా బలగాలు, ఉగ్రవాదుల మధ్య ఎదురుకాల్పులు కొనసాగాయి. కనీసం ముగ్గురు ఉగ్రవాదులను భద్రతా దళాలు చుట్టు ముట్టాయి. వీరు పహల్గాం దాడికి పాల్పడిన ఉగ్రవాదులని తెలుస్తోంది. హర్వాన్ ప్రాంతంలో ఉగ్రవాదులు నక్కినట్లు నిఘా వర్గాల సమాచారంతో నెల రోజుల నుంచి గాలింపు చేపట్టారు. చివరకు సోమవారం ఉదయం దాచిగమ్ అటవీ ప్రాంతంలో గాలింపు చర్యలు చేపడుతుండగా.. భద్రతా దళాలపైకి ఉగ్రవాదులు కాల్పులు జరిపారు. దీంతో భద్రతా సిబ్బంది ఎదురుకాల్పులు జరిపారు. ఈ ఏడాది ఏప్రిల్ 22న జమ్మూకశ్మీర్‌లోని పహల్గాంలో గల ప్రముఖ పర్యాటక ప్రాంతమైన బైసరన్ లోయ వద్ద ఉగ్రవాదులు మారణహోమానికి పాల్పడిన సంగతి తెలిసిందే. అతి సమీపం నుంచి కాల్పులు జరిపి 25 మంది పర్యాటకులు, ఓ కశ్మీరీ వ్యక్తి ప్రాణాలు తీశారు. అనంతరం అక్కడి నుంచి పరారయ్యారు. అప్పటి నుంచి భద్రతా దళాలు ఉగ్రవాదుల కోసం ముమ్మర వేట సాగిస్తున్నాయి. లష్కరే తయిబా అనుబంధ సంస్థ 'ది రెసిస్టెన్స్ ఫ్రంట్'కు చెందిన ఉగ్రవాదులు ఈ దాడికి పాల్పడినట్లు ప్రాథమికంగా నిర్ధరించారు.

## సంపాదకీయం




# పార్లమెంటరీ ప్రజాస్వామ్యం అపహాస్యం

వారం రోజులుగా పార్లమెంటులో ప్రతిష్ఠంభన కొనసాగుతూనే ఉంది. సమస్యలపై చర్చించాలన్న ఆసక్తి అధికార విపక్షాలకు లేకుండా పోయింది. సభ ప్రారంభం కాగానే గొడవ చేయడం విపక్షాల వంతు అయితే వాయిదా వేయడం స్పీకర్ విధిగా మారింది. సోమవారం ఉద్యం కూడా ఇదే తరహాలో మధ్యాహ్ననికి సభ వాయిదా పడింది. దీనిబదులు సమస్యలు ముందుకు వేసుకుని ఏరోజు ఏది చర్చించాలన్నది నిర్ణయం తీసుకోవచ్చు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను వివిధ రూపాల్లో చర్చించేందుకు ఉన్న అవకాశాలను వినియోగించు కోవాలి. కానీ ప్రతిష్టంభనతో సాధించేదేమీ లేదని ఇరు పక్షాలు కూడా గుర్తించాలి. ఇప్పుడు వర్షాకాల సమావేశాలు సైతం ఒక్కటంటే ఒక్క సమస్యపై చర్చించడం లేదు. ఈనెల 21న పార్లమెంట్ సమావేశాలు మొదలయ్యాయి. నేటికీ ఒక్క సమస్యపైనా చర్చలేదు. చర్చకు సిద్దమని అధికార పక్షం చెబుతున్నా.. విపక్షాలకు మాత్రం అవకాశం ఇవ్వడం లేదు. భారతదేశం, ప్రజాస్వామ్యం గురించి గొప్పలు చెప్పడం మనకు బాగా అలవాటయ్యింది. ప్రజలకు జవాబుదారీగా ఉండాల్సిన పార్లమెంట్ అధికారంలో ఉన్న ఒకరిద్దరు నేతల కనుసన్నల్లో సాగుతున్నాయి. ఎందుకిలా అన్న ఆలోచన కూడా చేయడం లేదు. ఇదేదో అధికార,విపక్షాల సమస్యగా చూస్తున్నారు. ఇక్కడ 140కోట్ల ప్రజలంతా ఆందోళనలతో ఉన్నా పట్టించుకోవం లేదు. వరదలతో దేశం మునుగుతున్నా చర్చించడం లేదు. భారతదేశంలో పార్లమెంటరీ ప్రజాస్వామ్యం మేడిపండు చందంగా మారిందా అన్న అనుమానాలు బలపడుతున్నాయి. వ్యక్తిస్వామ్యం, నిరంకుశత్వం ప్రబలిపోతోంది. పార్లమెంట్, అసెంబ్లీల్లో ప్రజల సమస్యల పై చర్చ జరగడం లేదు. అధికార విపక్షాలు కలసి ఇదేదో తమ సొంత జాగీరుగా భావించి.. సమావేశాలను నడుపుకుంటున్నారు. అధికారంలో ఏ పార్టీ ఉన్నా ఇదే తంతు సాగుతోంది. బిజెపి అధికారం చేపట్టిన తరవాత అసలు సమస్యలపై చర్చ అన్నది మరచిపోయారు. సమస్య ఏదైనా పార్లమెంటులో చర్చకు రావడం లేదు. ఈ క్రమంలో అన్ని రాష్ట్రాల్లో అసెంబ్లీల్లో ఇదే పద్దతి సాగు తోంది. రాష్ట్రాల్లో కూడా అధికార పార్టీ నేతలు చర్చలకు అవకాశం ఇవ్వడం లేదు. ఇకపోతే చట్టసభల్లో చర్చించకుండానే చట్టాలు వస్తున్నాయి. చట్టసభల్లోచర్చించకుండా సమస్యలను దాట వేస్తున్నారు. ఎందుకిలా చేస్తున్నామన్న ఆలోచనచేయడం లేదు. రాబోయే తరాలకు ఎలాంటి సందేశం ఇవ్వబోతున్నారో చెప్పడం లేదు. అధికార, విపక్షాలు తమ రాజకీయ ఎజెండాతో పనిచేయడం వల్లనే ఇలా జరుగుతోంది. ఇలా ఒక్క సమస్యపైనా చర్చించకుండా కాలం గడిపేస్తున్నారు. దేశంలో పెరుగుతున్న ధరలు, జీఎస్టీ పెంపు, వరదలు, నిరుద్యోగం లాంటి అంశాలపై చర్చించి జవాబివ్వా లని ప్రతిపక్షాలు చేస్తున్న డిమాండ్‌ను ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోవడం లేదు. ప్రతిపక్షాలు ప్రవేశ పెడుతున్న వాయిదా తీర్మానాలను సభాపతులు బుట్టదాఖలు చేస్తున్నారు. కనీసం సభావ్యవహారాల కమిటీ సమావేశాల్లో కూడా కీలక అంశాలపై చర్చకు సమయాన్ని కేటాయించేందుకు ప్రభుత్వం మనస్ఫూర్తిగా ముందుకు రావడం లేదు. పార్లమెంట్ సమావేశాలు ప్రారంభమైనప్పుడల్లా ప్రతిపక్షాలు లేవనెత్తే ప్రతి అంశంపై చర్చించడానికి తాము సిద్ధమని ప్రధాని మోడీ, పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు ప్రకటించడం ఆనవాయితీగా మారింది. తొలిరోజు ప్రధాని మోడీ కూడా సభ సజావుగా సాగాలని, ఈ సమావేశాలకు ప్రాధాన్యం ఉందని అంటున్నారు. అయితే పార్లమెంట్ సమావేశమైన తర్వాత అలాంటి సుహృద్భావ వాతావరణం మాత్రం కనపడడం లేదు. నిజంగా ఎందుకు ఇలా చేస్తున్నారో బిజెపి అగ్రనేతలు చెప్పాలి. ఎందరో కొత్త సభ్యులు పార్లమెంట్ గడప తొక్కారు. వారికి రూల్స్ కూడా తెలియకుండానే సమావేశాలు వాయిదా పడుతున్నాయి. ఈ తరహా జరుగుతున్న సమావేశాలతో ప్రజలకు ఏం సమాధానం చెబుతారో చెప్పాలి. పార్లమెంట్ సమావేశాలు జరిగినప్పుడల్లా అసలు పార్లమెంటరీ ప్రజాస్వామ్యం ఎక్కడుందన్న అనుమానం కలుగుతుంది. పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు ప్రారంభమై వారం రోజులైనప్పటికీ ఒక్కరోజు కూడా పార్లమెంట్ సరిగ్గా సాగలేదు. వాయిదా తీర్మానాలతో విపక్షాలు ఆందోళన చేస్తున్నారు. స్పీకర్లు వాయిదాలు వేస్తున్నాయి. తాజాగా పార్లమెంట్ వ్యవహారాల పరిస్థితి ఇది. పార్లమెంట్‌ను నడిపించేందుకు రాజనీతిజ్ఞత అవసరం. మనం ఉన్నదే ప్రజల కోసం అన్న కోణంలో అధికార పక్షం ఎల్లవేళలా అప్రమత్తంగా ఉండి..సమస్యలపై చర్చించడం ద్వారా ప్రజలకు సందేశం ఇవ్వాలి. ఇలా నిరంకుశంగా వెళితే ఎంతటి వారికైనా ప్రజలు శిక్ష వేయక మానరు. మళ్లీ మాదే అధికారం అన్న అహంకార ధోరణి పనికిరాదు. పదేళ్లపాటు అధికారం వెలగబెట్టిన కాంగ్రెస్ అదేరీతిలో ప్రవర్తించి ఇప్పుడు అడ్రస్ లేకుండా పోయింది. బిజెపి కూడా ఇదే ధోరణితో సాగితే ప్రజలు కూడా చాపచుట్టినట్లు చుట్టి బంగాళాఖాతంలో విసరేస్తారని గుర్తించాలి. చట్టసభల్లో ప్రజా సమస్యలను చర్చించేందుకు విపక్షాలకు అవకాశం ఇవ్వాలి. వారు సమస్యలను ప్రస్తావిస్తే చర్చించాలి. చర్చల ద్వారా ప్రజల మనోగతాన్ని తెలుసుకునే ప్రయత్నం చేయాలి. అప్పుడే చట్టసభలకు విలువ ఉంటుంది. గతంలో ఎప్పుడూ చర్చలకు ప్రాధాన్యం ఉండేది. సమస్యలపై తక్షణ చర్చలు చేపట్టిన సందర్భాలు కూడా ఉన్నాయి. చట్టసభలకు గౌరవం ఇనుమడించేలా అధికార విపక్షాలు కలిసి పనిచేయాలి. చట్టసభలను పాలకులే ఎక్కువగా గౌరవించాలి. ప్రజల సమస్యలపై చర్చించడం అలవాటు చేసుకోవాలి. ప్రజల సమస్యలపై చర్చించిన తరవాతనే విధాన నిర్ణయాలు తీసు కోవాలి. లేకుంటే ప్రజలు ఓ కంట కనిపెడుతుంటారని గుర్తించాలి. పార్లమెంటులో మంచి సంప్రదాయం నెలకొల్పేందుకు బిజెపి నేతలు ముందుకు రాకుంటే వారికి కూడా చరిత్రగుణ పాఠం చెప్పడం ఖాయం.

# ఆపరేషన్ సిందూర్ భారత్ సత్తాకు నిదర్శనం

మొదటి పేజీ తరువాయి



ఉగ్రవాదులను మట్టు-బెట్టిందని సభకు తెలిపారు. పాక్‌లో సామాన్యులకు ఇబ్బంది లేకుండా దాడులు చేశామన్నారు. సిందూర్ అనేది వీరత్యం, శౌర్యానికి ప్రతీక అని అభివర్ణించారు. ఉగ్రవాద శిబిరాలు, వారి మద్దతుదారులను లక్ష్యంగా చేసుకుని వారిని మట్టు-బెట్టడమే లక్ష్యంగా ఆపరేషన్ సిందూర్ చేపట్టామని అన్నారు. ఆత్మరక్షణ కోసమే సైనిక చర్య తీసుకున్నామని, రెచ్చగొట్టడానికో, విస్తరణవాదంతోనే కాదన్నారు.మే 10వ తేదీన సుమారు 1.30 గంటలకు కూడా ఇండియాపై క్షిపణలు, డ్రోన్లు, రాకెట్లు-, ఇతర సుదీర్ఘ శ్రేణి ఆయుధాలపై దాడులకు పాక్ తెగబడిందని చెప్పారు ఎస్-400, ఆకాశ్ మిజైల్ సిస్టమ్ పూర్తిగా పాక్ దాడులను విఫలం చేశాయని అన్నారు. పాకిస్థాన్‌లోని పలు వైమానిక కేంద్రాలపై భారత వాయిసేన భీకరంగా విరుచుకు పడటంతో పాకిస్థాన్ ఓటమిని అంగీకరించి కాల్పుల విరమణ ప్రతిపాదన చేసిందని రాజ్‌నాథ్ సింగ్ చెప్పారు. ఆపరేషన్ సిందూర్‌కు విరామం ఇచ్చేందుకు కేవియట్‌తో ఆమోదించామని తెలిపారు. భవిష్యత్తులో పాక్ ఎలాంటి దుస్సాహసానికి పాల్పడినా ఆపరేషన్ తిరిగి ప్రారంభిస్తామని చెప్పారు. ముందుగా నిర్ణయించిన రాజకీయ, మిలటరీ లక్ష్యాలు నెరవేరడంతో ఆపరేషన్ సింధూర్‌కు విరామం ఇచ్చిందని, ఒత్తిళ్ల కారణంగా ఈ నిర్ణయం తీసుకున్నామనేదే పూర్తిగా తప్పని వివరించారు. తన రాజకీయ జీవితంలో ఎప్పుడూ అబద్ధం చెప్పకుండా ఉండేందుకే తాను ప్రయత్నించానని చెప్పారు. ఆపరేషన్ సిందూర్‌లో ఎన్ని విమానాలు కూలిపోయాయంటూ కొందరు విపక్ష సభ్యులు ప్రశ్నించారని, అయితే ఆ ప్రశ్న మన జాతీయ భావోద్వేగాలకు ప్రతిబింబించేదిగా లేదని తాను భావిస్తున్నానని రాజ్‌నాథ్ చెప్పారు. ఎన్ని శత్రు విమానాలను కూల్చేశారని మాత్రం విపక్షాలు ప్రశ్నించ లేదన్నారు. ఉగ్రవాద శిబిరాలను కూల్చేశారా అని తప్పనిసరిగా వాళు ప్రశ్నించి ఉంటే దానికి అవునన్నదే తన సమాధానమని చెప్పారు. ఆపరేషన్ సిందూర్ విజయవంతమైందా అని అడగవచ్చని, అందుకు అవునన్నదే తన సమధానమని అన్నారు. మన సాహస జవాన్లు ఎవరైనా మరణించారా అని అడిగితే లేదన్నదే తన సమాధానమని అన్నారు. మన సైనికులెవ్వరికీ ఎలాంటి హాని జరగలేదని రాజ్‌నాథ్ స్పష్టం చేశారు. రాజ్‌నాథ్ ప్రసంగిస్తున్న సేపు అధికార పార్టీ సభ్యులు బల్లలు చరిచారు. పహల్గాంలో ఉగ్రదాడి హేయమైన చర్య అని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. మతం పేరు అడిగి మరీ పర్యాటకులను కాల్చి చంపారన్నారు. ఆపరేషన్ సిందూర్‌కు ముందు భారత సైనికులు చాలా జాగ్రత్తలు తీసుకున్నారని, పాకిస్థాన్‌లోని సామాన్య ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా దాడులు జరిపారని అన్నారు. ఆపరేషన్ సిందూర్ విజయవంతమైందని గట్టిగా చెబుతున్నాం. ఇలాంటి ఆపరేషన్లు జరిగినప్పుడు చిన్న చిన్న విషయాలు పట్టించుకోకూడదు. 40 ఏళ్లు రాజకీయాల్లో ఉన్నా.. ఇలాంటి ప్రశ్నలు ఎప్పుడూ వినలేదు. ఇలాంటి విషయాల్లో ఆచితూచి, ఆలోచించి ప్రశ్నలు అడగాలన్నారు. 1962లో చైనాతో యుద్ధం జరిగినప్పుడు విపక్షాలు ఎలాంటి ప్రశ్నలు వేశాయో తెలుసుకోవాలి. ఆనాడు విపక్షాలు భారత భూభాగం, మన సైనికుల పరిస్థితి గురించి ప్రశ్నించాయి. మన సైనికుల చర్యను వాజ్‌పేయీ ప్రశంసించారు. 1999లో శాంతియుత పరిస్థితిని కోరుతూ వాజ్‌పేయీ లాహోర్ యాత్ర చేపట్టారు. పాకిస్థాన్‌తో భారత్ స్నేహం కోరుకుంటోందని ఆనాడు వాజ్‌పేయీ చెప్పారు. స్నేహ హస్తం చాచడమే భారత్ గొప్పతనం. ఆనాడు వాజ్‌పేయీ తీవ్ర నిర్ణయం తీసుకుంటే పాక్ మర్నాడు సూర్యోదయం చూసేది కాదు. శాంతి కోరడం భారత్ రక్తంలోనే ఉంది. యుద్ధాలు కోరుకోం. ప్రతి విషయాన్ని మానవత్వ కోణంలో ఆలోచిస్తాం. తుపాకులు పేలితే ఎవరూ మిగలరని అన్నారు. ఆపరేషన్ సిందూర్ తర్వాత ఉగ్రవాదుల అంత్యక్రియల్లో పాకిస్థాన్ అధికారులు పాల్గొన్నారు. దీనిని బట్టి వారిని ఆ దేశం ఎలా పెంచి పోషిస్తుందో స్పష్టంగా తెలుస్తోంది. ఇప్పటివరకు మనం ఎవరిపైనా దాడి చేయలేదు. పాకిస్థాన్ చరిత్ర, అక్కడి ఉగ్రవాదం గురించి తెలుసుకొని మాట్లాడాలి. మనిషి.. నీతి, నిజాయతీతో బతకాలని తులసీదాస్ దోహాలో చెప్పారు. భారత స్నేహహస్తాన్ని పాక్ అందుకోలేకపోయింది. మనదేశ ప్రజలను చంపుతుంటే సైన్యం చూస్తూ ఊరుకోదు. పాకిస్థాన్ ప్రేరేపిత ఉగ్రవాదం.. ఆ దేశానికే ఇబ్బందిగా మారుతుందని రాజ్‌నాథ్ సింగ్ అన్నారు.



# యువకుడి ఆత్మహత్యాయత్నం

## మాటల్లో పెట్టి కాపడిన హైడ్రా సిబ్బంది

## అభినందించిన హైడ్రాకమిషనర్ రంగనాథ్

**హైదరాబాద్,జులై28 :** దుర్గంచెరువులో దూకి ఆత్మహత్యకు యత్నించిన యువకుడిని చాకచక్యంగా కాపాడిన హైడ్రా డీఆర్ఎఫ్ సిబ్బంది తిరుపతియాదవ్, సంతోష్‌చారి, మహ్మద్ ఇమ్రాన్‌లను హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ అభినందించారు. ఈ నెల 25న రామిరెడ్డి అనే యువకుడు దుర్గంచెరువు తీగల వంతెన అంచున నిలబడి చెరువులోకి దూకి ఆత్మహత్యకు ప్రయత్నించగా.. అక్కడే విధుల్లో ఉన్న డీఆర్ఎఫ్ సిబ్బంది కాపాడింది. రామిరెడ్డిని మాటల్లోపెట్టి.., దృష్టి మరల్చి.. క్షణాల్లో కాపాడిన తిరుపతి యాదవ్‌ను కమిషనర్ అభినందించారు. అక్కడే విధుల్లో ఉండి.. యువకుడిని కాపాడేందుకు సహకరించిన సంతోష్ చారి, మహ్మద్ ఇమ్రాన్‌లను కూడా శాలువ కప్పి సన్మానించారు. దుర్గం చెరువు వంతెనపై వీరు నిలుచుండగా.. రంధ్రాలను శుభ్రం చేస్తున్నప్పుడు ఓ యువకుడు దూకేందుకు యత్నిస్తున్న దృశ్యాలను చూశామని.. ఒకవైపు అతిడిని దూకకుండా మాటల్లో పెట్టి... మరో వైపునుంచి వచ్చి కాపాడినట్టు- ఆ ముగ్గురు డీఆర్ ఎఫ్ ఉద్యోగులు కమిషనర్‌కు వివరించారు.

# బనకచర్ల పనులు చేపట్టలేదు

## రాజ్యసభలో కేంద్రం వెల్లడి

## కేంద్ర జల సంఘానికి ఏపీ ప్రీ ఫీజిబిలిటీ రిపోర్టు

**న్యూఢిల్లీ, జులై 28:** పోలవరం-బనకచర్ల ప్రాజెక్టు పనులు ఇంకా చేపట్టలేదని ఏపీ ప్రభుత్వం తెలిపిందని కేంద్రం పార్లమెంటుకు వెల్లడించింది. రాజ్యసభలో కాంగ్రెస్ సభ్యుడు అనిల్ కుమార్ యాదవ్ ప్రశ్నకు కేంద్ర జల్‌శక్తి శాఖ లిఖితపూర్వక సమాధానం ఇచ్చింది. సాంకేతిక, ఆర్థిక అంచనా కోసం ఏపీ ప్రభుత్వం ప్రీ ఫీజిబిలిటీ రిపోర్టును కేంద్ర జల సంఘానికి అందించినట్లు తెలిపింది. ఈ ప్రాజెక్టుపై తెలంగాణ ప్రభుత్వం అభ్యంతరాలు లేవనెత్తుతూ లేఖ రాసిందని చెప్పింది. ప్రాజెక్టుపై సంబంధిత అధికారులు, పరివాహక ప్రాంత రాష్ట్రాలతో సంప్రదింపులు జరుపుతున్నట్లు పేర్కొంది. ఈ మేరకు రాజ్యసభలో జల్‌శక్తి శాఖ సహాయ మంత్రి రాజ్‌భూషణ్ చౌదరి లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు.



ప్రభాత
నేటి సాక్షి
TGTEL/25/A0100 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
మంగళవారం
29 జూలై 2025
హైదరాబాద్






# అడవితల్లి నుదుట..





# రక్తతిలకం

## కొడిగడుతున్న నక్సలిజం

మార్చి 31లోగా 'అంతం చేయడం' సాధ్యమేనా.?

- ఓవైపు 'అగ్రనేత'లు హతం..
- మరోవైపు 'పెద్ద ఎత్తున క్యాడర్ లొంగుబాటు'..
- సతమవుతున్న పార్టీ పైచేయి సాధించేనా.?

- జూలై 28 నుంచి ఆగస్టు 3 వరకు 'అమరవీరుల సంస్మరణ వారోత్సవాలు'
- అప్రమత్తమైన పోలీసులు.. భయంగుప్పిట అటవీ గ్రామాలు

### చారూ మజుందార్.!

దేశంలో మహత్తర నక్సల్బరీ సాయుధ రైతాంగ తిరుగుబాటు నుండి మొదలుకొని గత అర్ధశతాబ్ధానికి పైగా కొనసాగుతున్న నూతన ప్రజాస్వామిక విప్లవ క్రమంలో పార్టీ సంస్థాపకులు, ఉపాధ్యాయులు , భారత విప్లవోద్యమ మహా నాయకులు , అమరులు కామ్రేడ్స్ 'చారుమజుందార్..' కామ్రేడ్ కన్హాయ్ ఛటర్జీలు.. రూపొందించిన దీర్ఘకాల ప్రజాయుద్ధ మార్గంలో లక్ష్య సాధనకై పోరాడుతూ నులివెచ్చని నెత్తుర్లు ధార పోసి, వేనవేల మంది కామ్రేడ్స్ అమరులయ్యారు.!

### తొలి 'పొద్దు పొడిచింది'.!

ఏప్రిల్ 17-2017న నక్సల్బరీ మొదటి తరం నాయకుడు సి.పి.ఐ. (మావోయిస్టు) పొలిట్ బ్యూరో సభ్యుడు కామ్రేడ్ 'నారాయణ సన్యాల్' అనారోగ్యంతో అమరుడయ్యాడు. భారత విప్లవ మార్గదర్శకుల పార్టీ వ్యవస్థాపకులు కామ్రేడ్స్ చారుమజుందార్ 1972 జూలై 28న, కామ్రేడ్ కన్హాయ్ చట్టార్జీ 1982 జూలై 18న అమరులయ్యారు. ఈ ఇద్దరు నాయకులు సాయుధ పోరాటాన్ని ప్రజాయుద్ధాన్ని దేశ రాజకీయ ఎజెండా మీదికి తెచ్చారు. సాయుధ పోరాటం దేశంలో ఎజెండా మీదికి వచ్చినప్పటినుండి దేశ రాజకీయ రంగంలో పెను మార్పులు జరిగాయి. విప్లవోద్యమ పురోగమన క్రమంలో కేంద్ర కమిటీ పొలిట్ బ్యూరో నుండి సాధారణ పీడిత ప్రజల వరకు అనేక మంది కామేడ్స్, వీరయోధులు వీరవనితలు అమరులయ్యారు.

### అమరుల త్యాగాలకు నివాళి

ప్రజల కొరకు ప్రాణాలర్పించిన అమరుల మహోన్నత త్యాగాలను స్మరిస్తూ వారి ఆశయ సాధనకు అంకితమవ్వాలని జూలై 28 నుంచి ఆగష్టు 3 వరకు స్మరించుకోవాలని మావోయిస్టు పార్టీ పిలుపునిచ్చింది.

### భూస్వాములు గుండెల్లో రైల్లు

భూస్వామ్య వ్యవస్థను కూకటివేళ్లతో పెకిలించిన నక్సలైట్లు ఊళ్లోకొస్తున్నారంటే అప్పట్లో ప్రజల నుండి పెద్ద ఎత్తున్ మద్ధతు లభించేది. వేధించుకు తినేవారిని ,అత్యాచారాలను చేసేవారిని ,దాష్టీకానికి ఒడిగట్టే వారిని , ప్రజాకోర్టులో శిక్షించేవారు. భూస్వాముల గిడ్డంగుల్లో దాచుకున్న ఆహారధాన్యన్ని కరువుదాడులు చేసి బడుగు జీవులకు పంచిపెట్టేవారు. మాకోసం 'అన్నలున్నారన్న' గుండెధైర్యంతో ఎండిన కడుపులు నింపుకునేవారు.

### కడుపులో పెట్టుకుని కాపలా.!

కాలే కడుపులు నింపిన అన్నలకు ఆదివాసీలు , హరిజన ,గిరిజన, తాడిత ,పీడిత జనాలు ప్రాణాలు పణంగా పెట్టి కడుపులో పెట్టుకుని కాపాడుకునేవారు. ఆశ్రయమిస్తున్నరన్న నెపంతో కేసులు పెట్టినా , చితకబాదినా,కాల్చి చంపినా కళ్లలో పెట్టుకుని కాపలా కాసేవారు.

> "ఆకుపచ్చని అడవితల్లి నుదుటన రక్తతిలకం తళుక్కున మెరుస్తోంది.! పొత్తిళ్ళలో పెట్టుకుని కాపాడుకున్న 'అన్నలు' .. శత్రువు చేతిలో 'అమరులై-పోతున్నరు'.! పేదోడికి పట్టెడన్నం పెట్టకున్నా.. ప్రకృతి తల్లి ప్రసాదించిన 'వనరులు' పెట్టుబడిదారులు 'కొల్లగొట్టుకొని-పోకుండా' కాపలాగా ఉన్న 'అన్నలు' క్రమంగా శత్రువుల చేతిలో అసువులు బాసి'పోతున్నరు'.! వారి 'నెత్తుటి-జ్ఞాపకాలు' గుర్తుచేసుకునేందుకు ప్రతీయేటా.. జూలై 28.నుండి ఆగష్టు 3 వరకు 'మావోయిస్టు' అమరవీరుల సంస్మరణ వారోత్సవాలు జరుపుకుంటారు..".!!

- నేటి సాక్షి, కోరుట్ల (రాధారపు నర్సయ్య)

### పాటలతో కదనరంగంలోకి..

చెమట చుక్కల పరిమళం.. కాలేకడుపుల ఆర్తనాదాలు.. భూస్వాముల దాష్టీకపు ఆనవాళ్లు..తిరుగుబాటు చైతన్యం తెచ్చే పాటలకు రగిలిపోయిన జనాలు ఎందరో ఉత్తేజితులై 'ఉద్యమం'బాటపట్టేవారు.

### అడవితల్లే అమ్మా-నాన్న.!

అణగారిన వర్గాలవారికి.. అన్యాయానికి గురైన వారికి మేమున్నామంటూ అండగా నిలిచే అన్నలకు కంటికి రెప్పలా కాపాడుకునే అడవితల్లే అమ్మానాన్నలు..తోటి ఉద్యమ వీరులే తోడబుట్టిన తోబుట్టువులుగా భావించి ఉద్యమానికి అంకితమైనవారెందరో.

### నేలతల్లికి 'ఎర్రని' సింధూరపు తిలకమైనవారెందరో.!?

తనను కన్నవారిని.. తాను కట్టుకున్నవారిని.. తన తోబుట్టువులను.. తాను కన్నవారిని.. ఆత్మీయులను వదిలి అడవిబాట పట్టిన ఉద్యమబిడ్డలెందరో 'ప్రజాయుద్ధ క్షేత్రం'లో నేలకొరిగి నేలతల్లి నుదుటన సింధూర తిలకమైనవారందరికీ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల సందర్భంగా నివాళులు అర్పించాలని మావోయిస్టు పార్టీ పిలుపునిచ్చింది.

### పోలీసుల అప్రమత్తం

ప్రతీయేటా జూలై 28 నుంచి ఆగష్టు 3 వరకు మావోయిస్టు పార్టీ అనుకూల అటవీ ప్రాంతాల్లో రహస్యంగా నిర్వహించే 'అమరుల సంస్మరణ వారోత్సవాల' పై పోలీసులు డేగ కన్నుపెట్టి అప్రమత్త చర్యలు చేపట్టారు. అదను దొరికితే మట్టుబెట్టేందుకు పకడ్బందీగా పావులుకదుపుతున్నారు. పోలీసులు - మావోయిస్టుల చర్యలు గుట్టకింది గ్రామాల్లో గుబులు రేపుతున్నాయి.



ప్రభాత
నేటి సాక్షి
TGTEL/25/A0100 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..






# నాగబంధం!





## వన్యప్రాణులతో 'మనుషులకు-పెనవేసుకున్న ప్రేమబంధం'

శివుని మెడలో ఆభరణంగా ఉండే నాగేంద్రుడిని పూజించడం హిందువుల ఆచారం.'నాగుల పంచమి' రోజున పాలు.. మిరియాలు..పూలతో 'నాగదేవత'ను పూజిస్తారు. వెండి, రాగి, రాతి, చెక్క మొదలైన చేసిన 'నాగ పడిగె'లను భక్తులు ఆరాధిస్తుంటారు. సాక్షాత్తు పరమేశ్వరుడే 'నాగపంచమి'నాడు భక్తులు ఆచరించాల్సిన విధులను పార్వతీ దేవికి వివరించినట్లుగా స్కందపురాణం చెబుతోంది.

- నేటి సాక్షి, కోరుట్ల (రాధారపు నర్సయ్య)

**నేడు నాగపంచమి**





### నాగారాధన శ్రేష్టం!

'శ్రావణమాసం' శుక్లపంచమినాడు 'నాగారాధన' చేయ డం ఎంతో శ్రేష్టమైనదని పూర్వీకుల అభిప్రాయం. చతుర్థి నాడు ఉ పవాసం ఆచరించి పంచమి రోజున బంగారం.. వెండి.. కర్ర.. మట్టితో గాని వారి వారి తాహతునుబట్టి ఐదుపడగల పాము ప్రతిమను చేయించాలి. వీలుకాకపోతే పసుపుతోగాని.. చందనంతోగానీ ఐదుపడగల పాము చిత్రపటం గీసుకుని ఆ పాము రూపానికి పంచామృతాలతో మంత్రోపచారం చేస్తే మంచిదంటారు. సన్నజాజి.. సంపెంగ.. గన్నేరు.. పూలతో పూజ.. పాలు-పాయాసం.. నైవేద్యం నాగరాజుకు అత్యంత ఇష్టమైనవిగా చెబుతారు. ముఖ్యంగా నాగపంచమి రోజు భూమిని దున్నటం.. భూమిని తవ్వటం.. చెట్టూ-పుట్ట కొట్ట డం.. కూరలు తరగడం వంటా-వార్పు చేయడం నిషేధమని చెబుతున్నారు.

### 12 నాగుల ఆరాధనే సంప్రదాయం

12 మంది ముఖ్యమైన నాగులను ఆరాధించడం సంప్రదా యం. ఈ 12 మంది నాగులు శక్తి, జ్ఞానం, సంపద , రక్షణకు ప్రతీకలుగా నమ్మకం.అనంత, వాసుకి, శేష, పద్మ, కద్రు, తక్షక, కాలీయ, మణిభద్ర, శంఖపాల, అశ్వతార, ధృతరాష్ట్ర, శంఖచూడ అనే ఈ 12 రకాల పాములను నాగ పంచమి రోజున అత్యంత భక్తిశ్రద్ధలతో పుజిస్తారు.

### పగబట్టిన పాములు సైతం..

పగబట్టిన పాముల్లో పాములు కూడా నాగులపంచమి రోజు పాములకు పాలు పోస్తే పగను విడిచిపెడతాయట. అందుకే 'పాముల పుట్ట'లో మహిళలు పాలుపోస్తూ 'వన్య ప్రాణుల'తో పెనవేసుకున్నబంధాన్ని చాటుకుంటారు. మనిషి మెదడు పాము పడగ ఆకారంలో ఉంటుందని.. అలాగే కుండలినీ శక్తి కూడా సర్పరూపంలో ఉంటుం దంటారు.

### శాస్త్రీయంగా కూడా..

శాస్త్రీయంగా కూడా పరిశీలిస్తే..'నాగారాధన'వల్ల స్త్రీలకు గర్భదోషాలు..లైంగిక అసంతృప్తిలు..కళ్లకు.. చెవులకు.. చ ర్మానికి.. సంబంధించిన వ్యాధులు కూడా నయమవుతా యని.. వంశాభివృద్ధి జరుగుతుందంటుంటారు.

### పల్లెల్లో ఇలా చేస్తారు.!

'దిగు దిగు దిగునాగ.. దిగరా సుందర నాగా'..అంటూ పల్లె జానపదాలు పాడుతూ ఊరవతలనున్న పాముల పుట్టల దగ్గరికెల్లి ఇంటిల్లిపాదిగా వెల్లి ఆవుపాలుబోస్తారు. పుట్టపైన జొన్నప్యాలాలు.. తెల్లగన్నేరు పూలు.. అక్షింతలు.. పసుపు కొమ్ములు.. అగరొత్తులను తీసుకెల్తారు. పుట్టలో పాలు పో సి.. జొన్నప్యాలాలను ప్రసాదంగా తింటే నెలవంక దోషం పోతుందని నమ్ముతారు.పుట్టలో పోయగా మిగిలిన పాలను పువ్వుల్లో ముంచి తోడబుట్టిన అన్నదమ్ముల కళ్లకు అద్ది వారికి 'నాగదోషం' లేకుండా చేస్తారు.











ప్రభాత
నేటి సాక్షి
TGTEL/25/A0100 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
మంగళవారం
29 జూలై 2025
హైదరాబాద్




# ఐదో టెస్టుపై భారత్ దృష్టి

## పలు మార్పులతో బరిలోకి దిగే అవకాశం

మాంచెస్టర్‌లో జరిగిన నాల్గవ టెస్ట్ మ్యాచ్‌లో భారత్ క్లిష్ట పరిస్థితులను అధిగమించి మ్యాచ్‌ను డ్రా చేసుకుంది. ముఖ్యంగా కెప్టెన్ శుభ్‌మాన్ గిల్, కెఎల్ రాహుల్, రవీంద్ర జడేజా, వాషింగ్టన్ సుందర్ ధైర్యసాహసాలు జట్టును ఓటమి నుండి కాపాడాయి. అయితే ఈ టెస్ట్ తర్వాత భారత్ ఇప్పటికీ సిరీస్‌లో 1-2తో వెనుకబడి ఉంది. అండర్సన్-టెండూల్కర్ ట్రోఫీ ఐదవ, చివరి టెస్ట్ మ్యాచ్ లండన్‌లోని ఓవల్ మైదానంలో జూలై 31 నుండి ఆగస్టు 4 వరకు జరుగుతుంది. ఇంగ్లాండ్, భారత్ మధ్య జరుగుతున్న ఐదు మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్‌లో ఇంగ్లాండ్ ప్రస్తుతం 2-1తో ఆధిక్యంలో ఉంది. భారత్ ఇప్పుడు ట్రోఫీని గెలుచుకునే అవకాశం లేదు. కానీ సిరీస్‌ను డ్రా చేసుకోవడం ద్వారా గౌరవప్రదమైన పునరాగమనం చేసే అవకాశం ఖచ్చితంగా ఉందనే చెప్పవచ్చు.అయితే ఈ నిర్ణయాత్మక టెస్ట్ కు ముందు.. టీం ఇండియా గాయాలు, ఫామ్ అనే రెండు సమస్యలను ఎదుర్కొంటోంది. ఈ నేపథ్యంలోనే చివరి టెస్ట్ కోసం భారత జట్టులో కనీసం నాలుగు మార్పులు జరిగే అవకాశం ఉంది. మాంచెస్టర్ టెస్ట్ డ్రా అవ్వడం భారత్ కు ఖచ్చితంగా ఉపశమనం కలిగించిందనే చెప్పవచ్చు. కానీ ఓవల్ టెస్ట్ కోసం భారత్ సన్నాహాల్లో అతిపెద్ద అడ్డంకి ఇద్దరు కీలక ఆటగాళ్ళు రిషబ్ పంత్, జస్ప్రీత్ బుమ్రా అందుబాటులో లేకపోవడం.మాంచెస్టర్ టెస్ట్ సందర్భంగా భారత టెస్ట్ జట్టు వైస్ కెప్టెన్, వికెట్ కీపర్ రిషబ్ పంత్ కాలి వేలుకు గాయం అయ్యింది. దీంతో అతను ఐదవ టెస్ట్‌కు దూరంగా ఉన్నాడు. అతని స్థానంలో వికెట్ కీపర్ ధ్రువ్ జురెల్‌ను ప్లేయింగ్ ఎలెవన్‌లో చేర్చే అవకాశం ఉంది. పంత్ స్థానంలో ఎన్ జగదీసన్‌ను జట్టులోకి తీసుకున్నప్పటికీ, జురెల్‌కు ఆడే అవకాశం లభించే అవకాశం ఉంది. జురెల్ కూడా ఇండియా ఎ జట్టులో సభ్యుడు, కాబట్టి అతనికి జగదీసన్ కంటే కొంచెం ఎక్కువ అనుభవం ఉంది.జట్టు ప్రధాన ఫాస్ట్ బౌలర్ జస్ప్రీత్ బుమ్రా షెడ్యూల్ ప్రకారం ఈ సిరీస్‌లో కేవలం మూడు టెస్టులు మాత్రమే ఆడాల్సి వచ్చింది.ఇప్పుడా కోటా పూర్తయింది. అతను ఓవల్ టెస్ట్‌లో ఆడకపోవడం దాదాపు ఖాయం. అయితే మ్యాచ్ తర్వాత ప్రెస్ మీట్ లో గౌతమ్ గంభీర్ తన ఆటపై సస్పెన్స్ వ్యక్తం చేశాడు. మొదటి రెండు టెస్టులు ఆడిన ఆకాశ్‌దీప్ సింగ్‌ను తిరిగి అతని స్థానంలోకి తీసుకునే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. నాల్గవ టెస్ట్‌లో ఫిట్‌నెస్ కారణంగా అవుట్ అయ్యాడు.నాల్గవ టెస్ట్‌లో ఆకాష్‌దీప్ స్థానంలో ఆడిన అన్షుల్ కాంబోజ్ అంతగా రాణించలేదు. అతని స్పీడ్ లైన్-లెంగ్త్ నిరుత్సాహ పరిచాయి. అతనికి ఫిట్‌నెస్ సమస్యలు ఉండటంతో అతన్ని తొలగించి అతని స్థానంలో అర్షదీప్ సింగ్ అరంగేట్రం చేసే అవకాశం ఉండవచ్చు. నాల్గవ టెస్ట్‌కు ముందు అర్షదీప్ గాయపడ్డాడు. కానీ ఇప్పుడు అతను పూర్తిగా ఫిట్‌గా ఉన్నాడు. నెట్స్‌లో బౌలింగ్ చేస్తున్నాడు. అర్షదీప్ సింగ్ ఫిట్‌గా లేకపోతే, ప్రసిద్ధ్ కృష్ణను తీసుకునే ఛాన్స్ ఎక్కువగా ఉంది. నాల్గవ టెస్ట్‌లో శార్దూల్ ఠాకూర్‌కు ఆల్ రౌండర్‌గా అవకాశం లభించింది. కానీ అతను బౌలింగ్ లో ప్రభావం చూపలేకపోయాడు . బ్యాటింగ్‌లో అంతగా రాణించలేదు. అతని స్థానంలో అదనపు స్పిన్నర్ కుల్దీప్ యాదవ్‌ను చేర్చుకోవాలని జట్టు పరిశీలిస్తోంది. కుల్దీప్ తిరిగి రాకపోతే, కరుణ్ నాయర్ తిరిగి వచ్చే అవకాశం కూడా ఉండవచ్చు. కానీ కుల్దీప్‌కు అవకాశం వస్తే, నాయర్ బ్యాట్స్‌మన్‌గా జట్టులోకి తిరిగి వచ్చే అవకాశం లేదు. టాప్ ఆర్డర్‌లో సాయి సుదర్శన్ రెండవ ఇన్నింగ్స్‌లో డకౌట్ అయినప్పటికీ.. మొదటి ఇన్నింగ్స్‌లో హాఫ్ సెంచరీ సాధించడం ద్వారా తన స్థానాన్ని బలోపేతం చేసుకున్నాడు.

**ఓవల్‌లో జరిగే 5వ టెస్ట్ కోసం**

**భారత సంభావ్య ప్లేయింగ్ 11:**

శుభమన్ గిల్ (కెప్టెన్), యశస్వి జైస్వాల్, కేఎల్ రాహుల్, సాయి సుదర్శన్, రవీంద్ర జడేజా, ధ్రువ్ జురెల్ (వికెట్ కీపర్), వాషింగ్టన్ సుందర్, కుల్దీప్ యాదవ్, మహ్మద్ సిరాజ్, ఆకాశ్‌దీప్ సింగ్, అర్షదీప్ సింగ్/ప్రసిద్ధ కృష్ణ.

# పంత్‌ను ఎంత ప్రశంసించినా తక్కువే

### టీమిండియా హెడ్ కోచ్ గౌతం గంభీర్



ఇంగ్లండ్‌తో నాలుగో టెస్ట్‌ను డ్రా చేసుకోవడంపై టీమిండియా హెడ్ కోచ్ గౌతం గంభీర్ సంతోషం వ్యక్తం చేశాడు. భారత జట్టు అద్వితీయమైన పోరాటంతోనే ఇది సాధ్యమైందని కొనియాడాడు. గాయంతో బ్యాటింగ్ చేసిన రిషబ్ పంత్‌ను ఎంత పొగిడినా తక్కువేనన్నాడు. ఆదివారం ముగిసిన ఈ మ్యాచ్‌లో రవీంద్ర జడేజా, వాషింగ్టన్ సుందర్ అజేయ శతకాలతో చెలరేగి టీమిండియాను గట్టెక్కించిన విషయం తెలిసిందే. ఈ మ్యాచ్ అనంతరం మీడియా సమావేశంలో పాల్గొన్న గౌతం గంభీర్ ఆసక్తికర విషయాలు పంచుకున్నాడు. తమ ఆటగాళ్ల సెంచరీల ముందు డ్రా కోసం ప్రయత్నించిన బెన్ స్టోక్స్ తీరును తప్పుబట్టాడు. 'ఈ మ్యాచ్‌ను డ్రా చేసుకోవడం గర్వంగా ఉంది. చాలా మంది మా జట్టును తక్కువ అంచనా వేసారు. కానీ మా ఆటగాళ్లు అద్భుతమైన పోరాటంతో ఓటమి నుంచి గట్టెక్కించారు. దేశం కోసం మా ఆటగాళ్లు పోరాడుతారు. శుభ్‌మన్ గిల్ ప్రతిభపై ఎలాంటి సందేహం అవసరం లేదు. క్రికెట్ గురించి తెలియని వారికే అతనిపై సందేహాలు ఉంటాయి. శుభ్‌మన్ గిల్‌కు కెప్టెన్సీ ఏ మాత్రం భారం కాదు. రిషభ్ పంత్ కాలికి గాయమవ్వడంతో ఆఖరి టెస్ట్‌కు దూరమయ్యాడు. విరిగిన కాలుతో బ్యాటింగ్ చేసిన రిషభ్ పంత్‌ను ఎంత ప్రశంసించినా తక్కువే. అతని పోరాటం రాబోయే తరాలకు స్ఫూర్తినిస్తుంది.'అని గంభీర్ తెలిపాడు.ఈ మ్యాచ్‌ను ముందుగానే డ్రా చేయాలని బెన్ స్టోక్స్ కోరడాన్ని గంభీర్ తప్పుబట్టాడు. ఇది సరైన చర్య కాదని, ఇంగ్లండ్ ఆటగాళ్లు కూడా సెంచరీలకు చేరువగా ఉంటే స్టోక్స్ డ్రాకు అంగీకరించేవాడా? అని ప్రశ్నించాడు. 'జడేజా, వాషింగ్టన్ సుందర్ అద్భుత బ్యాటింగ్‌తో సెంచరీలకు చేరువైనప్పుడు డ్రాకు ఎలా అంగీకరిస్తాం. బెన్ స్టోక్స్ అలా ఎలా అడుగుతాడు? ఇంగ్లండ్ ఆటగాళ్లే ఇలా సెంచరీకి చేరువగా ఉన్నప్పుడు అతను ఇలానే డ్రాకు ఒప్పుకునేవాడా? జడేజా, సుందర్ సెంచరీలు చేసుకోవడానికి పూర్తి అర్హులు. మేం ఎవర్నీ సంతోషపెట్టడానికి ఆడటం లేదు. జట్టు గెలుపు కోసం మాత్రమే ఆడుతున్నాం.'అని గంభీర్ ఘాటు వ్యాఖ్యలు చేశాడు. బుమ్రా ఫిట్‌నెస్ గురించి ప్రత్యేకంగా మాట్లాడకపోయినప్పటికీ.. జట్టులోని పేసర్లంతా ఫిట్‌గానే ఉన్నారని గంభీర్ స్పష్టం చేశాడు. ఆఖరి టెస్ట్‌లో విజయం సాధించి సిరీస్‌ను 2-2తో సమం చేయడమే తమ లక్ష్యమని చెప్పాడు.

## ఇంగ్లాండ్‌తో ఐదో టెస్టుకు రిషభ్ పంత్ దూరం


మాంచెస్టర్ వేదికగా జరిగిన్న నాలుగో టెస్టు తొలి ఇన్నింగ్స్‌లో బ్యాటింగ్ చేస్తూ గాయపడిన టీమ్?ఇండియా వికెట్ కీపర్ రిషభ్ పంత్ ఐదో టెస్టుకు దూరమయ్యాడు. ఆ విషయాన్ని బీసీసీఐ ఇటీవల అధికారికంగా ప్రకటించింది. తన కుడి కాలుకు ఫ్యాక్చర్ కావడం వల్లే ఐదో టెస్టులో పంత్ ఆడడం లేదని వెల్లడించింది. అతడి స్థానంలో తమిళనాడు వికెట్ కీపర్ బ్యాటర్ జగదీశన్‌ను ఎంపిక చేసినట్లు తెలిపింది.అయితే నాలుగో టెస్టులో తొలి రోజు బ్యాటింగ్ చేస్తుండగా రిషభ్ గాయపడ్డాడు. క్రిస్ వోక్స్ బౌలింగ్‌లో రివర్స్ స్వీప్ చేసేందుకు ప్రయత్నించగా, బంతి నేరుగా పాదానికి బలంగా తగిలింది. దీంతో స్టేడియంలోనే బాధతో పంత్ విలవిలలాడాడు. 37 పరుగుల వద్ద రిటైర్డ్ హర్ట్ అయ్యాడు. వెంటనే ఆస్పత్రికి తరలించి చికిత్స అందించారు. నాలుగో టెస్ట్‌కు దూరమవుతాడని అంతా అనుకున్నారు.కానీ గాయం వేధిస్తున్నప్పటికీ రెండో రోజు బరిలోకి దిగాడు. హాఫ్ సెంచరీ (54) బాదాడు. అయితే గాయం వల్ల పంత్ కీపింగ్ చేయలేదు. అతడికి సబ్‌స్టిట్యూట్‌గా వచ్చిన ధ్రువ్‌జురెల్ వికెట్? కీపింగ్ చేశాడు. నాలుగో టెస్ట్ రెండో ఇన్నింగ్స్‌లో కూడా రిషభ్ బ్యాటింగ్‌కు దిగలేదు. గాయం పెద్దది కావడంతో అతడు మ్యాచ్ నుంచి వైదొలిగినట్లు బీసీసీఐ పేర్కొంది.బీసీసీఐ మెడికల్ టీమ్ పంత్ ఆరోగ్య పురోగతిని నిరంతం పర్యవేక్షిస్తూనే ఉందని కార్యదర్శి దేవజిత్ సైకియా తెలిపారు. అతడు తొందరగా జట్టులోకి రావాలని కోరుకుంటున్నట్లు చెప్పారు. అయితే ఐదు టెస్ట్?కు పంత్ దూరమవ్వడంపై కోచ్ గౌతమ్ గౌంభీర్ స్పందించాడు. కాలికి గాయంతోనే పంత్ బ్యాటింగ్ చేశాడని, అతణ్ని ఎంత పొగిడినా తక్కువేనని అన్నాడు.రాబోయే తరాలు ఇలాంటి ఇన్నింగ్స్‌ల గురించి చర్చించుకుంటాయని పేర్కొన్నాడు. పంత్ మంచి ఫామ్‌లో ఉన్న సమయంలో ఇలా గాయపపడం చాలా దురదృష్టకరమని అభిప్రాయపడ్డారు. అతడు తొందరగా కోలుకొని త్వరగా జట్టులోకి చేరతాడని ఆశిస్తున్నానని, టెస్టు క్రికెట్‌లో రిషబ్ చాలా విలువైన ఆటగాడంటూ మ్యాచ్ అయ్యాక గంభీర్ మాట్లాడాడురు.కాగా, మాంచెస్టర్‌లో జరిగిన నాలుగో టెస్టు డ్రాగా ముగిసింది. రవీంద్ర జడేజా (107థి), వాషింగ్టన్ సుందర్ (101థి) అసాధారణ ఆటతో మ్యాచ్‌ను డ్రాగా ముగిసేలా చేసారు. అంతకుముందు శుభ్‌మన్ గిల్ (103) శతకం బాదేశాడు. కేఎల్ రాహుల్ (90) త్రుటిలో సెంచరీ చేసే అవకాశాన్ని కోల్పోయాడు. అయితే నాలుగో మ్యాచ్ డ్రాతో ప్రస్తుతం 2-1 తేడాతో ఇంగ్లాండ్ ఆధిక్యంలో ఉంది. ఐదో టెస్టు ఈనెల 31న లండన్‌లోని ఓవల్ మైదానంలో జరగనుంది. ఈ మ్యాచ్‌లో భారత్ గెలిస్తే సిరీస్ 2-2 తేడాతో ముగియనుంది.

# నేనే కెప్టెన్‌గా ఉంటే బెన్ స్టోక్స్ తిక్క కుదుర్చేవాడిని

### మాజీ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ ఆగ్రహం



ఇంగ్లండ్ కెప్టెన్ బెన్ స్టోక్స్‌పై టీమిండియా మాజీ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ ఆగ్రహం వ్యక్తం చేశాడు. ఆదివారం ముగిసిన నాలుగో టెస్ట్ చివర్లో బెన్ స్టోక్స్ వ్యవహరించిన తీరుపై అశ్విన్ అసంతృప్తి వ్యక్తం చేశాడు. ఈ ప్రవర్తన సరికాదని మండిపడ్డాడు. తానే టీమిండియా కెప్టెన్‌గా ఉండి ఉంటే బెన్ స్టోక్స్ తిక్క కుదుర్చేవాడినని తెలిపాడు. డ్రాకు అస్సలు ఒప్పుకోకపోయేవాడినని, ఆఖరి 15 ఓవర్లు కూడా ఆడించేవాడినని తెలిపాడు. ఈ మ్యాచ్‌లో వాషింగ్టన్ సుందర్, రవీంద్ర జడేజా అసాధారణ ప్రదర్శనతో టీమిండియా ఓటమి నుంచి గట్టెక్కింది.అద్వితీయమైన బ్యాటింగ్‌తో రాణించిన జడేజా, సుందర్‌ల సెంచరీలను అడ్డుకోవాలనే దురుద్దేశంతో బెన్ స్టోక్స్ నిర్ణీత సమయం కన్నా ముందే డ్రాకు ప్రతిపాదించాడు. అయితే ఈ విజ్ఞప్తికి భారత ఆటగాళ్లు నిరాకరించారు. దాంతో సహనం కోల్పోయిన బెన్ స్టోక్స్.. భారత ఆటగాళ్లను అవమానపర్చేలా మాట్లాడాడు. హ్యారీ బ్రూక్, బెన్ డకెట్ బౌలింగ్‌లో సెంచరీలు చేస్తారా? అని హేళన చేశాడు. ఈ మాటలు స్టంప్ మైక్‌లో రికార్డ్ అయ్యాయి. ఇంత హేళన చేసినా.. సహనం కోల్పోని జడేజా.. డ్రా అనేది తమ చేతుల్లో లేదని చెప్పాడు. ఇద్దరు సెంచరీలు పూర్తి చేసుకున్న అనంతరం భారత్‌కు డ్రాకు అంగీకరించడంతో మ్యాచ్ ముగిసింది. అయితే జడేజాపై కోపంతో బెన్ స్టోక్స్ అతనికి షేక్ హ్యాండ్ ఇవ్వలేదు. అసహనం వ్యక్తం చేస్తూ షేక్ హ్యాండ్ ఇవ్వకుండా వెళ్లిపోయాడు. బెన్ స్టోక్స్ తీరుపై ఓ జర్నలిస్ట్‌తో మాట్లాడిన అశ్విన్ ఘాటు వ్యాఖ్యలు చేశాడు.'ద్వంద వైఖరి అనే పదాన్ని ఎప్పుడైనా విన్నారా? ఆ పదం అర్థం కావాలంటే నాలుగో టెస్ట్ ఆఖరి పది నిమిషాల ఆటను చూడాలి.



ఇంగ్లండ్‌కు నిరాశ ఎదురైందని, భారత్‌కు అలాంటి ఫిలింగే కలగాలని కోరుకోవడం ఏంటి? హ్యారీ బ్రూక్ బౌలింగ్‌లో సెంచరీ చేస్తావా? అని స్టోక్స్ అన్నాడు. అసలు హ్యారీ బ్రూక్‌తో బౌలింగ్ ఎవడు చేయించమన్నాడు. స్టీవ్ హర్మిసన్, ఆండ్రూ ఫ్లింటాఫ్‌ను తీసుకొచ్చి వేయించు. ఎవరు వద్దన్నారు? హ్యారీ బ్రూక్‌తో బౌలింగ్ చేయించడం మీ తప్పు. భారత్‌ది కాదు.

### ఫిడే మహిళల ప్రపంచకప్ విజేతగా

# దివ్య దేశ్‌ముఖ్

ప్రపంచ మహిళల చెస్ చాంపియన్ గా దివ్య దేశ్ ముఖ్ విజయం సాధించారు. టైబ్రేక్ కు దారి తీసిన ఫైనల్లో దివ్య .. కోనేరు హంపీని ఓడించారు. దివ్య దేశ్ ముఖ్ వయసు 19 ఏళు మాత్రమే. చిన్న వయసులోనే ప్రపంచ కప్ టైటిల్ సాధించి రికార్డు సృష్టించారు. ఫైన్‌లో హంపి తీవ్రంగా పోరాడింది, కానీ దివ్య దేశ్‌ముఖ్ తన కొత్త తరహా ఆటతో హంపీని ఓడించింది. ఫైనల్‌లో గెలవడం ద్వారా దివ్య గ్రాండ్‌మాస్టర్ టైటిల్‌ను డైరెక్ట్ గా సాధించేసినట్లయింది. గ్రాండ్‌మాస్టర్ టైటిల్‌ను సాధించడానికి, ఒక ఆటగాడు మూడు GM నార్మ్‌లను, 2500 రేటింగ్‌ను సాధించాలి. దివ్య ఫిడే మహిళల వరల్డ్ కప్ గెలుచుకోవడం ద్వారా డైరక్ట్ టైటిల్ సాధించారు.ఇది ఆమెను కొనేరు హంపీ, హరిక ద్రోణవల్లి, ఆర్. వైశాలి తర్వాత భారతదేశం నాల్గవ మహిళా గ్రాండ్‌మాస్టర్‌గా నిలిచేలా చేస్తుంది. ఫిడే నిబంధనల ప్రకారం మూడు నార్మ్‌లు , 2500 రేటింగ్ అవసరాన్ని దాటవేస్తుంది. దివ్య ఆక్రమణాత్మక , టాక్టికల్ చెస్ ఆడటంలో మంచి నైపుణ్యం సాధించారు. 19 సంవత్సరాల వయస్సులో, దివ్య తన ఆటలో అసాధారణమైన పరిపక్వతను ప్రదర్శిస్తున్నారని చెస్ ప్లేయర్లు ప్రశంసిస్తున్నారు. మహారాష్ట్రలోని నాగ్‌పూర్ కు చెందిన దివ్యా దేశ్ ముఖ్ 2021లో భారతదేశం 21వ మహిళా గ్రాండ్‌మాస్టర్‌గా నిలిచారు. ఇంటర్నేషనల్ మాస్టర్ టైటిల్‌ను గతంలోనే పొందారు. 2025 ఫిడే మహిళల వరల్డ్ కప్ ఫైనల్‌కు చేరుకోవడం ద్వారా ఆమె మొదటి గ్రాండ్‌మాస్టర్ నార్మ్‌ను సాధించింది. ఇప్పుడు టైటిల్ కూడా సాధించి తిరుగులేని భవిష్యత్ ఉందని నిరూపించింది. దివ్య దేశ్‌ముఖ్ అనేక అంతర్జాతీయ జాతీయ టోర్నమెంట్లలో అద్భుతమైన ప్రతిభ చూపింది. జూన్ 2024లో, దివ్య 18 సంవత్సరాల వయస్సులో వరల్డ్ జూనియర్ గర్ల్స్ టైటిల్‌ను గెలుచుకుంది, కొనేరు హంపీ (2001), హరిక ద్రోణవల్లి (2008), సౌమ్య స్వామినాథన్ (2009) తర్వాత ఈ టైటిల్ గెలిచిన నాల్గవ భారతీయ చెస్ ప్లేయర్ గా నిలిచారు. కోనేరు హంపితో పోలిస్తే దివ్య దేశ్‌ముఖ్ పెద్దగా అనుభవం లేని క్రీడాకారిణి. నాగపుర్‌కు చెందిన దివ్య, సీనియర్ విభాగంలో ఆడిన టోర్నీలు కూడా తక్కువగానే ఉన్నాయి. ఈ టోర్నీ ఫైనల్స్ ముందు వరకు గ్రాండ్‌మాస్టర్ హోదా కూడా అందుకోలేదు. 2021లో ఇంటర్నేషనల్ మాస్టర్ హోదాను పొందింది దివ్య. ఆ తర్వాత 2023లో ఆసియా ఛాంపియన్‌షిప్‌లో విజేతగా నిలిచింది. ఒలింపియాడ్‌లో మూడు పసిడి పతకాలు కూడా దివ్య ఖాతాలో ఉన్నాయి. గతేడాది తొలిసారి 2500 ఎలో రేటింగ్‌ను అందుకుంది. దూకుడైన ఆటతో గ్రాండ్‌మాస్టర్లను కంగుతినిపిస్తోంది. తాజాగా ప్రపంచకప్‌లో తనకన్నా మెరుగైన రేటింగ్ ఉన్న ద్రోణవల్లి హారిక (క్వార్టర్‌ఫైనల్), జు జినర్ (ప్రిక్వార్టర్స్)పై నెగ్గడమే ఇందుకు ఉదాహరణ. సెమీస్‌లో మాజీ



ప్రపంచ ఛాంపియన్ జాగ్‌యిపై గెలవడం ఆమెను మరో మెట్టు ఎక్కించింది. ఇక మహిళల ప్రపంచ ఛాంపియన్?గా నిలిచిన దివ్వ దేశ్?ముఖ్?ను విశ్వనాధన్ ఆనంద్ అభినందిస్తూ ఎక్స్?లో పోస్ట్ చేశారు. ఇది ఉక్కంఠ భరితమైన పోరుని, కోనేరు హంపి కూడా మంచి ఆటతీరు పోరాటస్ఫూర్తిని కనబర్చారని తెలిపారు. భారత చదరంగానికి ఇది సంబరాలను తెచ్చిన విజయం ఇది అంటూ రాసుకొచ్చారు.

ప్రజా నేటి సాక్షి
TGTEL/25/A0100 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా...
8 హైదరాబాద్ మంగళవారం 29 జులై 2025




# అప్పుడే ఓటిటిలోకి వీరమల్లు

## 21 నుంచి అమెజాన్ ప్రైమ్‌లో ప్రసారం



పవర్ స్టార్ పవన్ కల్యాణ్ నటించిన హరిహర వీరమల్లు చిత్రం ఇటీవలే ప్రేక్షకుల ముందుకు వచ్చి మిక్స్‌డ్ టాక్‌తో ఫర్వాలేదని అనిపించుకుంటోంది. మూడేండ్ల తర్వాత పవన్ నటించిన చిత్రం అవడం, హిస్టారికల్ బ్యాక్ డ్రాప్ కావడం ఈ సినిమాకు మంచి హైప్ తీసుకు వచ్చాయి. అదీగాక ఎన్నడు లేనిది పవన్ కల్యాణ్ స్వయంగా మీడియా ముందుకు వచ్చి ఓ రేంజ్‌లో ప్రమోషన్స్ చేయడం ఈ సినిమాకు బాగా కలిసి వచ్చి అదిరిపోయే ఓపెనింగ్స్ రాబట్టింది. అయితే.. ఇప్పుడు ఈ చిత్రం డిజిటల్ స్ట్రీమింగ్‌కు సిద్ధం అవుతోంది. ఇప్పుడీ చిత్రం ఆగష్టు 21 గురువారం నుంచి అమెజాన్ ప్రైమ్ వీడియో లో స్ట్రీమింగ్‌కు రానుంది. 17వ శతాబ్దంలో నడిచే కథగా రూపొందిన ఈ చిత్రంలో కృష్ణా తీరంలో లభించిన కోహినూర్ వజ్రం అనేక రాజుల చేతులు మారి మొగలుల చెంతకు చేరుతుంది. అదే సమయంలో దొంగతనాలు చేస్తూ నాటి బ్రిటీష్ వాళ్లకు, పాలెగాళ్లకు సింహస్వప్నంలా మారతాడు వీరమల్లు. ఓ చోరీ విషయంలో నాటి కుతుబ్ షాహీ సైనికులకు చిక్కుతాడు. అయితే.. దక్కన్ ఆత్మ గౌరవానికి చిహ్నమైన కోహినూర్ వజ్రాన్ని మొగలుల వద్ద నుంచి తీసుకు వస్తే అడిగింది ఇస్తా, చేస్తా అని ఆ రాజు మాట ఇవ్వడంతో ఢిల్లీ ప్రయాణం స్టార్ట్ చేస్తాడు. ఈక్రమంలో వీరమల్లుకు ఎదురైన ఘటనలు, అదే సమయంలో హిందువులపై జరుగుతున్న దాడుల విషయంలో ఏం చేశాడు, అసలు వీరమల్లు ఎవరు, అతని వెనక దాగి ఉన్న రహస్యం ఏంటి, చివరకు ఔరంగజేబుకు ఎదురు పడ్డాడా లేదా అనే పాయింట్ సినిమా సాగుతుంది. ముఖ్యంగా కీరవాణి సంగీతం ఈ సినిమాకు సెకండ్ హీరో అని చెప్పడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు. సినిమా చూస్తున్నంత సేపు ఎక్కడా బోర్ కొట్టనప్పటికీ అసలు మ్యాటర్‌కు వెళ్ళక పోవడమే కాస్త నిరూత్సాహ పరుస్తుంది.

# మాస్ ఎమోషనల్ డ్రామాగా పెద్ది



మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ నటిస్తున్నతాజా చిత్రం 'పెద్ది' పై భారీ అంచనాలు నెలకొన్నాయి. ఆర్‌ఆర్‌ఆర్ తర్వాత 'గేమ్ ఛేంజర్' సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చిన చరణ్ ఈ చిత్రంతో నిరాశపరిచిన సంగతి తెలిసిందే. ఇప్పడు ఆ ఫెయిల్యూర్‌ను మరిచిపోయేలా, ఓ మాస్ ఎమోషనల్ డ్రామాతో వస్తున్నాడు చరణ్. రంగస్థలం తర్వాత రామ్ చరణ్ కోసం మరో డెప్త్ ఉన్న క్యారెక్టర్ డిజైన్ చేసిన దర్శకుడు బుచ్చిబాబు పెద్ది సినిమాను స్పోర్ట్స్ డ్రామాగా రూపొందిస్తున్నారు. క్రికెట్, కబడ్డీ, కుస్తీ వంటి స్థానిక ఆటల నేపథ్యంలో సినిమా సాగనుందని సమాచారం. చరణ్ ఇందులో 'ఆట కూలీ' పాత్రలో కనిపించనున్నట్టు టాక్. ఇప్పటికే విడుదలైన ఫస్ట్ లుక్ టీజర్ ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంది. చరణ్ గెటప్ కూడా మరీ డిఫరెంట్‌గా ఉండటంతో సినిమాపై ఆసక్తి పెరిగింది. ఈ సినిమాకు మ్యూజిక్ మాస్ట్రో ఏఆర్ రెహమాన్ సంగీతం అందిస్తున్నారు. ఇటీవల రామ్ చరణ్ న్యూ బల్కీ లుక్ సోషల్ మీడియాలో వైరల్ అయింది. తాజా సమాచారం ప్రకారం, ఈ సినిమా నుంచి ఫస్ట్ సాంగ్‌ను ఆగస్టు 25, 2025, వినాయక చవితి సందర్భంగా విడుదల చేయనున్నారట. దీనిపై త్వరలోనే అధికారిక ప్రకటన వెలువడనుంది. గ్లింప్స్ మూవీపై అంచనాలు పీక్స్‌కి తీసుకెళ్లగా, ఇప్పడు ఏఆర్ రెహమాన్ సంగీత సారథ్యంలో రూపొందుతున్న సాంగ్స్ అభిమానులకి పూనకాలు తెప్పించడం గ్యారెంటీ- అంటున్నారు. పెద్ది' సినిమాను మైత్రీ మూవీ మేకర్స్, వృద్ధి సినిమాస్, సుకుమార్ రైటింగ్స్ కలిసి సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. సినిమా స్కేల్, టెక్నికల్ టీమ్, నటీనటుల ఎంపిక అన్నీ చూస్తే ఇది రామ్ చరణ్ కెరీర్‌లో ఓ మైలురాయిగా నిలవబోతుందని అభిమానులు నమ్ముతున్నారు.జాన్వీ కపూర్ హీరోయి- న్‌గా నటిస్తున్న ఈ చిత్రం షూటింగ్ ప్రస్తుతం శరవేగంగా సాగుతోంది. ఇటీవల రామ్ చరణ్ జిమ్ లుక్ ఒకటి వైరల్ కాగా, అది చూసిన ఫ్యాన్స్ పిచ్చెక్కిపోయారు. అచ్చం హాలీవుడ్ హీరోలా ఉన్నాడంటూ కామెంట్స్ చేశారు.




# విఎఫెక్స్ పనుల్లో విశ్వంభర

## సెప్టెంబర్‌కు విడుదల అనుమానమే?

మెగాస్టార్ చిరంజీవి హీరోగా యంగ్ దర్శకుడు వసిష్ఠ మల్లిడి డైరెక్షన్ లో వస్తున్ సోషియో ఫాంటాషి సినిమా 'విశ్వంభర'. చిరు సరసన కోలీవుడ్ స్టార్ బ్యూటీ- త్రిష హీరోయిన్ గా నటిస్తోంది. వంశి ప్రమోద్ భారీ ఎత్తున నిర్మిస్తున్నారు. అనుకోని కారణాల వలన షూటింగ్ డిలే అవుతూ వస్తున్న ఈ సినిమా స్పెషల్ సాంగ్ షూటింగ్ ను ఇటీవల ఫినిష్ చేసారు. మౌని రేయ్ చిరు సరసన స్టెప్పులేస్తోంది. దాంతో షూటింగ్ మొత్తం పూర్తిఅయింది. ఎప్పుడో విడుదల కావాల్సిన విశ్వంభర విఎఫెక్స్ వర్క్ కారణంగా వాయిదా పడుతూ వస్తోంది. విశ్వంభర రిలీజ్ కు వచ్చిన నెగిటివ్ కామెంట్స్ ను దృష్టిలో పెట్టుకుని రీ వర్క్ చేస్తున్నారు. దాదాపు రూ. 75 కోట్లు- విఎఫెక్స్ కోసం ఖర్చు పెడుతోంది. ఇదిలా ఉండగా విఎఫెక్స్ వర్క్ ఆగస్టు చివరి నాటికి ఫినిష్ అవుతుందని సెప్టెంబర్ 25 న విశ్వంభర రిలీజ్ అని టాలీవుడ్ లో వార్తలు చక్కర్లు కొట్టాయి. కానీ ఇప్పటికే అదే డేట్ కు బాలయ్య -బోయపాటిల అఖండ 2, పవర్ స్టార్ క్షప రెడీ గా ఉన్నాయి. దాంతో ఆ రెండు సినిమాలతో పోటీ- ఎందుకు అందుకున్నారో ఏమో విశ్వంభరను మరోసారి వాయిదా వేసేందుకు రెడీ అయ్యారు. విశ్వంభర సెప్టెంబర్ రేస్ నుండి తప్పుకుని డిసెంబరుకు వెళ్తోంది. రాజాసాబ్ సంక్రాంతికి వెళ్లే అవకాశం ఉంది.

# అమెజాన్‌లో 8నుంచి అరేబియా కడలి స్ట్రీమింగ్



సత్యదేవ్ ప్రధాన పాత్రలో తెరకెక్కిన సిరీస్ 'అరేబియా కడలి' ఓటిటి వేదికగా విడుదలవుతోంది. సూర్యకుమార్ దర్శకత్వంలో రూపొందిన ఈ మూవీకి స్టార్ దర్శకుడు క్రిష్ జాగర్లమూడి దీనికి రైటర్‌గా పని చేయడంతో పాటు క్రియేటివ్ ప్రొడ్యూసర్‌గా కూడా వ్యవహరించారు. దీంతో ఈ సిరీస్‌పై ఆసక్తి నెలకొంది. అమెజాన్‌లో ఆగస్టు 8 నుంచి అందుబాటులోకి రానున్నట్లు- తెలిపింది. తెలుగు, తమిళ్, హిందీ, మలయాళం, కన్నడ భాషల్లోనూ ఇది అందుబాటులోకి రానున్నట్లు- అమెజాన్ ప్రైమ్ తెలిపింది. 'కాలానికి అందరూ సమానమే. అందరూ ఒడుదొడుకులను ఎదు- ర్కోవాల్సిందే' అంటూ పోస్టర్‌ను పంచుకుంది. రెండు గ్రామాలకు చెందిన కొందరు మత్స్యకారులు అనుకోకుండా బార్డర్ క్రాస్ చేస్తారు. దీంతో వాళ్లను విదేశీ జైల్లో బంధిస్తారు. అక్కడినుంచి వాళ్లు ఎలా బయటకు వచ్చారనే కథాంశంతో ఈ సిరీస్‌ను తెరకెక్కించారు. సస్పెన్స్ థ్రిల్లర్‌గా ఇది రూపొందింది. 2024లోనే దీని చిత్రీకరణ ప్రారంభించారు. అయితే ఇటీవల ఇదే కథాంశంతో కొన్ని చిత్రాలు రూపొందినప్పటికీ ఈ కథ ఒరిజినల్ అని సంస్థ పేర్కొంది. ఇందులో సత్యదేవ్ సరసన ఆనంది నటించారు.



# వావ్ తమన్నా..!


మిల్కీ వైట్ బ్యూటీ తమన్నా కెరీర్ జర్నీ, లవ్ స్టోరి గురించి తెలిసిందే. టాలీవుడ్ -కోలీవుడ్- బాలీవుడ్ లో ఈ భామ చాలా కాలంగా మూడు ముక్కలాట ఆడుతోంది. పెద్ద స్టార్ల సరసన అవకాశాలు దక్కకపోయినా, తెలివిగా లాంగ్ రన్ ని కొనసాగిస్తోంది. మరోవైపు సోషల్ మీడియాల్లోను తమన్నా స్పీడ్ ఏమాత్రం తగ్గడం లేదు. తాజాగా మనీష్ మల్హోత్రా డిజైనర్ లెహంగాలో ఈ బ్యూటీ తళుక్కున మెరిసింది. మిల్కీ బ్యూటీ అందాలకు వ్వావ్! అంటూ అభిమానులు థమ్సప్ ఇస్తున్నారు.

మనీష్ జీ డిజైనర్ దుస్తుల్లో గ్లాం అవతార్ ఒక గొప్ప అనుభూతి అని మిల్కీ బ్యూటీ ఆనందం వ్యక్తం చేసింది. ఆ కోచర్ పార్టీ ప్రత్యేకమైనది... ఎంత అద్భుతమైన రాత్రి.. INAYA అనేది స్వచ్ఛమైన కవిత్వం.. మీలాగా ఎవరూ గ్లామరస్‌గా మార్చలేరు! అంటూ డిజైనర్ మనీష్ మల్హోత్రాను ప్రశంసించింది.

కెరీర్ మ్యాటర్ కి వస్తే.. తమన్నా భాటియా సూపర్ నేచురల్ థ్రిల్లర్ -ఓదెలా 2-లో కనిపించింది. అశోక్ తేజ దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో హెబా పటేల్ కూడా మరో కథానాయిక. అజయ్ దేవ్‌గన్ -రైడ్ 2-లో నాషా అనే ప్రత్యేక పాటలో నర్తించింది. -డేరింగ్ పార్టనర్స్- అనే అమెజాన్ ప్రైమ్ వెబ్ సిరీస్‌లో డయానా పెంటీతో కలిసి తమన్నా కనిపించనుంది. ఈ సిరీస్‌లో జావేద్ జాఫెరి - నకుల్ మెహతా తదితరులు నటించారు. ఈ సిరీస్ విడుదల తేదీని ఇంకా ప్రకటించలేదు. అజయ్ దేవగన్ - సంజయ్ దత్ లతో పాటు అడ్వెంచర్ థ్రిల్లర్ -రేంజర్-లో తమన్నా కథానాయికగా నటిస్తోంది. ఈ చిత్రంలో అజయ్ దేవగన్ ఫారెస్ట్ రేంజర్ గా - సంజయ్ దత్ విలన్ గా కనిపించనున్నారు. జగన్ శక్తి దర్శకత్వం వహిస్తున్నారు. ఈ చిత్రం 2026 లో విడుదల కానుంది.

# ఇళయారాజాకు సుప్రీంలో చుక్కెదురు

దిగ్గజ సంగీత దర్శకుడు ఇళయరాజాకు సుప్రీంకోర్టులో నిరాశ ఎదురైంది. తనకు చెందిన 500కు పైగా పాటల కాపీరైట్ వివాదాన్ని బాంబే హైకోర్టు నుంచి మద్రాస్ హైకోర్టుకు బదిలీ చేయాలని ఆయన దాఖలు చేసిన పిటిషన్‌ను సుప్రీంకోర్టు తిరస్కరించింది. ఈ కేసును విచారించిన ధర్మాసనంలో ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బి.ఆర్. గవాయ్‌తో పాటు జస్టిస్ వినోద్ చంద్రన్, జస్టిస్ ఎన్.వి. అంజరియా ఉన్నారు. విచారణ అనంతరం వారు పిటిషన్‌లో ప్రస్తావించిన కారణాలు సరిపోవని తేల్చారు. ఇళయరాజా పేరుతో బాణీలు వెలువడిన అనేక సినిమాల మ్యూజిక్ హక్కులపై గత కొన్ని సంవత్సరాలుగా వివాదాలు కొనసాగుతూనే ఉన్నాయి. తాజాగా ఆయన ఈ వివాదాన్ని తన సొంత రాష్ట్రమైన తమిళనాడులో పరిష్కరించుకోవాలని భావించి మద్రాస్ హైకోర్టుకు కేసును బదిలీ చేయాలంటూ కోరారు. అయితే, సుప్రీంకోర్టు మాత్రం ఈ అభ్యర్థనను అంగీకరించలేదు. దీంతో ఇళయరాజా అభిమానుల్లో ఈ నిర్ణయం నిరాశను కలిగించినప్పటికీ, ఆయన తుది న్యాయపోరాటం ఎలా మలుపుతీసుకుంటుందో చూడాల్సి ఉంది.



Printed, Published and Owned by **SHAIK FAREED,** and Printed at Sunday Printing Press, 3-4297, SARASWATHI COMPLEX, SVN COLONY, GUNTUR, ANDHRA PRADESH - 522006. and Published from 6-1-303, SIDDIPET, TELANGANA - 505528, Telangana State. Editor: **SHAIK FAREED. RNI NO : TGTEL/25/A0100** Email: netisakshinews@gmail.com. Phone No: **9119949944, 966605221**

# ఎనోన్పల్లి గ్రామంలో ఎఫ్ పి ఓ సభ్యత్వ పై అవగాహన సదస్సు



- **ధన్వాడ సింగల్ విండో చైర్మన్ వై, వెంకట్రామారెడ్డి**

**నేటిసాక్షి,నారాయణపేట,జులై 28 :** నారాయణపేట జిల్లాలోని ధన్వాడ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వరంలో సోమవారం ధన్వాడ మండల పరిధిలోని ఎంనోన్ పల్లి గ్రామంలో ని జిల్లా సహకార శాఖ ఆధ్వర్యంలో ధన్వాడ సింగల్ విండో చైర్మన్ వై. వెంకట్రామి రెడ్డి గారి అధ్యక్షతన ఎఫ్ పి ఓ సభ్యత్వ అవగాహణ సదస్సు కార్యక్రమము నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమములో కె. వెంకట్రాములు సెక్రెటరీ, అప్పంపల్లి గ్రామ పంచాయతీ కార్యదర్శి, గ్రామ రైతులు, సిబ్బంది పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమం నందు కొద్దీ మంది రైతులు సభ్యత్వ రుసుము రూ, 2000 /-చెల్లించడం జరిగింది. గ్రామ రైతులు హాజరయ్యారు. నేడు గున్ముకుల గ్రామంలో రైతు సదస్సు- ధన్వాడ సీఈఓ వెంకట్ రాములు ధన్వాడ మండల పరిధిలోని గున్ముకుల గ్రామంలో మంగళవారం నాడు ఎఫ్ పి ఓ సభ్యత్వం అవగాహనపై రైతు సదస్సు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వెంకట్ రాములు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా సింగల్ విండో చైర్మన్ వై వెంకట్రామిరెడ్డి హాజరవుతారని ఆయన వివరించారు. రైతులు తప్పనిసరిగా ఈ సదస్సు కార్యక్రమానికి హాజరు కావాలని ఆయన కోరారు.

# చంద్రగిరి పర్యాటక అభివృద్ధికి తోడ్పాటును అందించండి

- **పర్యాటక శాఖ మంత్రి లికందుల దుర్గేష్'కు దేవర మనోహర్ వినతి**

**నేటి సాక్షి తిరుపతి జిల్లా (బాదూరు బాల) :** చంద్రగిరి పకృతి వనరులకు పుట్టినిల్లు. అలాగే తలకోన, కళ్యాణి డ్యాం, శ్రీవారిమెట్టు, తిరుచానూరు, శ్రీనివాసమంగాపురం, రాయలచెరువు, శ్రీకృష్ణ దేవరాయల కాలం నాటి చారిత్రాత్మక కోట వంటి పర్యాటక ప్రాంతాలు పుష్కలంగా ఉన్నాయని చంద్రగిరి జనసేన పార్టీ ఇన్చార్జ్ దేవర మనోహర్ అన్నారు. ఈ సందర్భంగా తిరుపతి పర్యటనలో ఉన్న పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ ను కలిసి వినతిపత్రం అందజేశారు దేశవిదేశాల నుంచి లక్షల మంది భక్తులు తిరుమలలో వెలసిన ఉన్న శ్రీ వైకుంఠ నాథుని దివ్యదర్శనం కోసం వస్తుంటారు. తిరుపతికి ఆనుకుని ఉన్న చంద్రగిరి నియోజకవర్గంలో సరైన వసతులు లేక పర్యాటక ప్రాంతాల సందర్శన చేసుకోలేక భక్తులు వెనుదిరుగుతున్నారు. తిరుచానూరులోని శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయం దర్శించుకుని అక్కడి నుంచి రాయలచెరువు సందర్శించుకునే వెసులుబాటు కల్పించాలి. అక్కడి నుంచి శ్రీకృష్ణ దేవరాయల కాలం నాటి కోట, తలకోన, కళ్యాణి డ్యాం, శ్రీవారిమెట్టు, శ్రీనివాసమంగాపురంలోని శ్రీ కళ్యాణ వేంకటేశ్వరస్వామి స్వామి దర్శనం చేసుకుని తిరుగు ప్రయాణం చేయవచ్చు. మొత్తం టూర్ కు సంబంధించి ప్యాకేజీతో ట్రావెల్ ట్రిప్ లు ఏర్పాటు చేస్తే పర్యాటకంగా అభివృద్ధి చెందడమే కాకుండా యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తాయి. తలకోన ప్రాంతాన్ని పర్యాటకంగా అభివృద్ధి పై ప్రత్యేక దృష్టి సారిస్తే ప్రభుత్వానికి ఆర్థికంగా దోహదపడుతుంది.



రాయలచెరువు, కళ్యాణి డ్యాం లలో బోటింగ్ ఏర్పాటుతో కూడా పర్యాటకులను విశేషంగా ఆకట్టుకుంటాయని దేవర మనోహర్ పేర్కొన్నారు. పై అంశాలను దృష్టిలో ఉంచుకుని పర్యాటక అభివృద్ధికి తోడ్పాటును అందించాలని మంత్రి కందుల దుర్గేష్ ను కోరారు. సానుకూలంగా స్పందించిన మంత్రి పై అంశాలను పరిగణనలోకి తీసుకుని పర్యాటక అభివృద్ధికి సహకరిస్తానని ఆయన భరోసా ఇచ్చారు.

# కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

- **దేవరకద్ర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అంజిల్ రెడ్డి**

**నేటి సాక్షి, దేవరకద్ర జులై 28 :** వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పార్టీ ప్రతి కార్యకర్త పనిచేయాలని దేవరకద్ర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అంజిల్ రెడ్డి అన్నారు. దేవరకద్ర నియోజకవర్గ ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి ఆదేశాను సారం మండల పరిధిలోని హాజిలాపూర్ లో కాంగ్రెస్ పార్టీ దేవరకద్ర మండల సమన్వయ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో అంజిల్ రెడ్డి ప్రసంగించారు. పార్టీ పట్టిష్టతకు ప్రతి ఒక్కరు పాటుపడాలన్నారు. ఈ కార్యక్రమంలో దేవరకద్ర మండల సమన్వయ కమిటీ సభ్యులు హనుమంత్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, సురేందర్ రెడ్డి, చంద్రమౌళి, కుమ్మరి రాంబాబు, హుసేనప్ప, సత్యనారాయణ, జాఫర్, పూర్ణిత, జైపాల్ రెడ్డి, రాజశేఖర్, లతోపాటు గ్రామ పార్టీ అధ్యక్షుడు కన్నయ్య, ఉపాధ్యక్షుడు జగన్నాథ రెడ్డి, నాయకులు ప్రతాప్ రెడ్డి, జగన్మోహన్, బొజ్జన్న గౌడ్, నారాయణ గౌడ్, బలిజ



రాజేందర్, వేణు గోపాల్, వేణు గౌడ్, నర్సింలు, సాయిరాం, ఆంజనేయులు, హనుమన్న, కృష్ణ, సత్యన్న, మల్లప్ప, తిరుపతి, ఫకీరన్న గౌడ్, దిలీప్, అంజి, కరుణాకర్ గౌడ్, కరుణాకర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పాఠశాల విద్యాశాఖలో కీలక పోస్టులు భర్తీ చేయాలి

**టి.ఆర్. టి. ఎఫ్ రాష్ట్ర కన్వీనర్ ముక్కెర శేఖర్**

**నేటిసాక్షి, రాయికల్ :** ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడి దాదాపు 11 ఏళ్లు గడుస్తున్నప్పటికీ పాఠశాల విద్యాశాఖలోని కీలక పోస్టులైన మండల విద్యాధికారులు, ఉపవిద్యాధికారులు, జిల్లా విద్యాధికారులు, డైట్ లెక్చరర్స్, బి.ఎడ్ కాలేజీ లెక్చరర్స్, ఐఏఎస్ఇ, ఎస్సీఈఆర్టీ ప్రొఫెసర్ తదితర కీలక పోస్టులు భర్తీ చేయకపోవడంతో విద్యాశాఖలో ఇబ్బందులు తలేత్తుతున్నాయని -టి. ఆర్. టి. ఎఫ్ రాష్ట్ర కన్వీనర్ ముక్కెర శేఖర్ తెలిపారు. ఈ కీలక పోస్టులను తక్షణం భర్తీ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు రాయికల్లో సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఉపాధ్యాయ శిక్షణ సంస్థలైన డైట్ కాలేజీలు, బి.ఎడ్ కాలేజీలు, ఐఏఎస్,ఈఎస్సీఈఆర్టీ లలో దాదాపుగా 90 శాతం రెగ్యులర్ లెక్చరర్ , ప్రొఫెసర్ పోస్టులు గత 15 ఏళ్లుగా ఖాళీగా ఉండి, చాత్రోపాధ్యాయులకు, ఇన్ సర్వీస్ టీచర్లకు నాణ్యమైన శిక్షణ అందడం లేదన్నారు. ఇట్టి శిక్షణా సంస్థలలో కాంట్రాక్టు పద్ధతి, డిప్యూటేషన్ పద్ధతిన సిబ్బందిని నియమించడంతో విద్యా ప్రమాణాలు కుంటు పడుతున్నాయని వాపోయారు. పర్యవేక్ష ణాధికారులైన మండల విద్యాధికారులు, ఉప విద్యాధికారులు, జిల్లా విద్యాధికారుల పోస్టులు చాలావరకు ఇన్చార్జులు, అదనపు బాధ్యతలు కలిగిన వారు ఉండడం వల్ల పర్యవేక్షణ సంపూర్ణంగా జరగక విద్యావ్యవస్థ గాడి తప్పుతున్నదన్నారు. విద్యాశాఖలో పై పోస్టులను 70శాతం అర్హత కలిగిన స్కూల్ అసిస్టెంట్లు, గెజిటెడ్ ప్రధానోపాధ్యాయు లకు ప్రమోషన్లు కల్పించి 30శాతం రిక్రూట్మెంట్ ద్వారా భర్తీ చేయాల్సి ఉన్నదని తెలిపారు. విద్యా శాఖలో వేల మంది ఉపాధ్యాయులు ఎం.ఎడ్ , పిహెచ్డి, స్లెట్, నెట్ పరీక్షలు ఉత్తీర్ణులై ప్రమోషన్ల కోసం ఎదురుచూస్తున్న ఈ విషయమై గత ప్రభుత్వం చొరవ చూపలేదన్నారు. ఏకీకృత సర్వీసు రూల్స్ ఏర్పాటు చేయలేదని, కనీసం విద్యాశాఖ పై ఉన్నతాధికారులతో యూనియన్ నాయకులతో సమీక్ష సమావేశాలు కూడా నిర్వహించలేదని తెలిపారు. ప్రస్తుత ప్రభుత్వం పాఠశాలలో అమ్మ ఆదర్శ కమిటీల ద్వారా మౌలిక వసతులు ఏర్పాటు చేయడం, ఐఎఫ్బి ప్యానల్స్ ఏర్పాటు, ఇంటర్నెట్ సౌకర్యం ఏర్పాటు ద్వారా కార్పొరేట్ పాఠశాలకు దీటుగా మౌలిక వసతులు ఏర్పాటు చేయుచున్నదని తెలిపారు. ఈ కొద్ది కాలంలోనే ఉపాధ్యాయుల, గెజిటెడ్ హెడ్మాస్టర్ ల ప్రమోషన్ల ద్వారా ఖాళీలు భర్తీ చేసి విద్యావ్యవస్థ పై తనదైన ముద్ర వేసిందని చెప్పారు. సిఎం రేవంత్రెడ్డి విద్యా కమిషన్ ఏర్పాటు



చేయడం విద్యాశాఖ పై పలుమార్లు సమీక్ష సమావేశాలు నిర్వహించడం ద్వారా విద్యావ్యవస్థ ప్రక్షాళనకు పూనుకున్నారని వివరించారు.. ఈ తరుణంలో ఉపాధ్యాయుల ఏకీకృత సర్వీస్ నిబంధనలు ఏర్పాటు చేసి విద్యాశాఖ కీలక పోస్టులను భర్తీ చేసి బడుగు బలహీన వర్గాల పిల్లలందరికీ విద్యా ఫలాలు సంపూర్ణంగా అందేలా చూడాలని ప్రభుత్వాన్ని కోరుతున్నట్లు తెలిపారు.

# కారు,మోటర్ సైకిల్ ఢీ ఒకరు మృతి



**నేటి సాక్షి,నారాయణపేట, జులై 28 :** నారాయణపేట జిల్లాలోని మరికల్ మండల పరిధిలోని తీలేరు స్టేజి సమీపంలో సోమవారం 8 గంటల ప్రాంతంలో కారు మోటార్ సైకిల్ ఢీకున్న ప్రమాదంలో ధన్వాడ మండల కేంద్రానికి చెందిన కావలి భాస్కర్ (45) అనే వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందడం జరిగిందని ఆయన వివరించారు. హైదరాబాదు నుండి రాయచూర్ కి వెళ్తున్న కారు మోటార్ సైకిల్ దిక్కున ప్రమాదంలో కారు బోల్తా పడింది. ప్రయాణిస్తున్న హైదరాబాద్ కు చెందిన నలుగురికి స్వల్ప గాయాలు అయ్యాయని ఆయన వివరించారు. మృతి చెందిన భాస్కర్ కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడం జరిగిందన్నారు. ఆసుపత్రికి తరలించడం జరిగిందని ఎస్ఐ వివరించారు.

# పులివర్తి లక్ష్మీ భారతికి నివాళులు

**ఎమ్మెల్యే పులివర్తి నానిని పరామర్శించిన మంత్రి నిమ్మల రామానాయుడు.**



**నేటి సాక్షి తిరుపతి జిల్లా (బాదూరు బాల) :** పాకాల చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని మాతృమూర్తి, దివంగత పులివర్తి లక్ష్మీ భారతికి నివాళులర్పించేందుకు పాకాల మండలం, అదేనపల్లి పంచాయతీ పరిధిలోని పులివర్తివారిపల్లి గ్రామానికి చేరుకున్న జలవనరుల అభివృద్ధి శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు పులివర్తి లక్ష్మీ భారతి చిత్రపటానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించి నివాళులు అర్పించారు అనంతరం పులివర్తి నాని సతీమణి పులివర్తి సుధా రెడ్డి, కుమారుడు పులివర్తి వినీల్ సాయి లను, కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యంగా ఉండాలని మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు అదేవిధంగా ఎమ్మెల్యే మంత్రికి తన నియోజకవర్గంలోని నాయకులను, కార్యకర్తలను, బంధుమిత్రులను పేరు పేరునా పరిచయం చేసారు

# మనీ ప్లాంట్...15 అడుగులు

**మొక్కను పెంచుతున్న భారతీ- మాదన్న దంపతులు**



**నేటి సాక్షి, దేవరకద్ర జులై 28 :** మనీ ప్లాంట్ ఇండ్లలో చాలామంది పెంచుతుంటారు. అవి తొట్లలో పెరిగి గోడలకు కట్టిన తాళ్ళకు పెనవేసుకొని తీగలా పెరుగుతుంది మారుతుంది.వీటి ఆకులు కూడా తమలపాకుల సైజులో ఉంటాయి. కానీ ఇక్కడ ఏకంగా మనీ ప్లాంట్ 15 అడుగులకు పెరిగింది. దీని ఆకులు ఒక్కొక్కటి అరటి ఆకుల సైజులో ఉన్నాయి. ఈ విచిత్రం ఎక్కడ అంటారా. జోగులాంబ గద్వాల జిల్లా మానవపాడు మండల కేంద్రంలో ఉంది. మండల కేంద్రానికి చెందిన భారతి- మాదన్న దంపతులు మొక్కలను పెంచాలంటే వాళ్లకు చాలా ఇష్టం. అందులో భాగంగానే గత మూడేళ్ల క్రితం ఓ మనీ ప్లాంట్ ను తీసుకొచ్చి తమ పెరట్లో నాటారు. ఈ మొక్క కాస్త ఏకంగా పెరుగుతూనే ఉంది. ప్రస్తుతం ఈ మొక్క 15 అడుగులకు వరకు పెరిగింది. వీటి ఆకులు ఒక్కొక్కటి అరటి ఆకులు సైజులో ఉన్నాయి.దీంతో ఈ మొక్కను చూడడానికి చాలామంది ఆసక్తి కనబరుస్తున్నారు. ఓ మనీ ప్లాంట్ ఇంత పెద్ద మొత్తంలో పెరగడం చూడటం ఇదే మొదటి సారని స్థానికులు అంటున్నారు. అలాగే వీరు పెంచుతున్న మొక్కల్లో బ్రహ్మ కమలం కూడా పుష్పాలు పోయడం ప్రారంభించింది.

# నూతన రేషన్ కార్డుల పంపిణీ



**నేటి సాక్షి చిలుకూరు:** సూర్యాపేట జిల్లా చిలుకూరు మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర గార్డెన్స్ లో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అందజేస్తున్న కొత్త రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కోదాడ ఆర్డీఓ సూర్యనారాయణ హాజరై లబ్ధిదారులకు రేషన్ కార్డులను పంపిణీ చేశారు.కొత్తగా రేషన్ కార్డులు మంజూరైన లబ్ధిదారులు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సంక్షేమ పథకాలకు అర్హులవుతారని కొత్త రేషన్ కార్డుల సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో తహశీల్దార్ ధ్రువ కుమార్, ఎంపీడీవో గిరిబాబు.ఆర్ ఐ శ్వేత, సీతయ్య. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కీత వెంకటేశ్వర్లు. ప్రధాన కార్యదర్శి హనుమంతరావు. సింగిల్ విండో చైర్మన్ రవీందర్ రెడ్డి, నాయకులు. షేక్ సొందు. బాబు. వెంకటయ్య. రెవిన్యూ సిబ్బంది,వివిధ గ్రామాల రేషన్ డీలర్లు తదితరులు పాల్గొన్నారు.

# పనుల నాణ్యత లోపం

### విచారణ జరిపించాలని జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు

**నేటిసాక్షి, రాయికల్ :** రాయికల్ పట్టణంలో రూ. 82లక్షల టీయుఎఫ్ఐడియుసి నిధులతో చేపట్టిన సిసిరోడ్లు, మురికికాల్వల నిర్మాణ పనుల్లో నాణ్యత లోపించిందని, కాంట్రాక్టర్ ఇష్టారీతిన పనులు చేపట్టాడని పూర్తి విచారణ జరిపి తగు చర్యలు తీసుకోవాలని మాజీ కౌన్సిలర్ తురగ శ్రీధర్‌రెడ్డి సోమవారం జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు చేసారు. ఈ సందర్భంగా రాయికల్ లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ పనులను ప్రతిపాదించిన చోట కాకుండా వేరే చోట నిర్మించారని తెలిపారు. సిసిరోడ్లు, మురికికాల్వలు ప్రాజెక్ట్ డిజైన్ , అనుమతులకు విరుద్ధంగా ఇష్టారీతిన చేపట్టారని పలు చోట్ల రోడ్డు క్రాస్ చేసి (కల్వర్టులపై) చేపట్టిన మురికికాల్వలపై పైకప్పు నిర్మించకుండా వదిలేయడంతో ఇబ్బందులు తలేత్తుతున్నాయని వాపోయారు. పూర్తి విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్ను కోరినట్లు వివరించారు.

# భాస్కర్ నాయుడు కర్మ క్రియల్లో టిడిపి జిల్లా అధ్యక్షులు



**నేటి సాక్షి తిరుపతి జిల్లా (బాదూరు బాల) వెదురుకుప్పం:** గంగాధర్ నెల్లూరు నియోజకవర్గం వెదురుకుప్పం మండలం గొడుగుచింత మాజీ సర్పంచ్ టిడిపి మండల మాజీ ఉపాధ్యక్షులు పైడి. భాస్కర్ నాయుడు కర్మ క్రియల్లో ఆయన చిత్రపటానికి శ్రద్ధాంజలి ఘటించి నివాళులర్పించిన టిడిపి జిల్లా అధ్యక్షులు సి. ఆర్. రాజన్, అనంతరం భాస్కర్ నాయుడు కుమారుడు కిరణ్ తో కాసేపు మాట్లాడి మనోధైర్యాన్ని నింపారు ఈ కార్యక్రమంలో వెదురుకుప్పం టిడిపి మాజీ మండల అధ్యక్షులు స్థానిక మాజీ ఎంపీటీసీ మోహన్ మురళి, రాష్ట్ర సంస్కృతిక విభాగ ప్రధాన కార్యదర్శి మునిచంద్రారెడ్డి, నియోజకవర్గ టిఎన్టిసి అధ్యక్షులు గాలి. బాబునాయుడు, బోమ్మయ్యపల్లి గ్రామకమిటీ అధ్యక్షుడు వెంకటాద్రి నాయుడు,మండల క్రిస్టియన్ సెల్ అధ్యక్షుడు చౌక్కా. మహేష్, వెంకటాద్రి నాయుడు మనోహర్ నాయుడు,చెనుగారిపల్లి మనోహర్ నాయుడు,వర్మ, మధు, సునీల్, నవిన్ నాయుడు, మోహన్, దాము,వెంకటేష్ నాయుడు దతితరులు పాల్గొన్నారు

# పల్లె గడ్డ గ్రామంలో 50 మందికి చేరిన నోటీసులు

### మా గోడును పట్టించుకోని పాలకులు



**నేటి సాక్షి, నారాయణపేట, జులై 28 :** నారాయణపేట జిల్లాలోని మరికల్ మండల పరిధిలోని పల్లెగడ్డ గ్రామంలో ఎండోమెంట్ ద్వారా నేటికీ 50 మంది దాకా నోటీసులో అందినట్లు గ్రామానికి చెందిన పల్లె గడ్డ లక్ష్మయ్య తెలిపారు. సోమవారం మరికల్లో స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ పల్లె గడ్డ గ్రామంలోని సర్వే నంబర్ 270/271 లో గల భూములలో స్థలాలు ఖాళీ చేయాలంటూ నోటీసులు హైదరాబాద్, నారాయణపేట కోర్టుల ద్వారా వచ్చాయని ఆయన వివరించారు. గ్రామస్తులు ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకుంటున్నారని ఆయన వివరించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం చేసుకుంటున్నా వారికి కూడా నోటీసులు ఇచ్చారని ఆయన వివరించారు. నోటీసులు తీసుకున్న ప్రజలు ఇబ్బందులకు అయోమయంలో గురవుతున్నారని ఆయన వివరించారు. గత ప్రభుత్వ పాలనలో పాలకులకు నాయకులకు వివరించిన ఎవరు పట్టించుకో లేదన్నారు. నియోజకవర్గ ఎమ్మెల్యే చిట్టెం పర్నిక రెడ్డి గారు పల్లె గడ్డ గ్రామస్తుల ఇబ్బందులను గమనించి ప్రస్తుత ప్రభుత్వ పాలకులు స్పందించి పల్లెగడ్డ గ్రామస్తులకు న్యాయం చేయాలని ఆయన కోరారు.

# బాధితులను పరామర్శించిన నారాయణ పేట్ ఎమ్మెల్యే



**నేటి సాక్షి,నారాయణపేట, జూలై 28:** నారాయణపేట జిల్లాలోని కోయిలకొండ మండలం కోతలబాద్ గ్రామస్థులు మహబూబ్ నగర్ లో ప్రభుత్వ ఆసుపత్రిలో చిరుత దాడిలో గాయపడిన బాధితులను పరామర్శించిన నారాయణ పేట్ ఎమ్మెల్యే చిట్టెం పర్ణిక రెడ్డి బాధితులను సోమవారం పరామర్శించారు.. గాయపడిన వారికి మెరుగైన

# ఆటస్థలం ఏర్పాటు కొరకు వారు ఓ వినతి

- **కలెక్టర్ కు వినతి పత్రం అందజేసిన అజ్జకొల్లు గ్రామ యువకులు**



**నేటి సాక్షి, దేవరకద్ర జులై 28 :** వనపర్తి జిల్లా మదనాపురం మండలం అజ్జకొల్లు గ్రామానికి చెందిన యువకులు సోమవారం జిల్లా కలెక్టర్ కు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కలెక్టర్ కు గ్రామంలో ఆటస్థలం ఏర్పాటు కొరకు వారు ఓ వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా గ్రామ యువకులు మాట్లాడుతూ గ్రామంలో ఎంతో మంది విద్యావంతులు, మేధావులు, నాయకులు ఉన్న అజ్జకోలులో ఆటస్థలం ఏర్పాటు విషయంలో నిర్లక్ష్యం చేశారన్నారు. దాదాపు 1500 వందల సంఖ్యలో వయోజన ఓటు హక్కు కలిగి ఉన్న యువకుల ఓట్లతో కొన్ని పర్యాయాలుగా అధికారంలో ఉన్నతమైన పదవులు పొందిన కూడా గ్రామ యువతీ, యువకుల ఎన్నో ఏళ్ళ చిరకాల కోరిక అయిన ఆటస్థలం కోరిక ఒక కలగానే మిగిలిందన్నారు. క్రీడా స్థలం ఏర్పాటు చేయడంలో నిర్లక్ష్యం చేశారని వారు ఆవేదన వ్యక్తపరిచారు. క్రీడలు కేవలం శారీరక ఆరోగ్యానికి మాత్రమే కాకుండా మానసిక ఉల్లాసానికి దోహద పడతాయన్నారు. కావున రాష్ట్రంలో వివిధ స్పోర్ట్స్ విభాగాల్లో రాణించిన ఎందరో గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చిన మట్టిలో మాణిక్యాలు కేవలం రాష్ట్రస్థాయిలోనే కాకుండా యావత్ ప్రపంచంలో కిరీటాలు పొంది చాంపియన్ లు గా నిలిచిన వారినెందరినో ఇదివరకే మనమంతా చూశామన్నారు. అలాగే అజ్జకోలులో కూడా ఎంతో మంది యువతీ, యువకులు క్రీడల్లో మక్కువ చూపుతున్నా, సరైన క్రీడా ప్రాంగణం లేకపోవడం వల్ల తమ ప్రతిభను కనభరిచే అవకాశాలు కోల్పోతూ ఛాంపియన్ లు కావాల్సిన యువకులు చెడు వ్యసనాలకు పాల్పడుతున్న పరిస్థితులు నెలకొన్నాయన్నారు. క్రీడా స్థలం ఏర్పాటుతో గ్రామ యువతీ, యువకులు చెడు వ్యసనాలకు పాల్పడకుండా, ఆటలపట్ల మొగ్గు చూపుతూ తమ శారీరక దారుఢ్యాన్ని పెంపొందించుకునే అవకాశం ఉంటుందని కోరుకుంటూ తక్షణమే చర్యలు తీసుకోని అజ్జకోలులో క్రీడాస్థలం ఏర్పాటు చేయాలని కలెక్టర్ కు వారు విన్నవించారు. ఈ కార్యక్రమంలో గ్రామ యువకులు రుద్రాచారి, వాకిటి రమేష్, గుండ్రాతి అశోక్ గౌడ్, పి. అశోక్, కావలి అశోక్ కుమార్, హరీష్, హరీష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల పంపిణీ

- **మహబూబ్ నగర్ జిల్లా డిసిసి అధ్యక్షుడు, దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి**




**నేటి సాక్షి, దేవరకద్ర జులై 28 :** రాష్ట్రవ్యాప్తంగా బ్రహ్మాండంగా రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల పంపిణీ కార్యక్రమాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం యుద్ధ ప్రాతపదిక మీద చేపట్టిందని మహబూబ్ నగర్ జిల్లా డిసిసి అధ్యక్షుడు, దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి అన్నారు. హైదరాబాద్ లోని గాంధీభవన్ లో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో దేవరకద్ర ఎమ్మెల్యే మధు-సూదన్ రెడ్డి మాట్లాడారు. ఒక్క దేవరకద్ర నియోజకవర్గం లో మొదటి విడతగా 3625 ఇండ్లను మంజూరు చేశామన్నారు. 2100 ఇండ్ల బేస్మెంట్లు పూర్తి అయినాయన్నారు. లబ్ధిదారులు సంతోషంగా ఇండ్లు కట్టుకుంటున్నారన్నారు. గత పదేళ్ల పాలనలో ప్రజలకు బిఆర్ఎస్ ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదని ఎమ్మెల్యే మధు-సూదన్ రెడ్డి ఆరోపించారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం లో కొత్తగా 5 లక్షల ,60,000 వేల కొత్త రేషన్ కార్డులు ఇస్తుందన్నారు. 26 లక్షల మంది పేర్లను కొత్తగా రేషన్ కార్డులలో చేర్చడంతో పాటు దేశంలో ఎక్కడ లేని విధంగా రేషన్ పై సన్న బియ్యం ఇస్తున్నామన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదిస్తారని ఆయన ఆశాభావం వ్యక్తపరిచారు. స్థానిక ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ నామరూపాలు లేకుండా పోతుందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి వస్తున్న ఆదరణను చూసి తట్టుకోలేక మతిభ్రమించి కేటీఆర్ ప్రవర్తిస్తున్నారన్నారు. గత నిరంకుశ ప్రభుత్వాన్ని పడగొట్టి, ప్రజాపాలనా తీసుకొచ్చిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిది అన్నారు. రేవంత్ రెడ్డి పేరు ఎత్తనిదే పూటగడవదన్నట్టు బూతులు, అబద్ధాలతో బావ, బామ్మర్దులు రెచ్చిపోతున్నారని విమర్శించారు. అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో మీ పార్టీ పరిస్థితి ఏంటో చూసుకోవాలని ఆయన సవాల్ విసిరారు. గతంలో ఐఏఎస్ అధికారులను మీ కాళ్ళ దగ్గర కూర్చొపెట్టుకుని నిరంకుశంగా పాలించిన ప్రభుత్వం మీదని ఆయన ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి ఎద్దేవా చేశారు. ప్రజాపాలనలో అధికారులను గౌరవిస్తూ, వారి సలహాలు, సూచనలు తీసుకుంటూ ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. గురుకులాల్లో ఏమీ జరగనప్పటికీ కావాలనే ప్రభుత్వంపై బురదజల్లే ఉద్దేశంతో హరీష్ రావు నాగర్ కర్నూల్ కు పోయి డ్రామాలు ఆడుతున్నారని విమర్శించారు.

# నల్లపోచమ్మ నూతన ఆలయానికి ముఖద్వారా ఏర్పాటు

### కార్పొరేటర్ బన్నాల



**నేటి సాక్షి ఉప్పల్ జులై 28 :** చిల్కానగర్ డివిజన్ లో బీరప్ప గడ్డలో నీ బొమ్మల బస్తిలో శ్రీ శ్రీ శ్రీ నల్ల పోచమ్మ ఆలయ పునర్నిర్మాణ కార్యక్రమంలో ముఖ ద్వారం ఏర్పాటు కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మాజీ సభ్యురాలు బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ . అనంతరం కార్పొరేటర్ గీతా ప్రవీణ్ మాట్లాడుతూ జిహెచ్ఎంసి ఎలక్షన్లో భాగంగా ఇచ్చిన హామీని నెరవేర్చుటకై అమ్మవారి ఆశీస్సులతో బొమ్మల బస్తీలోని శ్రీ శ్రీశ్రీ నల్ల పోచమ్మ ఆలయాన్ని పునర్నిర్మాణం చేయుట మహాభాగ్యం కలిగినందుకు ఎంతో అదృష్టంగా భావిస్తూ ఈ పునర్నిర్మాణ కార్యక్రమంలో భాగంగా ముఖద్వారాన్ని పవిత్రమైన ముహూర్తంలో పూజా కార్యక్రమాలతో ఏర్పాటు చేయడం జరిగిందని కొని ఆడారు. శ్రీశ్రీశ్రీ నల్లపోచమాలయాన్ని నిర్ణీత సమయంలో పూర్తి చేస్తానని బస్తి వాసులకు ఎలక్షన్లో ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటానని,అమ్మవారి ఆశీస్సులు బస్తీ వాసులందరూ పొందే విధంగా ఆలయ నిర్మాణం తొందరగా పూర్తి చేస్తానని కొనియాడారు. ఆగస్టు మాసంలో ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ తో నూతన ఆలయా విగ్రహ ప్రతిష్ట ప్రారంభోత్సవం కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, ఉప్పల్ పుర ప్రముఖులు నిదానకవి శ్రీరాములు, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కోకొండ జగన్, బింగి శ్రీనివాస్, బాలు, మార్క శీను గణేష్, బస్తీ వాసులు బొమ్మల జంగయ్య, సురేష్, అర్చకులు కన్నయ్య పంతులు బస్తి వాసులు పాల్గొన్నారు.

# శివుడి సేవలో వ్యాపారవేత్త స్వరూప శ్రీరాములు

- **శ్రీ బ్రహ్మసూత్ర మరకత శివుడి సేవలో వ్యాపారవేత్త స్వరూప శ్రీరాములు గౌడ్ ప్రత్యేక పూజలు**



**నేటి సాక్షి , శంకర్‌పల్లి(ఎం సుధాకర్):** మండల పరిధిలోని చందిప్ప గ్రామ శివారులో గల 11వ శతాబ్దానికి చెందిన మహిమగల శ్రీ బ్రహ్మసూత్ర మరకత శివాలయంలో శ్రావణమాసం మొదటి సోమవారం సందర్భంగా శంకర్‌పల్లి పట్టణానికి చెందిన ప్రముఖ వ్యాపారస్తుడు స్వరూప శ్రీరాములు గౌడ్ దంపతులు స్వామి వారికి ప్రత్యేక పూజలు, అభిషేకం నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు వారికి తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం ఆలయ చైర్మన్ గోపాల్ రెడ్డి వ్యాపారవేత్తకు స్వామివారి శేష వస్త్రంతో సత్కరించి, స్వామివారి చిత్రపటాన్ని బహుకరించారు. స్వామివారి దర్శనానికి సుమారు గంట సమయం పట్టింది. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ నిర్వాహకులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. చుట్టుపక్కల గ్రామాల నుండే కాకుండా పట్టణాల నుంచి, జిల్లాల నుండి, రాష్ట్రాల నుండి భక్తులు స్వామివారిని దర్శించుకుని తరించిపోయారు. అనంతరం వ్యాపారవేత్త స్వరూప శ్రీరాములు గౌడ్, అరవింద్ రెడ్డి, లంగర్ హౌస్ కు చెందిన నర్సింలు, గండిపేట్ కు చెందిన శ్రీధర్ యాదవ్ లు భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఆలయ గౌరవ అధ్యక్షుడు సదానందం గౌడ్, అన్నదాన కమిటీ చైర్మన్ దర్శన్ గౌడ్, కమిటీ సభ్యులు, సాయిశివ, ప్రమోద్, వీరేశం, రుక్మిణి జగదీశ్వర్ గౌడ్, సావిత్రి సత్యనారాయణ గౌడ్, ఆశా దేవి పాల్గొన్నారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
మంగళవారం
29 జూలై 2025


# చెరువు అలుగు పునర్నిర్మాణం చేపట్టాలి

- గ్రామాలలో ఉన్న చెరువు అలుగు పనులు పునర్నిర్మాణం వెంబడే చేపట్టాలి



**నేటి సాక్షి,నారాయణపేట, జులై 28:** నారాయణపేట జిల్లా కేంద్రంలో కలెక్టర్ ఆఫీసులో ఏవో సుధారాణి , ఇరిగేష ఏఈ గారికి మల్లెలోని చెరువు అలుగు పునర్నిర్మానం పనులు వెంటనే చేపట్టాలని వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బి యాదగిరి మాట్లాడుతూ గతంలో అధిక వర్షాలు కుర్చడం వలన ఇరిగేషన్ రెవెన్యూ అధికారుల ఆదేశాల మేరకు అలుగును తొలగించడం జరిగింది. ఈ అలుగు తొలగించడంతో చెరువు లోని నీరు మొత్తం కూడా బయటికి పోవడం జరిగింది ఈ అలుగు పనులు చేపట్టకపోవడంతో ఇప్పుడు కురుస్తున్న వర్షాలకు నీరు చెరువులోకి వెళ్లి బయటకు పోవడం జరుగుతుంది కాబట్టి వెంటనే ఈ అలుగు పనులు చేపట్టాలని ఆయకట్టు దారులు రైతులు కోరుతున్నారు.గతంలో కూడా ఈ విషయంపై జిల్లా కలెక్టర్ గారిని కలవడం జరిగింది. ఈ పనులు వెంబడిచే పడతామని హామీ కూడా ఇవ్వడం జరిగింది ఇప్పటివరకు పనులు చేపట్టలేదు ఈ పనులు వెంటనే చేపట్టాలని ఇరిగేషన్ అధికారులకు కూడా విన్నవించిన పెడచెవిన పెడుతున్నారు ఈ పనులు చేపట్టనియెడల మా సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో టి యు సి ఐ జిల్లా ఉపాధ్యక్షులు బి నరసింహ, ఏఐపీకేఎంఎస్ జిల్లా ఉపాధ్యక్షులు వెంకట్ రాములు, ఏఐయుకేఎస్ జిల్లా సహాయ కార్యదర్శి ఏ రాములు, ఆయకట్టుదారులు దస్తప్ప, రఘు, గుండెగరి లక్ష్మయ్య, వెంకటేష్, నర్సిములు, రాములు, బాలు, జెట్టి అంజి, మార్కండీ, ఎం శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కు 45 వినతులు

## కమిషనర్ ఎన్.మౌర్య



**నేటి సాక్షి తిరుపతి జిల్లా (బాదూరు బాల) :** తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన డయల్ యువర్ కమిషనర్, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు 45 వినతులు వచ్చాయని కమిషనర్ మౌర్య తెలిపారు. సోమవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో డయల్ యువర్ కమిషనర్, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. ఫోన్ ద్వారా 21 మంది తమ సమస్యలు తెలుపగా, 24 మంది నేరుగా వచ్చి వినతులు సమర్పించారు. వార్డుల్లో సమస్యలు పరిష్కరించాలని డిప్యూటీ మేయర్ ముద్ర నారాయణ కోరారు. నగరపాలక సంస్థ రోడ్లలో వాహనాల పార్కింగ్ అరికట్టాలని, గ్రీన్ పార్క్ అపార్ట్మెంట్ వద్ద వ్యర్థాలు తొలగించాలని కార్పొరేటర్ ఎస్.కె.బాబు కోరారు. సమస్యలను దృష్టికి తెచ్చిన వెంటనే పరిష్కరించేందుకు సి.పి.ఎం. నాయకులు కమిషనర్ ను అభినందించారు. భవానీ నగర్ లోని మురుగడు సందు ఆక్రమించి నిర్మాణం చేస్తున్నారు పరిశీలించాలని, ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో ఉన్న పెద్ద గుంత పూడ్చాలని, చెట్ల కొమ్మలు నరికిన వెంటనే తొలగించాలని, భూగర్భ డ్రైనేజీ కాలువలు ఓవర్ ఫ్లో అరికట్టాలని, మసీదు వీధిలోని చెత్త కుప్పలు తొలగించాలని, లీలా మహల్ నుండి కరకంబాడి మార్గంలో వీధి దీపాలు వెలిగించాలని, గంగమ్మ గుడి మార్గంలో కాలువలు ఏర్పాటు చేయాలని, గిరిపురం.నందు వేసిన బోర్ కు మోటార్ బిగించాలని, బైరాగిపట్టెడ లో సెట్ బ్యాక్ లేకుండా జరుగుతున్న నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని, వెంకట రెడ్డి కాలనిలో పగిలిన పైప్ లిన మరమ్మత్తులు చేయించాలని కోరారు. ఆయా సమస్యలను విభాగాల వారికి పంపి వెంటనే పరిష్కరించాలని ఆదేశించామని కమిషనర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి, డిప్యూటీ కమిషనర్ అమరయ్య, సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్లు తులసి కుమార్, గోమతి, రెవెన్యూ అధికారులు సేతుమాధవ్, రవి, డీసీపీ ఖాన్, వెటర్నరీ ఆఫీసర్ డాక్టర్ నాగేంద్ర, హార్టికల్చర్ ఆఫీసర్ హరికృష్ణ, ఫైర్ ఆఫీసర్ శ్రీనివాసులు, డి.ఈ.లు, ఏసిపి లు, శానిటరీ సూపర్ వైజర్లు, తదితరులు ఉన్నారు.

# పాఠశాల సముదాయ సమావేశం సమీక్ష

- పాఠశాల సముదాయ సమావేశం ను సమీక్షించిన జిల్లా సెక్టోరియల్ అధికారి



**నేటి సాక్షి, కోరుట్ల టౌన్ (గణేష్ గొల్లపల్లి) :** కోరుట్ల పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల పాఠశాలలో జరిగుతున్న పాఠశాల మండల స్థాయి స్కూల్ కాంప్లెక్స్ సమావేశంను సోమవారం జిల్లా సెక్టోరియల్ అధికారి కొక్కుల రాజేశ్ సమీక్షించారు.ఈ కార్యక్రమంలో సెక్టోరియల్ అధికారి మాట్లాడుతూ పాఠశాల పరిసరాలు శుభ్రంగా ఉండాలని, మాధ్యహ్న భోజన రుచికరంగా, మెనూ ప్రకారం ఉండాలన్నారు. ప్రతి పాఠశాలలో టైంటేబుల్ లో లైబ్రరీ పిరియడ్ ను కేటాయించాలని,ప్రతి విద్యార్థి లైబ్రరీలో ని పుస్తకాలపై అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. FLN బేస్లైన్ పరీక్ష ఫలితాలపై ప్రతి పాఠశాలలో జరిగిన విద్యార్థుల ప్రగతిపై సమీక్షించారు. విద్య ప్రవేశ్ లో భాగంగా 1వ తరగతిలోని విద్యార్థుల పాఠశాల వారి సామర్థ్యాలను గూర్చి చర్చించినారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి గంగుల నరేశం, పాఠశాల ప్రధానోపాధ్యాయులు సి.హెచ్ కృష్ణ మోహన్ రావు, రిసోర్స్ పర్సన్ అందె శివప్రసాద్, గంగుల రణధీర్, అంకం దామోదర్, సి.ఆర్.పి పి.గంగాధర్ రావు,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఉప్పల్ డిగ్రీ కళాశాలను సందర్శించిన చెక్ బృందం

## పలు సూచనలు, సలహాలు ఇచ్చిన సభ్యులు



**నేటి సాక్షి ఉప్పల్ జులై 28 :** ఉప్పల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలను ఓయూ చెక్ (నాణ్యతా ప్రమాణాల మెరుగుదల) బృందం పరిశీలించింది. ఉస్మానియా విశ్వవిద్యాలయం చెక్ ప్రాజెక్టులో భాగంగా కొలాబరేషన్ విత్ క్రిస్ప్ పైలెట్ ప్రాజెక్టు కింద మూడు రాష్ట్రాలను ఎంపిక చేశారు. ఓయూ పరిధిలోని 22 కళాశాలలను ఎంపిక చేయగా.. ఇందులో ఉప్పల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఒకటి. సీఆర్ఎస్పీ ప్రతినిధి ఆచార్య కొండపల్లి రమాదేవి, సలహాదారులు ఆచార్య ఎస్వీ సత్యనారాయణల బృందం కళాశాలను సందర్శించింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. డిగ్రీ కళాశాలల విద్యా, నాణ్యతా ప్రమాణాలను మెరుగుపర్చేందుకు న్యాక్ అక్రిడిటేషన్ మార్పులు తీసుకొచ్చిందన్నారు. న్యాక్ ప్రమాణాల మేరకు వనరులను ఏ విధంగా మలుచుకోవచ్చో వివరించారు. ఉప్పల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నైపుణ్య శిక్షణ తరగతులు, సర్టిఫికెట్ కోర్సుల నిర్వహణ, డిజిటల్ లైబ్రరీ వినియోగం, బోధనలో ఐసీటీ వనరుల వినియోగం, ఉత్తమ అభ్యాసాలు, జాతీయ సదస్సు నిర్వహణ, సామాజిక బాధ్యత కలిగిన ఎన్ఎస్ఎస్ కార్యక్రమాలను, స్వయం కోర్సుల నిర్వహణా విధానాల పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. కళాశాలలో నిర్వహించిన కార్యక్రమాల పత్రాల సమగ్ర నివేదికతో న్యాక్ గుర్తింపు సులువుగా సాధించవచ్చని సూచించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డా.కె.విజయ్ కుమార్ కళాశాలలో జరిగిన గత నాలుగు సంవత్సరాల కార్యక్రమాలను పిపిటితో ప్రదర్శన చేశారు. కార్యక్రమంలో ఐక్యూఏసి సమన్వయ కర్త డా.ఎ.రవిప్రసాద్, అధ్యాపకులు డా.వి.శ్రీనివాస్ రావ్ , జె.విశ్వనాథ్ కుమార్ , డా. సిహెచ్ సత్యనారాయణ , డా.ఎన్ రాజశ్రీ, డా.జి.తిరుపతయ్య, డా.ఎస్ యమునా రాణి, డా.ఆర్ చంద్రసాగర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అడ్మిషన్లు ప్రారంభమైనవి



**నేటి సాక్షి తిరుపతి జిల్లా (బాదూరు బాల) వెదురు కుప్పం :** స్థానిక డా"వైఎస్సార్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 2025-2026 విద్యా సంవత్సరానికి గాను అడ్మిషన్లు ప్రారంభమైనట్లు కళాశాల ప్రిన్సిపల్ డా. బి.అన్నపూర్ణ శారద గారు ఓ ప్రకటనలో తెలిపారు. కళాశాలలో డిగ్రీ ప్రవేశ ప్రక్రియ ప్రారంభమైనది కాబట్టి ఇంటర్మీడియట్ తత్సమాన విద్యార్హత కలిగిన విద్యార్థులు కళాశాలలో చేరేందుకు అందుబాటులో ఉండే వివిధ కోర్సులు, బిఏ హానర్స్ ఎకనామిక్స్, బీకాం కంప్యూటర్ అప్లికేషన్స్, బీఎస్సీ కెమిస్ట్రీ, బీఎస్సీ కంప్యూటర్ సైన్స్ గ్రూపులన్నీ అందుబాటులో ఉన్నాయి.చేరదలిచినవారు సంబంధించిన సర్టిఫికెట్లన్నీ ఒరిజినల్ తో పాటు రెండు సెట్లు జిరాక్స్ కాపీలతో కళాశాలకు వచ్చి, మంగళవారం(29/07/2025)నుండి అడ్మిషన్ ప్రక్రియ ఆఫ్లైన్ మరియు ఆన్లైన్లో కళాశాలలో చేయబడునని కళాశాల ప్రిన్సిపాల్ తెలిపారు. వివరాలకు: డా.భరణి నాథ్ రెడ్డి 9885125771, నరేంద్ర బాబు 7702917803, డా. భీమ మోహన రావు 9704425888

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేత



**నేటి సాక్షి, బుగ్గారం (నక్క శంకర్):** బుగ్గారం మండలంలోని పలు గ్రామాల్లో సీఎం రిలీఫ్ ఫండ్ లబ్ధిదారులకు చెక్కులను అందజేసిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వేముల సుభాష్. సోమవారం రోజు బుగ్గారం మండలంలోని పలు గ్రామాలకు సంబంధించిన పలువురు సీఎం రిలీఫ్ ఫండ్ లబ్ధిదారులకు ఇండ్లలోకి వెళ్లి బుగ్గారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వేముల సుభాష్ చెక్కులను అందజేశారు.ఈ కార్యక్రమంలో వారితోపాటు ఉపాధ్యక్షుడు నగునూరి నర్సగౌడ్ ,గ్రామ శాఖ అధ్యక్షుడు కొడిమ్యాల రాజన్న కార్యకర్తలు నాయకులు ఉన్నారు

# ఆర్థిక సాయం అందజేత



**నేటిసాక్షి, రాయికల్ :** రాయికల్ పట్టణంలోని కోరుట్ల క్రాస్ రోడ్డు సమీపంలో శిథిలావస్థలో ఉన్న ఇంటిలో కుటుంబ సభ్యులతో జాం గీర్ అద్దెకు నివసిస్తున్నాడు. ఈనెల27న జాం గీర్ మరణించగా దహన సంస్కారాలు చేసేందుకు కుటుంబసభ్యులు ఇబ్బందులు పడుతూ దాతల కోసం ఎదురుచూసారు. జాంగీర్ భార్య ఆనారోగ్యంతో ఉండగా ఇద్దరు కూతుళ్లు సాయం చేసే చేతుల కోసం సాయం అర్థించారు. దహన ఖర్చులకు ఇబ్బంది పడుతున్న విషయాన్ని గ్రహించిన సామాజిక సేవకులు రాయికల్ కు చెందిన ముస్తాక్ వెంటనే స్పందించారు. జగిత్యాలపట్టణానికి చెందిన జంగిలి కిషోర్లు కలిసి ఆర్థిక సాయం అందజేశారు. అంతకుముందు ఎన్ఆర్ఐ అనూప్రెడ్డి ఐ కేర్ పౌండేషన్ నిర్వహకులు నాగిరెడ్డి రఘుపతి ద్వార రూ.10వేలు ఆర్థిక సాయం అందజేసారు.

# పార్టీ జాతీయ కోఆర్డినేటర్ రవికుమార్ కు ఘన సన్మానం



**నేటిసాక్షి,నారాయణపేట, జులై 28 :** నారాయణపేట జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు ప్రశాంత్ కుమార్ రెడ్డి గారి అధ్యక్షతన సోమవారం జరిగిన కార్యక్రమం రాజీవ్ గాంధీ పంచాయతీ రాజ్ సంఘటన్ తెలంగాణ పాల్గొన్న ముఖ్య అతిథి కాంగ్రెస్ పార్టీ జాతీయ కోఆర్డినేటర్ శ్రీ రవికుమార్ గారు మరియు నారాయణపేట శాసన సభ్యురాలు శ్రీమతి చిట్టెం. పర్ణిక రెడ్డి మరికల్ & ధన్వాడ..మండలాల ముఖ్య నాయకులు పాల్గొనడం జరిగింది.

# నేటి సాక్షి

తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాల వార్తలుగా..




# ఉప్పల్ డివిజన్ అభివృద్ధికి నిధుల మంజూరు

- సత్య నగర్,విజయపురి కాలనీ లో చేపట్టనున్న పనులు

**నేటి సాక్షి ఉప్పల్ జులై 28 :** ఉప్పల్ డివిజన్‌కు నిధులు మంజూరు అయ్యాయి. ఉప్పల్ డివిజన్‌లోని సత్యానగర్ ,విజయపురి కాలనీలో అభివృద్ధి పనులను చేపట్టేందుకు రూ.40 లక్షల నిధులను ఉప్పల్ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి మంజూరు చేయించారు. ఈ నిధులతో త్వరలోనే అభివృద్ధి పనులను చేపట్టనున్నారు. డివిజన్‌కు నిధులను మంజూరుకు సహకరించిన ఉప్పల్ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్‌రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన కాలనీ వాసులు. ఉప్పల్ డివిజన్‌లోని సత్యానగర్, విజయపురి కాలనీలో కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి రూ.40లక్షలు మంజూరు అయ్యాయి. సత్యానగర్ , విజయపురి కాలనీలవాసులకు నిధుల మంజూరుకు సంబంధించిన పత్రాలను రజిత పరమేశ్వర్‌రెడ్డి, పరమేశ్వర్ రెడ్డి అందచేశారు. ఈ కార్యక్రమం లో విజయపురి కాలనీ అధ్యక్షులు లింగ రెడ్డి ప్రధాన కార్యదర్శి నరేందర్ రెడ్డి, తుమ్మల దేవి రెడ్డి,సుంకు శేఖర్ రెడ్డి, సల్ల ప్రభాకర్ రెడ్డి,నత్తల మహేందర్ రెడ్డి, రాజీ రెడ్డి,రాములు, నాగార్జున రెడ్డి ,శ్రీనివాస్ రెడ్డి, వెంకటేష్ యాదవ్,



గోవర్ధన్, మోహన్, ప్రవీణ్ కుమార్, మాధవ్ రెడ్డి, సుబ్బారావు, దివాకర్ రెడ్డి,మస్తాన్ రెడ్డి, నరేందర్ రెడ్డి, రాజు, నర్సీ రెడ్డి,భిక్షం రెడ్డి, రాజేందర్, మహేందర్ రెడ్డి, జితేందర్ రెడ్డి, లక్ష్మీకాంత్ రెడ్డి పెసర్కాయల నర్సీ రెడ్డి ,సత్యనగర్ కాలనీ అధ్యక్షులు విజయ్ కుమార్, అశోక్ గుప్తా, కుశంగల సతీష్, కాసజు సత్యనారాయణ, కరుణాకర్, కృష్ణ మోహన్, రజినీకాంత్, కృష్ణ రెడ్డి, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# వీరాపూర్ మాజీ సర్పంచ్ మృతి



**నేటిసాక్షి, రాయికల్ :** రాయికల్ మండలంలోని వీరాపూర్ గ్రామానిక చెందిన మాజీ సర్పంచ్, కాంగ్రెస్ పార్టీ క్రియాశీలక సభ్యులు బొలిసెట్టి గంగారాం(75) సోమవారం అనారోగ్యంతో మృతి చెందారు. వీరాపూర్ గ్రామంలో 1981 ఏటా వీరాపూర్ ప్రత్యేక గ్రామ పంచాయతీగా ఏర్పడగా అప్పటి నుండి 1988 వరకు ఆయన సర్పంచ్గా పని చేసారు. ఆయన మృతికి మాజీ సర్పంచులు అల్లకొండ సాయాగౌడ్, మరిపెల్లి నారాయణగౌడ్, తదితరులు తీవ్ర సంతాపం ప్రకటించి, గ్రామానికి ఆయన చేసిన సేవలు గుర్తు చేసుకున్నారు.

# కెమిస్ట్,డ్రగిస్ట్ అసోసియేషన్ అధ్యక్షుడి ఏకగ్రీవ ఎన్నిక



**నేటి సాక్షి, కొడిమ్యాల :** జూలై 28 .కొడిమ్యాల మండల కేంద్రంలోని ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో సోమవారం రోజున మండల కెమిస్ట్,డ్రగ్గిస్ట్ అసోసియేషన్ ఎన్నిక ఏకగ్రీవంగా జరిగింది. అధ్యక్షుడిగా మొగిలిపాలెం శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా పెద్ది రవికుమార్, క్యాషియర్ గా గుంటుక మధు ఏకగ్రీవంగా ఎన్నికఐనా సభ్యులను జిల్లా అసోసియేషన్ అధ్యక్షుడు గాలిపెల్లి నరసయ్య, ప్రధాన కార్యదర్శి పాల్టెపు శంకర్, క్యాషియర్ వడ్లకొండ రవీందర్ లు శుభాకాంక్షలు తెలిపారు,ఈ కార్యక్రమంలో కొడిమ్యాల మండల కెమిస్ట్, డ్రగ్గిస్ట్ సభ్యులు పాల్గొన్నారు.

# అండగా ఉంటాం..అభివృద్ధికి సహకరించండి

**కోరుట్ల మున్సిపల్ కమిషనర్ ను కలిసిన అఖిలపక్ష మాజీ కౌన్సిలర్ లు**



**నేటి సాక్షి - కోరుట్ల ( రాధారపు నర్సయ్య ) :** కోరుట్ల పట్టణ అభివృద్ధికి మేమందరం అండగా ఉంటాం ..మా వార్డుల్లో ఎలాంటి సమస్యలు లేకుండా అభివృద్ధికి సహకరించాలని అఖిలపక్ష మాజీ కౌన్సిలర్ లు మున్సిపల్ కమిషనర్ ను కలిసి విజ్ఞప్తి చేశారు.దీనికి కమిషనర్ స్పందిస్తూ అన్ని సమస్యలను పరిష్కారానికి తప్పకుండా సహకారం అందిస్తానని మాటిచ్చారు. ఈ సమావేశంలో బిజెపి తాజా మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ మాడవేణి నరేష్ ,కాంగ్రెస్ నాయకులు టిఆర్ఎస్ నాయకులు ఎంఐఎం నాయకులు ఎంఐఎం కౌన్సిలర్లు బిఆర్ఎస్ కౌన్సిలర్లు నయిమ్,సజ్జూ, బాబా, వసిం, బట్టు సునీల్, ఫహీమ్, రఫీ తదితరులు కమిషనర్ ని కలిశారు.

# తాళం వేసిన ఇంట్లో చోరీ



**నేటి సాక్షి, గన్నేరువరం,(బుర్ర అంజయ్య గౌడ్) :** తాళంవేసి ఉన్న ఇంటి తాళం పగుల గొట్టి బంగారం, వెండి చోరీ చేశారు. ఈ ఘటన గన్నేరువరం మండలం చీమలకుంటపల్లిలో జరిగింది. ఎస్ఐ నరేందర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. చీమలకుంటపల్లి గ్రామానికి చెందిన మహమ్మద్ అమీనా బేగం నాలుగు రోజులక్రితం బంధువుల ఇంటికి వెళ్ళింది. సోమవారం తిరిగి ఇంటికి వచ్చేసరికి తాళం పగలగొట్టి ఉంది. ఇంట్లోకి వెళ్లిచూడగా బీరువా, ట్రంకు పెట్టెను పగులగొట్టి అందులో ఉన్న ఐదు గ్రాముల బంగారం, 25 తులాల వెండి ఆభరణాలు చోరి జరిగినట్లు గుర్తించారు. ఈ ఘటనపై బాధితురాలు మహమ్మద్ అమీనా బేగం ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ

- ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన ప్రత్యేక అధికారి

**నేటి సాక్షి, కొడిమ్యాల :** జూలై 28: సోమవారం జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని అకస్మికంగా సందర్శించిన ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రత్యేక అధికారి.ఐఏఎస్ అఫీసర్ సర్ఫరాజ్ అహ్మద్. ఇక్కడ ప్రజలకు ఎలాంటి సేవలు చేస్తున్నారు అని టైం రిజిస్టర్ ని పరిశీలించి సమయానికి డ్యూటీకి వస్తున్నార.వైద్య సేవలు నిత్యం యోగ సెంటర్ ని ఉ పయోగిస్తున్నారా అని డా, నరేష్, డా, పరమేశ్వరిని వివరాలు అడిగి రోజుకు ఎంతమంది పేషెంట్లు వస్తునారు. మందులన్నీ అందుబాటులో ఉన్నాయా. లెవా ,ల్యాబ్ పరీక్షలు చేస్తున్నార అన్ని గ్రామాల లో ఫీవర్ సర్వే చేస్తున్నారా. ఇప్పటివరకు ఎన్ని ఫీవర్ కేసులు వచ్చాయని. దోమల నివారణ చర్యలు ఉపయోగిస్తున్నారా అని, ఆయిల్ బాల్స్ ఉపయోగిస్తున్నారా అని అడిగి తెలుసు కున్నారు. ఈ సందర్శనలో భాగంగా వారి వెంట అడిషనల్ కలెక్టర్- శ్రీలత , ఆర్డీవో, డి ఎం హెచ్ ఓ



ప్రమోద్ కుమార్, డివి. డి ఎం ఆర్ హెచ్ ఓ డా, శ్రీనివాస్, డా, నరేష్, డా, పరమేశ్వర్తి , ఎంపీడీవో సరూప, ఎంపీ ఓ, తాసిల్దార్ కిరణ్ కుమార్, ఆర్ ఐ కరుణాకర్ , సిహెచ్ఓ. రాజశేఖర్, హెచ్ వీలు వెంకటనర్సమ్మ, అలివేలు, ఆస్పత్రి సిబ్బంది. పాల్గొన్నారు.

# జీవో నెం.49 రద్దుకై ప్రాణ త్యాగాలకు సిద్ధం

- సిర్పూర్ శాసనసభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు


**నేటి సాక్షి కొమురం భీం ఆసిఫాబాద్.ప్రతినిధి జూలై 28 :** ఆసిఫాబాద్. కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కలెక్టరేట్ ముందు తుడుందెబ్బ ఆధ్వర్యంలో జీవో నెం.49 రద్దుకై మహాధర్నా కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. కొమురం భీం భవనం నుండి పురవీధుల గుండా ర్యాలీగా బయలుదేరి ఆసిఫాబాద్ పట్టణంలోని కొమరం భీం విగ్రహానికి పూలమాల వేసి అనంతరం కలెక్టరేట్కు ర్యాలీగా చేరుకోవడం జరిగింది. ఈ మహా ధర్నా కార్యక్రమంలో తుడుందెబ్బ రాష్ట్ర, జిల్లా నాయకులు, ఆదివాసి నాయకులు, భారతీయ జనతా పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.ఈ సందర్భంగా సిర్పూర్ శాసనసభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు మాట్లాడుతూ జీవో నెం. 49 రద్దుకై ప్రాణ త్యాగాలకు కూడా సిద్ధమని తెలిపారు. జీవో నెం. 49 కేవలం ఆదివాసుల సమస్య కాదని గిరిజనేతరులు కూడా ఈ జీవో వలన తీవ్రంగా నష్టపోతారని తెలిపారు. కొముురం భీమ్ టైగర్ కన్జర్వేషన్ రిజర్వ్ పేరిట ఫారెస్ట్ అధికారులు ప్రతి విషయంలో మితిమీరిన జోక్యం చేసుకుంటారని కనీసం రోడ్లు, బోరింగులు వేసుకునే పరిస్థితి కూడా ఉ ండదని తెలిపారు.కాంగ్రెస్ ఎమ్మెల్సీ దండే విటల్, ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ జీవో నెం.49 రాష్ట్ర ప్రభుత్వం అమలుచేస్తే రాజీనామా చేస్తామనడం హాస్యాస్పదమని, అదే ముఖ్యమంత్రి వద్ద ఈ జీవో రద్దు చేయని పక్షంలో రాజీనామా చేస్తామని అంటే వెంటనే జీవో రద్దు అయ్యేదని అన్నారు. ఇకనైనా వట్టి మాటలు కట్టిపెట్టి గట్టి




కార్యచరణ తలపెట్టి ఈ జీవో నెం. 49 రద్దు కోసం ప్రభుత్వం మీద ఒత్తిడి తీసుకురావాలని తెలిపారు. కేవలం కాంగ్రెస్ పార్టీ నాయకులు మాత్రమే ఈ ఉద్యమానికి దూరంగా ఉంటున్నారని మిగతా అఖిలపక్షాలు మరియు ఆదివాసి సంఘాలు అందరూ ఈ ఉద్యమంలో భాగస్వామ్యం అవుతున్నారని తెలిపారు. వచ్చే సోమవారం కాగజ్ నగర్ లోని ఫారెస్ట్ కార్యాలయాన్ని తుడుందెబ్బ ఆధ్వర్యంలో ముట్టడిస్తామని, దశలవారీగా ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో తుడుందెబ్బ రాష్ట్ర అధ్యక్షులు కోట్నాక విజయ్, జిల్లా అధ్యక్షులు కోవా విజయ్, కొమురం భీం జిల్లా భాజపా అధ్యక్షుడు ధోని శ్రీశైలం, ఆదివాసి సంఘాల నాయకులు బాబురావు, ప్రభాకర్, సోయం చిన్నయ్య, మాజీ జడ్పీటీసీ అరిగేలా నాగేశ్వర్ రావు, మాజీ ఎంపిపి అరిగేలా మల్లికార్జున్, భాజపా మండల అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నిధులు మంజూరు చేసిన కేంద్రమంత్రికి కృతజ్ఞతలు

**నేటి సాక్షి,గన్నేరువరం,(బుర్ర అంజయ్య గౌడ్) :** గన్నేరువరం మండల కేంద్రంలోని మున్నూరు కాపు సంఘ భవనానికి బ్యాలెన్స్ పనుల కొరకు నిధులు మంజూరు చేయాలని ఇటీవల మున్నూరు కాపు సంఘ నాయకులు పుల్లెల జగన్ మోహన్ పుల్లెల రాము కరీంనగర్ ఎంపీ కేంద్ర హొూంశాఖ సహాయ మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ ను కోరగా దానికి స్పందించి అతి త్వరలోనే ఎంపీ నిధుల నుండి ఐదు లక్షల రూపాయలను మంజూరు చేసి ప్రొసీడింగ్ కాపీని మున్నూరు కాపు సంఘ నాయకులకు అందజేశారు. తక్కువ సమయం లోనే నిధులు మంజూరు చేసిన బండి సంజయ్ కుమార్ కు మరియు సహకరించిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ పుల్లెల పవన్ కుమార్ రాష్ట్ర నాయకులు సొల్లు అజయ్ వర్మ జిల్లా ఉపాధ్యక్షులు సాయిని మల్లేశం మండల అధ్యక్షుడు తిప్పర్తి నికేష్ బిజెపి నాయకులు పుల్లెల రాము లకు మున్నూరు కాపు సంఘం నాయకులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘ నాయకులు బొడ్డు బాలయ్య డాక్టర్ పుల్లెల పవన్ కుమార్,కటకం తిరుపతి,కొట్టే భూమయ్య, కొలుపుల మోహన్, పుల్లెల జగన్ మోహన్, పుల్లెల రాము, బొడ్డు భాస్కర్, గుండ వెంకటేశం, కొలుపుల వేణు, దొగ్గలి శ్రీనివాస్,దొగ్గలి నరేష్, పుల్లెల సాయి, పుల్లెల హిమాన్షు, తదితరులు పాల్గొన్నారు.



# కెసిఆర్ మాట గులాబీల బాట-గూటికి చేరుకున్న గులాబీ సైన్యం

## పిడికిళ్ళు ఎత్తిన పింకీలు



**నేటి సాక్షి. కొడిమ్యాల జూలై. 28 :** జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలంలో సోమవారం కాంగ్రెస్, బిజెపి, బీఎస్పీ, పార్టీలకు చెందిన నాయకులు సింగిరెడ్డి తిరుపతిరెడ్డి, బల్కం మల్లేశం, సురుగు శ్రీనివాస్, ఎలా గుర్తు రవీందర్ రాజేశం నేరెళ్ల మహేష్, మల్లీశ్వరి, మాజీ సర్పంచులు మాజీ ఎంపీటీసీలు, మాజీ డైరెక్టర్లు దాదాపు 300 మంది చేరగా కరీంనగర్ మాజీ ఎంపీ బోయిన్పల్లి వినోద్ కుమార్, చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్, జగిత్యాల జిల్లా పార్టీ అధ్యక్షులు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు. BRS పార్టీలోకి చేరిన వివిధ పార్టీల నాయకులకు గులాబీ కండువాలు కప్పారు. ఈ కార్యక్రమం లో మాజీ జిల్లా పరిషత్ అధ్యక్షురాలు దావ వసంత, మాజీ జెడ్పిటిసి పునుగోటి ప్రశాంతి, సర్పంచుల ఫోరం తాజా మాజీ అధ్యక్షులు పునుగుటి కృష్ణారావు, BRS పార్టీ మండల అధ్యక్షులు పులి వెంకటేష్ గౌడ్ తో పాటు తిరుమలాపూర్ సింగిల్ విండో చైర్మన్ పోలు రాజేందర్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు కొత్తూరు స్వామి, అనుబంధ సంఘాల అధ్యక్షులు గడ్డం లక్ష్మారెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కోరంల నరేందర్ రెడ్డి, అంకం రాజేశం,లాగల రాజేశం , లింగాగౌడ్, రాజ్ పాల్ ,రాజేందర్, సోషల్ మీడియా కన్వీనర్ మొగిలిపాలెం రమేష్, రాచకొండ చంద్రమోహన్, సల్మాన్, రుద్ర శరత్ పార్లపల్లి ప్రభుదాస్ బండపల్లి అంజన్ కుమార్, చల్ల లక్ష్మణ్, మహిళ నాయకురాలు గాదె స్రవంతి, ఆకునూరు మల్లయ్య, తాజా మాజీ సర్పంచులు అన్ని గ్రామాల నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు..

# జటావత్ చందర్ కు సేవారత్న పురస్కారం



**నేటి సాక్షి మిర్యాలగూడ రూరల్ జూలై 28 :** అవంతిపురం గిరిజన గురుకుల బాలుర కళాశాలలో ఇంటర్మీడియట్ పూర్తిచేసుకుని సామాజిక కార్యక్రమాలు నిర్వహిస్తున్న జటావత్ చందర్ కు సేవారత్న పురస్కారం లభించింది. ఆదివారం సురవరం ప్రతాప రెడ్డి తెలుగు యూనివర్సిటీ లో విశ్వ ఆర్ట్స్ & మన కళా క్షేత్రం ఆధ్వర్యంలో నిర్వహించిన గురుపూజా మహోత్సవం కార్యక్రమం లో నల్గొండ జిల్లా, తిరుమలగిరి(సాగర్) మండలం, జాల్తండ గ్రా మానికి చెందిన జటావత్ చందర్ కు అతను చేసిన కృషికి గుర్తించి సేవారత్న పురస్కారం అందించడం జరిగింది. ఈ సందర్భంగా చందర్ మాట్లాడుతూ ఈ సేవారత్న పురస్కారంతో తనపై మరింత బాధ్యత పెరిగిందని సమాజానికి ఉపయోగపడే పనులు చేయాలనే ఆలోచనతో ముందుకెళ్తాన ని అన్నారు.కార్యక్రమం లో లయన్ డాక్టర్ రంజిత్, డాక్టర్ జె ఎన్ రాజేంద్ర, డాక్టర్ మాదల నాగూర్, రామిశెట్టి దొరస్వామి, డాక్టర్ ఎన్. బిక్కునాధ్ నాయక్, చందు ఆంజనేయులు, డాక్టర్ విరాబోగ వసంతరాయలు,సోమ శేఖర్ రావు, గురువులు ఘంటసాల పవన్ కుమార్, మలపాక కృష్ణ ప్రియా,రమణి జంధ్యాల, అగ్గి నగేష్, తిరుపతి(సాధి), యలమంచిలి ఉదయ్ కిరణ్, ద్రోణవల్లి, సరోజ, డా.సృజన, బలగము ఫ్రెమ్ పవిత్ర, అమృత, శర్మ, రవీంద్ర, తదితరులు పాల్గొన్నారు

# ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగుల డబ్బులు ఇప్పించండి


- **కోరుట్ల ఆర్టీసీ డిపోలో విశ్రాంత ఉ ద్యోగుల సంఘం జగిత్యాల జిల్లా కమిటీ సోమవారం అత్యవసర సమావేశం**



**నేటి సాక్షి - కోరుట్ల ( రాధారపు నర్సయ్య ) :** ఈ సందర్భంగా వారు విశ్రాంతి ఉద్యోగుల సమస్యలపై మాట్లాడు తూ..రిటైర్డ్ ఉద్యోగులకు.. 2022.. నుండి రావలసిన లీవుల డబ్బులు మరియు 2017.. ఆర్పీఎస్ ఎరియర్స్ ఇప్పించాలని జిల్లా కమిటీ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఇందుకుగాను ఉద్యమించడానికి రాష్ట్ర నాయ కత్వం శాంతియుతం గా ఇచ్చిన పిలుపుకు సిద్ధంగా ఉండాలని విశ్రాంతి ఉద్యోగుల జిల్లా సంఘం నాయకులు రవీందర్ పిలుపునిచ్చారు.ఈ కమిటీ సమావేశంలో రాజేశం,ఎమ్మెల్ రెడ్డి , మరియు కోరుట్ల విశ్రాంతి ఉద్యోగుల సంఘ నాయకులు కె.వి స్వామి, కిషన్ రావు, రాణా ప్రతాప్, బాలు, ప్రభాకర్లు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వంలో విద్యా వ్యవస్థ నిర్వీర్యం

- **కనీస సౌకర్యాల కల్పనలో విఫలమైన సర్కారు**
- **మంత్రి నారా లోకేష్ విద్యావ్యవస్థపై దష్టి సారించాలి: ఓబుల్ రెడ్డి**



**నేటి సాక్షి తిరుపతి జిల్లా (బాదూరు బాల) :**కూటమి ఏడాదిన్న పాలనలో రాష్ట్ర వ్యాప్తంగా విద్యా వ్యవస్థ పూర్తిగా నిర్వీర్యం అయ్యిందని రాష్ట్ర విద్యార్థి విభాగం ఉపాధ్యక్షుడు డాక్టర్ ఓబుల్ రెడ్డి ఆరోపించారు. రాష్ట్ర విద్యార్థి విభాగం పిలుపు మేరకు గత నాలుగు రోజులుగా రాష్ట్ర వ్యాప్తంగా వైఎస్సార్‌సీపీ విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో హాస్టల్ పరిశీలన చేపట్టారు. ఇందులో భాగంగా జిల్లా విద్యార్థి విభాగం అధ్యక్షుడు చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి పిలుపు మేరకు సోమవారం నియోజకవర్గ విద్యార్థి విభాగం అధ్యక్షుడు చెంగల్ రెడ్డి ఆధ్వర్యం లో చంద్రగిరిలోని ప్రభుత్వహాస్టళ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఎదుర్కొ ంటున్న సమస్యల ను గుర్తించారు. ఆపై విద్యార్థుల తో నాయకులు మాట్లాడారు. హాస్టళ్లలో సరైన సౌకర్యాలు లేవని, నాణ్యతలేని భోజనం, బోరు నీళ్లను అందిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కనీసం కిటికీలకు మెస్‌లు లేకపోవడంతో దోమలతో తీవ్ర ఇబ్బందులు పడుతు న్నామని, పాడుబడ్డ భవనాల్లో పెచ్చులూడి పైన పడుతున్నట్లుగా విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేశారు.

### లోకేష్ విద్యావ్యవస్థపై దష్టి సారించాలి

విద్యా వ్యవస్థలో సమూలంగా మార్పులు తీసుకొచ్చామని, దేశంలో ఎక్కడా లేని విధంగా విద్యా వ్యవస్థలో మెరుగైన సౌకర్యాలు కల్పించామని చెప్పుకునే విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ క్షేత్రస్థాయిలో పర్యటించి వాస్తవాలను తెలుసుకోవాలని ఓబుల్ రెడ్డి సూచించారు. సీఎం చంద్రబాబు స్వంత మండలంలో ప్రభుత్వ హాస్టళ్లు దుస్థితికి చేరుకున్నట్లు గుర్తించామన్నారు. ఎస్సీ, బీసీ హాస్టళ్ల పరిస్థితి మరింత దారుణంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వంలో పేద విద్యార్థులకు అందించిన దుప్పట్లు, ట్రంక్కు పెట్టెలు మాత్రమే దర్శనమిస్తున్నాయన్నారు. సరిపడ్ల మరుగుదొడ్లు ఏర్పాటు చేయకపోవడంతో పాటు నిర్వహణలోపం కొట్టిచ్చినట్లు కనిపిస్తోందన్నారు. కాస్మోటిక్ ఛార్జీల ఊసే లేదని, మెస్ ఛార్జీలు నెలల తరబడి పెండింగ్‌లో పెట్టారని, అద్దె భవనాల్లోనే నిర్వహణ జరుగుతోందన్నారు. విద్యార్థులు తాగేందుకు కనీసం మినరల్ వాటర్‌ను సైతం అందించలేదంటే ఈ ప్రభుత్వం విద్యార్థులపై ఎంత శ్రద్ధ వహిస్తోందో ఆర్థం చేసుకోవచ్చన్నారు. పిల్లలకు విద్యార్థి దశ చాలా కీలకమని, విద్యార్థి దశకు బీజం పడే సమయంలో ప్రభుత్వం సరైన సౌకర్యాలు కల్పిస్తే, రాష్ట్రానికే, దేశానికి మంచి పేరు తెచ్చేలా వారు ఎదుగుతారన్నారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ అతి ప్రచారం వలన ఇప్పటికే విద్యావ్యవస్థ పూర్తిగా నిర్వీర్యం అయ్యిపోయిందని మండిపడ్డారు. ఇకనైనా పాలకులు క్షేత్రస్థాయిలో పర్యటించి, బడుగు, బలహీన వర్గాల విద్యార్థులకు మంచి చెయ్యాలని కోరారు.

### విద్యార్థుల నుంచి అభిప్రాయాలు సేకరణ

హాస్టళ్ల దుస్థితిపై ప్రభుత్వ హాస్టళ్లలో ఉంటున్న విద్యార్థుల నుంచి అభిప్రాయాలను సేకరిస్తున్నట్లుగా ఆయన తెలిపారు. నియోజకవర్గంలోని అన్ని ప్రభుత్వ హాస్టళ్లను సందర్శించి, హాస్టళ్ల దుస్థితిపై నివేదిక సిద్ధం చేయడం జరుగుతుందన్నారు. ఆపై జిల్లా వ్యాప్తంగా దారుణంగా తయారైన హాస్టళ్లలో నాణ్యమైన సౌకర్యాలు అందించాలని ఆగస్టు 1వ తేదిన జిల్లా కలెక్టర్‌కు నివేదికతో పాటు అర్జీను సమర్పించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలని వివిధ మండలాల విద్యార్థి విభాగం అధ్యక్షుడు వినోద్, హరి, యశ్వంత్ రెడ్డి, రఫి, జిల్లా సెక్రటరీ ప్రదీప్, కార్యవర్గ సభ్యులు పార్థసారథి, శేషా రెడ్డి, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# యువకుడి ఆత్మహత్య



**నేటి సాక్షి , శంకర్‌పల్లి(ఎం సుధాకర్):** పరీవేద గ్రామానికి చెందిన చాకలి వెంకటేష్ తండ్రి బుచ్చయ్య వయసు 24 సంవత్సరాలు అనే వ్యక్తి తేదీ 27.07.2025 రాత్రి 9 గంటల ప్రాంతంలో ఇంట్లో ఎవరు లేని సమయం చూసి ఉరి వేసుకొని చనిపోయాడు కుటుంబ కలహాల కారణంగా మనస్థాపానికి గురి చెందిన వెంకటేష్ ఉరివేసుకొని చనిపోయి నట్లు ప్రాథమికంగా తెలుస్తుంది ఇట్టి విషయ-ంమై పోలీసు వారు కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నారు.

# అప్పుల బాధతో వ్యక్తి ఆత్మహత్య



**నేటి సాక్షి, గన్నేరువరం,(బుర్ర అంజయ్య గౌడ్) :** ఉపాధి నిమిత్తం విదేశాలకు వెళ్లి వచ్చిన వ్యక్తి అప్పుల బాధతో ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన కరీంనగర్ జిల్లా గన్నేరువరం మండల కేంద్రంలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ఇలా ఉన్నాయి. గన్నేరువరం మండల కేంద్రానికి చెందిన పబ్బతి చంద్రయ్య ట40ఊ ఉపాధిలో భాగంగా రెండు ఏళ్ల క్రితం విదేశాలకు వెళ్లి ఐదు నెలల క్రితం తిరిగి వచ్చాడు. చేసిన అప్పులు తీరక పోవడం తో మనోవేదనకు గురై సోమవారం ఇంట్లో ఎవరు లేని సమయం లో ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. భార్య ప్రమీల ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై నరేందర్ రెడ్డి తెలిపారు. మృతునికి ఇద్దరు కుమారులు ఉన్నారు.

# వాహనాల తనిఖీ



**నేటి సాక్షి,వేమనపల్లి :** మావోయిస్టు అమరవీరుల వారోత్సవాల నేపథ్యంలో నీల్వాయి ఎస్సై సురేష్ తమ సిబ్బందితో కలిసి సోమవారం గొర్లపల్లి బ్రిడ్జి సమీపంలో వాహనాలను క్షుణ్ణంగా తనిఖీలు చేపట్టారు.వ్యక్తుల వివరాలు అడిగి తెలుసుకుంటూ వారి వెంట ఉ న్న వస్తువులను తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ మావోయిస్టు వారోత్సవాల సందర్భంగా ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని అనుమానాస్పదంగా వ్యక్తులు కనిపిస్తే తమకు సమాచారం ఇవ్వాలని కోరారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

### 2006-2007 సంవత్సరం 10వ తరగతి చదువుకున్న విద్యార్థులు




**నేటి సాక్షి రాజేంద్రనగర్(ఎడ్ల శివకుమార్):** రాజేంద్రనగర్ సర్కిల్ పరిధి శివరాంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2006-2007 సంవత్సరం 10వ తరగతి చదువుకున్న విద్యార్థులు 18 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆదివారం పూర్వ విద్యార్థులు అంతా పాఠశాల ప్రాంగణంలో ఒకే చోట కలిసి గతం నాటి స్మృతులను నెమరు వేసుకొని ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించుకున్నారు. విద్యార్థులంతా ఒకే చోట కలవడంతో పాఠశాల ప్రాంగణం పండగ వాతావరణంలా కనిపించింది. అనంతరం విద్యాబుద్ధులు నేర్పించిన గురువులను శాలువాలు, మెమొంటోలతో ఘనంగా సత్కరించి గురుభక్తిని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ గురువులు నిరంజన్, కృష్ణమూర్తి, ప్రసన్న లక్ష్మి, ఇస్మాయిల్, శైలజ, జంగా చారి, కిషన్, లవలక్ష్మి, జయశ్రీ, గణేష్, చారి, విజయలక్ష్మి, యాదయ్య, ఆయమ్ములు, తదితరులు పాల్గొన్నారు

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాల వార్తలుగా..
14
మంగళవారం
29 జూలై 2025

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో వేగం పెంచాలి

- మండల ప్రత్యేక అధికారులు తమ పరిధిలోని రెసిడెన్షియల్ స్కూల్స్ లను రెగ్యులర్ గా తనిఖీ చేయాలి
- ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పురోగతిపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా



**నేటి సాక్షి ప్రతినిధి,రాజన్న సిరిసిల్ల, ( కోక్కుల వంశీ ) :** ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో వేగం పెరగాలని , ప్రతి మండలంలో మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్లు గ్రౌండ్ అయ్యే విధంగా అధికారులు పర్యవేక్షించాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ అన్నారు.సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పురోగతిపై సంబంధిత అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ సమీక్ష నిర్వహించారు. జిల్లాలో మండలాల వారిగా మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్లు, మార్కింగ్ చేసిన ఇండ్లు, నిర్మాణం జరుగుతున్న ఇండ్లు, వాటి పురోగతి వివరాలను మండలాల వారీగా కలెక్టర్ సమీక్షించి పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ, సిరిసిల్ల జిల్లాలో ప్రభుత్వం 8 వేల 811 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయగా, 5011 ఇండ్ల మార్కింగ్ జరిగిందని, 1485 ఇండ్లు బేస్మెంట్ స్థాయికి, 122 గోడల దశ వరకు, 50 ఇండ్లు రూఫ్ వరకు నిర్మాణం జరిగాయని తెలిపారు. శ్రావణ మాసంలో పెండింగ్ ఇండ్ల మార్కింగ్ పనులు కూడా పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఇసుక కొరత రాకుండా చర్యలు తీసుకోవాలని, ఇంటి నిర్మాణ సామాగ్రి ధరలు నియంత్రణలో ఉండేలా మండల స్థాయి కమిటీ పని చేయాలని కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు.ప్రధానమంత్రి ఆవాస్ యోజన యాప్ లో సర్వే వివరాల నమోదు రెండు రోజులలో పూర్తి చేయాలని ప్రతి మండలంలో మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం ప్రారంభమయ్యే విధంగా అధికారులు లబ్ధిదారులతో చర్చలు జరపాలని కలెక్టర్ తెలిపారు. నగదు సమస్య ఉన్న లబ్ధిదారులకు మహిళా సంఘాల ద్వారా రుణాలు అందించేందుకు కార్యచరణ చేపట్టాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పురోగతి వివరాలను ఎప్పటికప్పుడు క్యాప్చర్ చేస్తూ ఆన్ లైన్ లో నమోదు చేయాలని, లబ్ధిదారులకు ప్రభుత్వ తరఫు నుంచి ఆర్థిక సహాయం సకాలంలో అందేలా అధికారులు చూడాలని, మన దగ్గర పెండింగ్ ఉండకుండా జాగ్రత్త వహించాలని కలెక్టర్ అధికారులకు తెలిపారు ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి ప్రభుత్వం ఉచితంగా ఇసుక అందిస్తుందని, ఇసుక తీసుకెళ్ళేందుకు కూలీ, రవాణా చార్జీలు మాత్రమే లబ్ధిదారులు చెల్లించాల్సి ఉంటుందని, జిల్లాలో ఎక్కడైనా 1500 కంటే ఎక్కువ ట్రాక్టర్ ఇసుక సరఫరా కోసం వసూలు చేస్తే అధికారుల దృష్టికి తీసుకుని రావాలని కలెక్టర్ స్పష్టం చేశారు.మండల ప్రత్యేక అధికారులు తమ పరిధిలోనే కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయాలు, రెసిడెన్షియల్ విద్యా సంస్థలు, మోడల్ స్కూల్స్ లను రెగ్యులర్ గా తనిఖీ చేయాలని కలెక్టర్ సూచించారు. విద్యా సంస్థల ప్రాంగణాలు పరిశుభ్రంగా ఉన్నాయా, నీరు నిల్వ ఉంటుందా, విద్యార్థులకు అందించే ఆహార , త్రాగునీటి నాణ్యత, ఎలా ఉంది వంటి అంశాలను క్షుణ్ణంగా పరిశీలించాలని అన్నారు.ఈ సమావేశంలో పిడి హౌసింగ్ శంకర్ రెడ్డి మండల ప్రత్యేక అధికారులు తహసిల్దార్లు, ఎంపీడీవోలు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కస్తూర్బా పాఠశాలను సందర్శించిన జిల్లా విద్యాధికారి బిక్షపతి



**నేటి సాక్షి మిర్యాలగూడ రూరల్ జూలై 28 :** మిర్యాలగూడ మండల పరిధిలోని అవంతిపురం కస్తూర్బా పాఠశాలను జిల్లా విద్యాధికారి బిక్షపతి సోమవారం సందర్శించి పరిస్థితులను విద్యార్థినులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాధికారి బిక్షపతి మాట్లాడుతూ ప్రభుత్వం విద్యాభివృద్ధికి బడ్జెట్లో ఎక్కువ నిధులను కేటాయించడం జరిగిందని ప్రతి ఒక్కరూ రెసిడెన్షియల్ విద్యార్థుల ఆరోగ్యంపై ఆహార పదార్థాల పరిశుభ్రతపై దృష్టి సారించాలని కోరారు. విద్యార్థిని లను ప్రశ్నలు అడిగి జవాబులు రాబట్టారు.విద్యార్థిని లు అన్ని సబ్జెక్టులో మంచి ప్రావీణ్యం పొందేటట్లు ఉపాధ్యాయులు పనిచేయాలని తెలియజేశారు. తదనంతరం కిచెన్ రూమ్ లోని ఆహార సామాగ్రిని పరిశీలించడం జరిగింది విద్యార్థులకు ఫుడ్ పాయిజన్ కాకుండా వాటర్ మరియు శానిటేషన్ విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.విద్యార్థులకు వేడివేడి ఆహార పదార్థాలు అందించాలని సూచించారు కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ శ్రీమతి పార్వతి ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# చేవెళ్ల పోలీస్ స్టేషన్ నూతన ఎస్సైగా తేజశ్రీ



**నేటి సాక్షి , శంకర్‌పల్లి(ఎం సుధాకర్):** చేవెళ్ల పోలీస్ స్టేషన్ నూతన ఎస్సైగా తేజశ్రీ జీడిమెట్ల పోలీస్ స్టేషన్ నుండి బదిలీ అయ్యారు. ఈ మేరకు సైబరాబాద్ పోలీస్ కమిషనర్ అవినాష్ మహంతి ఉత్తర్వులు జారీ చేశారు. ఎస్సై తేజశ్రీ సోమవారం చేవెళ్ల పోలీస్ స్టేషన్ నూతన ఎస్సైగా బాధ్యతలు స్వీకరిస్తారు. ఈ సందర్భంగా ఎస్సై తేజశ్రీ బంధువులు, మిత్రులు, శ్రేయోభిలాషులు సోషల్ మీడియా ద్వారా శుభాకాంక్షలు తెలుపుతున్నారు.

# శ్రీ అభయ ఆంజనేయ ఆలయములో హుండీ లెక్కింపు



**నేటి సాక్షి ఉప్పల్ జులై 28 :** శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయముయన్ జి ఆర్ ఐ గేట్-2, ఉప్పల్ నందు సోమవారం హండి లెక్కింపు చేయనైనది. ఇట్టి లెక్కింపు నందు 4 నెలలకు రూ. 5,03,806/ వెలువడినవి. ఇట్టి లెక్కింపు నందు దేవాదాయ శాఖ పర్యవేక్షకులు ప్రణీత్ కుమార్ , ఆలయ ఈ.ఓ వెంకన్న, ఆలయ కమిటీ మెంబెర్స్ దేవిరెడ్డి, లక్ష్మారెడ్డి, రాఘవేంద్ర , అమరేశ్వరీ, అంజయ్య గుప్త, ఆలయ సిబ్బంది శ్రీకాంత్, అర్చకులు రవీంద్ర శర్మ, సంతోష్ శర్మ , భక్తులు పాల్గొన్నారు.

# నకిలీ ఓట్లును రద్దు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలి

### సిపిఐ ఆధ్వర్యంలో తహశీల్దార్ కు వినతిపత్రం అందజేత



**నేటిసాక్షి, మిర్యాలగూడ :** తెలంగాణ రాష్ట్రం మిర్యాలగూడ నియోజకవర్గంలో కొందరు ఆంధ్ర వాళ్ళు స్థానికులమని, నకిలీ ధ్రువీకరణ పత్రాలతో ఓటర్ లిస్టులో దొంగ ఓట్లను నమోదు చేసుకొని, గత పది సంవత్సరాల నుండి ఎన్నికల్లో ప్రభావం చూపిస్తున్నారని, ఇట్టి వారిని ఓటర్ లిస్ట్ నుంచి తొలగించి, చట్టపరమైన చర్యలు తీసుకోవాలని దామరచర్ల సిపిఐ కార్యదర్శి పోలేపల్లి ఉదయ్ కుమార్ ఆధ్వర్యంలో సోమవారం దామరచర్ల తహసీల్దార్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గత పది సంవత్సరాలు గా కొందరు ఆంధ్ర కుటుంబాల సభ్యులు అక్కడ ఆంధ్ర, తెలంగాణలో రెండు చోట్ల ఓట్లను వినియోగించుకుంటున్న వారిని తెలంగాణ ఓటర్ లిస్ట్ లో పక్కాగా పరిశీలించి, తొలగించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. వినతిపత్రం అందజేసిన వారిలో సిపిఐ సీనియర్ నాయకులు జమ్ముల కోటయ్య, పేరుపొంగు లక్ష్మయ్య, శుద్ధ బోయిన రాములు, పోలేపల్లి సులేమాన్, దర్శనం వినయ్, గద్దల ధనుష్, సుజాత, మల్లమ్మ, సైదా నాయక్, లక్ష్మారెడ్డి, సైదులు, రమేష్, శ్రీధర్, బాబు తదితరులు పాల్గొన్నారు.

# లిటిల్ ఫ్లవర్ డిగ్రీ కాలేజీలో ఫిజికల్ సైన్స్ విభాగము ఏర్పాటు

- ఎమర్జింగ్ ట్రెండ్స్ ఇన్ సైన్స్ అండ్ టెక్నాలజీ ను ఘనంగా ప్రారంభించిన గవర్నర్ శ్రీ జిష్ణు దేవ్ వర్మ



**నేటి సాక్షి ఉప్పల్ జూలై 28 :** ఈ విశిష్ట ఘట్టాన్ని పురస్కరించుకొని కళాశాల డైరెక్టర్ బ్రదర్ జాన్ కలరక్కల్ హృదయపూర్వక స్వాగత వ్యాఖ్యలతో సభను ప్రారంభించారు. ప్రిన్సిపాల్ జయంతి రెడ్డి సమావేశంలో పాల్గొన్న ప్రతినిధులకు విద్యార్థులకు ఈ సదస్సు ప్రాముఖ్యతను వివరించడంతో పాటు దాని ముఖ్యాంశాలను లక్ష్యాలను విశదంగా వివరించారు. ఈ సందర్భంగా గవర్నర్ విశిష్ట జీవిత ప్రయాణాన్ని ప్రతిబింబించే వీడియోను ప్రదర్శించారు. అనంతరం గవర్నర్ ఈ అంతర్జాతీయ సదస్సును అధికారికంగా ప్రారంభిస్తూ, సదస్సు స్మరణికను ఆవిష్కరించారు.తన ప్రారంభ భాషణలో గవర్నర్ శాస్త్ర సాంకేతిక రంగాలలో అభివృద్ధి అవసరంపై దృష్టి సారించారు. "తెలంగాణ రాష్ట్రం శాస్త్ర సాంకేతిక రంగాలలో వేగంగా ముందుకు సాగుతోంది" అని హర్షాతిరేకంగా పేర్కొన్నారు. భవిష్యత్తును నిర్మించడంలో విజ్ఞానం ఆవిష్కరణల ప్రాధాన్యతను హైలైట్ చేస్తూ, అకడమిషియన్లు పరిశోధకులు కొత్త ఆవిష్కరణలపై దృష్టి పెట్టాలని ఉద్బోధించారు. ఈ సందర్భంలో గవర్నర్ మహాత్మా గాంధీ "శాస్త్రం మానవత్వంతో కలిసినపుడే సమాజానికి అసలైన మేలును కలిగిస్తుంది" అనే సందేశాన్ని ప్రస్తావించారు. అదేవిధంగా, డాక్టర్ ఏ.పి.జే. అబ్దుల్ కలాం గారి శాస్త్ర విజ్ఞానంపై ఉన్న ప్రగాఢ విశ్వాసాన్ని గుర్తుచేశారు. అబ్దుల్ కలాం ఎప్పటికీ శాస్త్రాన్ని మానవత్వానికి ఒక గొప్ప వరంగా భావించేవారు. ఆయన ప్రకారం శాస్త్రం అనేది మానవాళికి అభివృద్ధి సాధించడానికి ఒక శక్తివంతమైన సాధనం. శాస్త్ర విజ్ఞానాన్ని మానవ హితానికి వినియోగించాలే గానీ దుర్వినియోగం చేయరాదు అని ఆయన హెచ్చరించారు. అతని ప్రత్యేక హాజరును గుర్తిస్తూ, సంప్రదాయ గౌరవాలతో గవర్నర్ ను సత్కరించారు, ఇది ఈ అంతర్జాతీయ సదస్సుకు ఎంతో విశిష్టతను కలిగించింది. అనంతరం లిటిల్ ఫ్లవర్ కళాశాల కరస్పాండెంట్ బ్రదర్ అరుణ్ ప్రకాష్ కృతజ్ఞతాపూర్వక ధన్యవాదాలర్పణతో కార్యక్రమాన్ని ముగించారు. ఆయోజకులతో ఒక జ్ఞాపిక గ్రూప్ ఫోటో తీసి ఈ సహకార భావనను స్మరించేందుకు శాశ్వత గుర్తుగా నిలిపారు. భారత జాతీయ గీతాన్ని గౌరవంగా ఆలపిస్తూ ఈ చారిత్రక వేడుకకు ఘన ముగింపు పలికారు.

# రైస్ మిల్స్ కాలుష్యం- బతికేది ఎలా?

- బూడిద , దుర్వాసన వెదజల్లే పొగ
- బాయిలర్ వ్యర్థ జలాల విడుదల
- బృందావన్ కాలనీ వాసుల ఆవేదన



**నేటి సాక్షి గోదావరిఖని (రమేష్) :** పెద్దపల్లి జిల్లా కలెక్టరేట్ కార్యాలయానికి పక్కనే ఉన్న రైస్ మిల్స్ నుండి వచ్చే బూడిద దుర్వాసన వెదజల్లే పొగ , బాయిలర్ దుర్వాసన వెదజల్లే జలాల విడుదల కారణంగా రైస్ మిల్స్ పక్కన ఉన్న బృందావన కాలనీ వాసులు అనారోగ్యాల బారిన పడుతున్నారు. పరిసరాల పరిశుభ్రత లోపిస్తుందని రైస్ మిల్స్ నుండి వచ్చే వ్యర్థ జలాలను అక్కడ ఏర్పాటు చేసిన కుంటలో మురుగు నీరు చేరి ఉండడం కారణంగా ఆ కుంటలోకి పందులు రావడం దోమలు తయారవడం వీటి పక్కనే ఉన్న బృందావన కాలనీ పిల్లలు ఇటువంటి పరిసరాలలో ఆడుకోలేకపోవడం ఈ రైస్ మిల్ పెద్దపల్లి నుండి కరీంనగర్ ప్రధాన రహదారి పక్కన ఉండడం బృందావన కాలనీ ప్రజలు వారి పిల్లల్ని రోడ్డు పరిసరాల్లో బస్సు ఎక్కించాలన్న ప్రజలు అక్కడ నుండి బయటికి వెళ్లాలన్న అక్కడ నిలబడే పరిస్థితి లేదు విపరీతంగా దుర్వాసన వస్తుందని బృందావన కాలనీ వాసులు సోమవారం రోజు ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డి.వేణు కి ఫిర్యాదు దరఖాస్తు ఇచ్చారు. ఈ సందర్భంగా బృందావన కాలనీవాసులు మాట్లాడుతూ రైస్ మిల్స్ నుండి వచ్చే వ్యర్థ జలాలు , బూడిద పొగ కారణంగా అనారోగ్యాల బారిన పడుతున్నామని ఒకరికి క్యాన్సర్ కూడా వచ్చిందని , పిల్లలకు జ్వరాలు వస్తున్నాయని ఈ విషయంపై పలుమార్లు అధికారులకు తెలిపిన ఎవరు పట్టించుకోవడంలేదని ముఖ్యంగా పెద్దపల్లి పట్టణ మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేశం కి ఫిర్యాదు చేసిన ఇంతవరకు ఎలాంటి చర్యలు చేపట్టలేదని తెలిపారు.బృందావన కాలనీ లో నివాసముంటున్న అడ్వకేట్ కుమ్మం.సంతోష్ మాట్లాడుతూ మేము ఈ కాలనీలో ఉండాలా ? వెళ్లాలా ? అన్న పరిస్థితి ఏర్పడిందని రైస్ మిల్స్ నుండి వచ్చే బూడిద పొగ వ్యర్థ జలాల విడుదల కాలనీవాసులు అనారోగ్యాల బారిన పడుతున్నారని అనేక వ్యాధులు రోగాలు వచ్చే అవకాశం ఉందని , రైస్ మిల్స్ కారణంగా మేము ప్రశాంతంగా జీవించలేకపోతున్నామని సంబంధిత శాఖ అధికారులు ఇప్పటికైనా స్పందించి రైస్ మిల్స్ నుండి వెలువడే వ్యర్థాలు ,బూడిద, పొగ నుండి బృందావని కాలనీ ప్రజలను కాపాడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తోట కనకయ్య, మిట్టపల్లి శ్రీనివాస్, శేఖర్, రవీందర్ రెడ్డి, కృష్ణారెడ్డి, టి. మల్లేష్ , కామ రాజయ్య, జయంతి తిరుపతి, వెంకట్ రెడ్డి, యాదగిరి, సతీష్, శంకర్, మధు, లక్ష్మీనారాయణ, బషీరుద్దీన్, కృష్ణ, రాజేశం, ఎల్ రవి, గట్టయ్య, ఏ. శ్రీనివాస్, సలీం, మోహన్, బాల్ రెడ్డి, సుప్రజ, రామచందర్, మొగిలి, చారి, దేవేందర్ రెడ్డి, లక్ష్మి, అహ్మద్ జానీ, నర్సయ్య, సమ్మిరెడ్డి, విట్టల్, లచ్చన్న పాల్గొన్నారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
మంగళవారం
29 జూలై 2025


# శ్రీనివాస కల్యాణోత్సవాలకు విధి, విధానాలు రూపొందించండి

## టిటిడి ఈవో జె. శ్యామలరావు



**నేటి సాక్షి తిరుపతి జిల్లా (బాదూరు బాల) :** శ్రీనివాస కల్యాణోత్సవాలను టిటిడి మరింత పటిష్టాత్మకంగా నిర్వహించేందుకు విధి, విధానాలు రూపొందించాలని టిటిడి ఈవో శ్రీ జె. శ్యామల రావు అధికారులను ఆదేశించారు. టిటిడి పరిపాలనా భవనంలోని ఈవో ఛాంబర్ లో టిటిడి అదనపు ఈవో సిహెచ్ వెంకయ్య చౌదరి, జేఈవో వి. వీరబ్రహ్మంలతో కలిసి అధికారులతో ఈవో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ, కలియుగ దైవం శ్రీనివాసుడి వైభవాన్ని మరింత విశ్వ వ్యాప్తం చేసేందుకు శ్రీనివాస కల్యాణోత్సవాలను చేపడుతున్నారని, టిటిడి ప్రతిష్ట మరింత పెంచేలా కల్యాణోత్సవాల నిర్వహణకు నివేదిక రూపొందించాలని కల్యాణోత్సవం ప్రాజెక్ట్ అధికారులను ఈవో ఆదేశించారు. శ్రీనివాస కల్యాణోత్సవాలను వ్యాపార దృక్పథంతో కాకుండా భక్తి భావంతో నిర్వహించే సంస్థలు, నిర్వహణ వ్యక్తుల ఎంపిక , ఏ ప్రాంతంలో కల్యాణోత్సవం నిర్వహిస్తున్నారు, ఆర్థిక, న్యాయపరమైన తదితర అంశాలపై ముందుగా ఎంవోయూ చేసుకునేలా పటిష్ట నియమాళిని రూపొందించాలన్నారు. ఇప్పటికే ఏపీ ఎన్ఆర్టీ ఆధ్వర్యంలో కల్యాణోత్సవాలను విదేశాల్లో నిర్వహిస్తున్న క్రమంలో ప్రణాళికా బద్ధంగా శ్రీనివాస కల్యాణాల నిర్వహణకు చర్యలు తీసుకోవాలని సూచించారు. విదేశాల్లో కల్యాణోత్సవాల నిర్వహణలో చేయవలసిన పనులు, చేయరాని పనుల జాబితాను రూపొందించి, అందుకు అనుగుణంగా పటిష్టంగా నిర్వహణకు నిబంధనలు తయారు చేయాలన్నారు. అనంతరం తిరుమలలో వ్యర్థాల నిర్వహణపై సమీక్ష నిర్వహించిన ఈవో, వ్యర్థాల నిర్వహణలో టెండర్ ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సీఈ టివి సత్యనారాయణ, డిపిపి సెక్రటరీ శ్రీరామ్ రఘునాథ్, డిప్యూటీ ఈవోలు గోవిందరాజన్, సోమన్నారయణ తదితర అధికారులు పాల్గొన్నారు.

# బంగారు కుటుంబాల ఎంపిక పారదర్శకంగా చేపట్టండి

- పి4 సర్వేలో బంగారు కుటుంబాల ఎంపిక పారదర్శకంగా చేపట్టండి.
- కమిషనర్ ఎన్.మౌర్య



**నేటి సాక్షి తిరుపతి జిల్లా (బాదూరు బాల) :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పి4 సర్వే ను బంగారు కుటుంబాల ఎంపికలో పారదర్శకంగా వేగవంతం నిర్వహించాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య అధికారులు, సచివాలయ సిబ్బందిని ఆదేశించారు. బంగారు కుటుంబాలు, మార్గదర్శిల ఎంపిక పై సోమవారం స్థానిక కచ్చపి ఆడిటోరియం నందు నగరపాలక సంస్థ అధికారులు, సచివాలయ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ పి4 సర్వే పారదర్శకంగా నిర్వహించాలని అన్నారు. ఎంపిక చేసిన వారిని, తొలగించిన వారి వివరాలను రికార్డు చేయాలని అన్నారు. బంగారు కుటుంబాల ఎంపికలో ఎక్కడా అవకతవకలకు పాల్పడకుండా తగు చర్యలు తీసుకోవాలని అన్నారు. బంగారు కుటుంబాలకు సాయం అందించే మార్గదర్శకులను కూడా ఎంపిక చేయాలని అన్నారు. అలాగే నగరంలో పారిశుద్ధ్యం మరింత మెరుగ్గా చేపట్టాలని పారిశుద్ధ్య విభాగ అధికారులు, సిబ్బందిని ఆదేశించారు. అలాగే నగరంలో వివిధ రకాల పన్నులను సకాలంలో వసూలు చేయాలని అన్నారు. సచివాలయ సిబ్బంది అందరూ తమ తమ పరిధిలో పన్నుల వసూళు ృ వేగంగా ఆచేపట్టాలని అన్నారు. ముఖ్యంగా ఖాళీ స్థలాలకు పన్నులు వేయాలని అన్నారు. సచివాలయ సిబ్బంది సమన్వయం చేసుకుని పనిచేసి నగర అభివృద్ధికి కృషి చేయాలని అన్నారు. ఈ సమావేశంలో అదనపు కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి, డిప్యూటీ కమిషనర్ అమరయ్య, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, రెవెన్యూ అధికారులు సేతు మాధవ్, రవి, డీసీపీ ఖాన్, వెటర్నరీ ఆఫీసర్ డాక్టర్ నాగేంద్ర, హార్టికల్చర్ ఆఫీసర్ హరికృష్ణ, ఫైర్ ఆఫీసర్ శ్రీనివాసులు, మార్గదర్శకులైన అమర రాజా సంస్థ, తిరుపతి ఛాంబర్ ఆఫ్ కామర్స్, తిరుపతి మొబైల్స్ అసోసియేషన్ సభ్యులు, కాంట్రాక్టర్లు, చిల్లీస్ గ్రూప్ ఆఫ్ హెూటల్ ప్రతినిధులు, నర్సింగ్ హెూమ్ అసోసియేషన్ మెంబెర్స్, ఇండియన్ మెడికల్ అసోసియేషన్, తిరుపతి ఇంజనీరింగ్ అండ్ ప్లానర్స్ అసోసియేషన్ ప్రతినిధులు మార్గదర్శకులు పాల్గొన్నారు.

# అర్జీలు పునరావృతం కాకుండా శాశ్వత పరిష్కారం చూపాలి

- ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమంలో సమస్యలు వెల్లబుచ్చుకున్న 60 మంది అర్జీ దారులు-జిల్లా ఎస్పీ తుషార్ డూడి



**నేటి సాక్షి ప్రతినిధి, (బాపట్ల జిల్లా)జూలై28:** అర్జీలు పునరావృతం కాకుండా శాశ్వత పరిష్కారం చూపాలని జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఐపీఎస్ పోలీస్ అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ నిర్వహించారు. తమ సమస్యలను వెల్లబుచ్చుకోవడానికి జిల్లా పోలీస్ కార్యాలయానికి వచ్చిన అర్జీదారుల సమస్యలను ఎస్పీ స్వయంగా విని, వారు ఇచ్చిన అర్జీలను పరిశీలించారు. సంబంధిత పోలీసు అధికారులతో ఫోన్లో మాట్లాడి అర్జీదారుల సమస్యలను చట్ట పరిధిలో విచారించి నిర్ణిత గడువులోగా పరిష్కారం చూపాలన్నారు. వివిధ సమస్యలతో పోలీస్ కార్యాలయాలకు వచ్చే బాధితులకు భరోసాగా పోలీస్ శాఖ ఉండాలన్నారు. వారి సమస్యలను చట్ట పరిధిలో విచారించి పరిష్కారం చూపాలన్నారు. అర్జీలు మరల మరల పునరావృతం కాకుండా పూర్తి స్థాయిలో విచారించి శాశ్వతంగా పరిష్కారం చూపాలని ఎస్పీ పోలీస్ అధికారులను ఆదేశించారు. సోమవారం నిర్వహించిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమంలో కుటుంబ కలహాలు, అత్తారింటి వేధింపులు, ఆస్తితగాదాలు, భూ వివాదాలు, ఆర్థిక లావాదేవీ మోసాలు, ఇతర పలు సమస్యలతో మొత్తం 60 మంది అర్జీలను అందజేసినారు. ఈ కార్యక్రమంలో బాపట్ల డిఎస్పి రామాంజనేయులు, చీరాల డిఎస్పి మోయిన్, రేపల్లె డిఎస్పి శ్రీనివాసరావు, పి.జి.ఆర్.ఎస్ సెల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు ఇతర పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

# బర్లీ రైతుల కోసమే పొగాకు కొనుగోలు కేంద్రాలు

- గుళ్ళపల్లిలో కొనుగోలు కేంద్రం ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే ఏలూరి



**నేటి సాక్షి ప్రతినిధి, బాపట్ల జిల్లా,(పర్చూరు) జూలై28 :** బర్లీ రైతులను ఆదుకునేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు సారధ్యంలో కూటమి ప్రభుత్వం ముందుకొచ్చి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి రైతులకు అండగా నిలిచిందని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పేర్కొన్నారు. సోమవారం గుళ్ళపల్లి గ్రామంలో నూతన బర్లీ కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే ఏలూరి ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులను కంపెనీలు నమ్మించి నిలువునా మోసం చేశాయన్నారు. కంపెనీలు కొనక ధర లేక రైతులు తీవ్రంగా నష్టపోయారన్నారు. సమస్య తీవ్రతను గ్రహించిన కూటమి ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకుని పొగాకు బోర్డు పరిధిలో లేని నల్లబర్లీ పొగాకును కొనుగోలు చేసేలా చర్యలు తీసుకుందని పేర్కొన్నారు. దీనిలో భాగంగా ఇంకొల్లు మండలానికి సంబంధించిన రైతుల పొగాకు పంటను అమ్ముకునేందుకు వీలుగా గుళ్ళపల్లి లో నూతన కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. రైతులు పొగాకు విక్రయాలలో తేమ శాతం 20% లోపు ఉండే విధంగా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఎమ్మెల్యే ఏలూరి తెలిపారు. మార్క్ ఫెడ్ ఎండీ కరుణ శ్రీ మాట్లాడుతూ గుళ్ళపల్లి లో 15వ పొగాకు కొనుగోలు కేంద్రం ఈరోజు ప్రారంభించడం జరిగింది. 25 మంది రైతులవి, 500 చెక్కులను కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. మొదటగా 20 క్వింటాళ్ల పొగాకు ఉన్న చిన్న, సన్నకారు రైతుల దగ్గర నుంచి కొనుగోలు చేయడం జరుగుతుందన్నారు. ఇలా ప్రతి రైతు దగ్గర నుంచి 20 క్వింటాళ్ల చొప్పున కొనుగోలు చేసిన తర్వాత, అంతకంటే ఎక్కువ ఉన్న రైతుల దగ్గర నుంచి మరల కొనుగోలు చేస్తామన్నారు. మార్కెట్ కమిటీ చైర్మన్ గుంజి వెంకటరావు ఎమ్మెల్యే ఏలూరి పొగాకు సమస్య మీద ప్రత్యేక చొరవ తీసుకుని సీఎం చంద్రబాబు దగ్గరికి, మంత్రుల దగ్గరికి, అధికారుల దగ్గరకు గత మూడు నెలల నుంచి ఇంటి పట్టున లేకుండా తిరుగుతూనే ఉన్నారన్నారు. పొగాకు రైతుల సమస్యను తన సమస్యగా భావించి ప్రభుత్వంతో మాట్లాడి మార్క్ఫెడ్ ద్వారా పొగాకు కొనుగోలుకు శ్రీకారం చుట్టి రైతులకు మేలు చేద్దామని నిరంతరం పరితపిస్తున్న వ్యక్తి ఎమ్మెల్యే ఏలూరి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో మండల పార్టీ అధ్యక్షుడు నాయుడు హనుమంతరావు, పిఎసిఎస్ అధ్యక్షులు కర్రీ శ్రీనివాసరావు, సుబ్బారావు, రాంబాబు, నాయకులు వెంకట్రావు, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ భవాని శంభులింగేశ్వర స్వామి ఆలయానికి 'శ్రావణ'శోభ

## తెల్లవారుజాము నుంచే ప్రత్యేక పూజలు



**నేటి సాక్షి ప్రతినిధి, రుద్రంగి : ( కోక్కుల వంశీ ) :** శ్రావణ మాసం ప్రారంభంకావడంతో సోమవారం రుద్రంగి మండలం మానాల గ్రామంలోని శ్రీ భవాని శంభులింగేశ్వర స్వామి ఆలయం భక్తులతో కిటకిటలాడింది. శ్రావణ మొదటి సోమ వారమే కావడంతో ఆలయానికి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. శ్రావణ సోమవారం సందర్భంగా తెల్లవారుజామునే స్వామి వారికి రుద్రాభిషేకాలు, బిల్వార్చన, పంచామృతాభిషేకం, అలంకరణ, ప్రత్యేకమైన పూజలను అర్చక స్వామి ఉపేందర్ నిర్వహించారు. భక్తుల శివనామ స్మరణతో శ్రీ భవాని శంభులింగేశ్వర స్వామి ఆలయం మార్మోగింది.

# పల్లె పల్లె కు కాంగ్రెస్ జెండా



**నేటి సాక్షి, కొడిమ్యాల జూలై :28 :** పల్లె పల్లెకు కాంగ్రెస్ జెండా సబ్బన్న వర్గాలకు అండ కార్యక్రమాన్ని సోమవారం కొడిమ్యాల మండలం గౌరపూర్, నర్సింహులపల్లి లో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జెండా ఎగురావేశారు ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన పథకాలను ప్రజలలోకి తీసుకెళ్లాలని రాబోవు స్థానిక ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించి ప్రతి పల్లెలో కాంగ్రెస్ జెండా ఎగురాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు చిలువెరీ నారాయణ గౌడ్ ప్యాక్స్ ఛైర్మెన్లు బండ రవీందర్ రెడ్డి, మెన్నేని రాజనర్సింగరావు మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు గడ్డం జీవన్ రెడ్డి నాయకులు గుడి మల్లిఖార్జున్ రెడ్డి, కాడారి మల్లేశం, పిడుగు ప్రభాకర్ రెడ్డి, రాజమల్లు, మ్యాక రమేష్, కాసాని మల్లేశం, లచ్చన్న,గడ్డమిది గంగయ్య,అనుమడ్ల అజయ్,గాజుల అజయ్ గౌడ్, వినోద్ రెడ్డి, విజయ్,గోల్కొండ రాజు, లడ్డు, వినోద్ రెడ్డి,వంశీ, జలందర్, సంతోష్,తిరుపతి, మధు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్యవైశ్య సంఘం నూతన అధ్యక్షునిగా దారం వెంకట్ రాజ్



**నేటి సాక్షి ఉప్పల్ జులై 28 :** వెంకటరెడ్డి నగర్ ఆర్య వైశ్య సంఘం అధ్యక్షులు గా దారం వెంకట్ రాజ్ గుప్తా ఎన్నికైన సందర్భంగా ఆర్యవైశ్య సంఘం నాయకులు శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారుఅనంతరం దారం వెంకట్ రాజ్ గుప్త మాట్లాడుతూ అధ్యక్షునిగా ఎన్నుకున్నందుకు సంఘం ప్రతినిధులందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలిపారు ఆర్యవైశ్య సంఘం అభివృద్ధి కోసం నా వంతు సహాయ సహకారం చేస్తానని తెలిపారు ఈ కార్యక్రమంలో బొనగిరి శ్రీనివాస్ గుప్త, సంభు పాండయ్య గుప్త, జైని నాగయ్య గుప్తా ,జిల్లా రవీందర్ గుప్త, పల్లేర్ల బిక్షపతి గుప్తా, కొత్తపల్లి రమేష్ గుప్త, ప్రకాష్ గుప్తా, జిల్లా హరిబాబు గుప్త,బోనగిరి శ్రవణ్,గుప్త, రాచూరి జంగయ్య గుప్త, మరియు ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## పులివర్తి లక్ష్మీ భారతికి నివాళులు అర్పించిన మాజీ ఎమ్మెల్యే

**ఎమ్మెల్యే పులివర్తి నాని ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే రెడ్డివారి రాజశేఖర్ రెడ్డి.**



**నేటి సాక్షి తిరుపతి జిల్లా (బాదూరు బాల)పాకాల :** చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని గారి మాతృమూర్తి, దివంగత శ్రీమతి పులివర్తి లక్ష్మీ భారతి గారికి నివాళులర్పించేందుకు పాకాల మండలం, అదేనపల్లి పంచాయతీ పరిధిలోని పులివర్తివారిపల్లి గ్రామానికి చేరుకున్న మాజీ ఎమ్మెల్యే రెడ్డివారి రాజశేఖర్ రెడ్డి.పులివర్తి లక్ష్మీ భారతి గారి చిత్రపటానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించి నివాళులు అర్పించిన మాజీ ఎమ్మెల్యే రెడ్డివారి రాజశేఖర్ రెడ్డి. అనంతరం పులివర్తి నాని కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యంగా ఉండాలని తెలిపిన మాజీ ఎమ్మెల్యే రెడ్డివారి రాజశేఖర్ రెడ్డి .

## దేవరకద్ర మాజీ సర్పంచ్ మృతి



**నేటి సాక్షి, దేవరకద్ర జులై 28 :** మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర మాజీ సర్పంచ్ కొండ సుధాకర్ రెడ్డి సోమవారం సాయంత్రం మృతి చెందారు. గత కొన్ని రోజులుగా సుధాకర్ రెడ్డి అనారోగ్యానికి గురై హైదరాబాద్ లోని ఓ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. అయితే పరిస్థితి విషమించడంతో సుధాకర్ రెడ్డి మృతి చెందారు. అయితే కొండ సుధాకర్ రెడ్డి కి స్థానికంగా బాగా రాజకీయ చరిత్ర ఉంది. సింగిల్ విండో వ్యవస్థ ప్రారంభంలో దేవరకద్ర సింగిల్ విండో మొట్టమొదటి చైర్మన్ గా కొండ సుధాకర్ రెడ్డి పని చేశారు. ఆ తర్వాత దేవరకద్ర సర్పంచ్ గా కూడా పనిచేశారు. అలాగే దేవరకద్ర వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా కూడా ఆయన పని చేశారు. అంతేకాకుండా మన్యం కొండ నేచర్ క్లబ్ సభ్యుడుగా కూడా ఆయన పని చేశారు. అందరితో కలిసిమెలిసి ఉండే కొండ సుధాకర్ రెడ్డి లేదన్న విషయాన్ని పట్టణ ప్రజలు జీర్ణించుకోలేకపోతున్నారు. మృతి చెందిన కొండ సుధాకర్ రెడ్డి ఆత్మకు శాంతి చేకూరడంతో పాటు ఆయన కుటుంబ సభ్యులకు ఆ దేవుడు ధైర్యాన్ని ప్రసాదించాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

## నేడు దేవరకద్ర ఎమ్మెల్యే పర్యటన



**నేటి సాక్షి, దేవరకద్ర జులై 28 :** మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గ పరిధిలోని కొత్తకోట మండలంలో మంగళవారం దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి (జిఎంఆర్) పర్యటించనున్నారు. ఈ సందర్భంగా ముందుగా ఉదయం 10 గంటలకు కొత్తకోట మండలం కానాయపల్లి గ్రామంలో ప్రాథమిక పాఠశాల నూతన భవనం ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొంటారు. అలాగే 10:30 గంటలకు కొత్తకోట మున్సిపాలిటీ కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవం-ణలో మహిళా సంఘాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఫుడ్ ఫెస్టివల్ లో పాల్గొంటారు. అనంతరం మున్సిపాలిటీ శానిటేషన్ కార్మికులకు, శానిటేషన్ కిట్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని, తదనంతరం వనమహోత్సవం లో భాగంగా నిర్వహిస్తున్న మొక్కల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొంటారు. మధ్యాహ్నం 12-30 గంటలకు బిపిఆర్ గార్డెన్ లో కొత్తకోట మండల & మున్సిపాలిటీ ప్రజలకు రేషన్ కార్డులు, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ కార్యక్రమంలో కూడా ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి పాల్గొంటారు. కావున ఈ కార్యక్రమంలో కొత్తకోట మండల & మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, బిసి, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, సేవాదళ్, యూత్ కాంగ్రెస్, ఎన్ ఎస్ యు ఐ, మహిళ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు అధిక సంఖ్యలో హాజరుకావాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు కోరారు.

## ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

**ఎమ్మెల్సీ దండేవిఠల్**



**నేటి సాక్షి కొమురం భీం ఆసిఫాబాద్.ప్రతినిధి జులై 28:** సిర్పూర్ నియోజక వర్గ కేంద్రంలోని రైతు వేదికలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎమ్మెల్సీ దండే విఠల్ .జిల్లా కలెక్టర్ .వెంకటేష్ దోత్రే జెయింట్ కలెక్టర్ డేవిడ్ .సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా .తో కలసి నూతన రేషన్ కార్డుల లబ్ధిదారులకు పంపిణీ చేసిన సందర్భంగా ఎమ్మెల్సీ . మాట్లాడుతూ. గత 10 ఏళ్ల పాటు అధికారంలో ఉన్న ప్రభుత్వం పేదలకు రేషన్ కార్డులు ఇవ్వకుండా జాప్యం చేసిందన్నారు. నేడు ప్రజ ప్రయోజనాలకు అనుగుణంగా ప్రజా ప్రభుత్వం పని చేస్తోందని తెలిపారు. అర్హులైన ప్రతి పేదవాడికి రేషన్ కార్డులు వస్తాయన్నారు పేద కుటుంబాల ఆర్థిక భారాన్ని తగ్గించడం కోసం ప్రజా ప్రభుత్వం నిత్యం పాటు పడుతోందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో తాజా మాజీ ప్రజా ప్రతినిధులు అధికారులు నాయకులు తదితరులు పాల్గొన్నారు

## గంజాయి కేసులో ముగ్గురు ముద్దాయిలకు జైలు శిక్ష

- **పోలీస్ అధికారులు, సిబ్బందిని అభినందించిన జిల్లా ఎస్పీ తుషార్ డూడి**

**నేటి సాక్షి ప్రతినిధి, (బాపట్ల జిల్లా)జూలై28 :** బాపట్ల జిల్లా కర్లపాలెం గ్రామంలోని రాజీవ్ నగర్ రోడ్డులోని మత్స్య మార్కెట్ సమీపంలో ఒక ఇంటిలో దాసరి శ్రీనివాసరావు, తొకల పిచ్చయ్య అను ముద్దాయిలు గంజాయి విక్రయిస్తున్నారనే సమాచారంతో 2014 సంవత్సరం డిసెంబర్ 30 న అప్పటి బాపట్ల రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ వి.మల్లికార్జున రావు, కర్లపాలెం పోలీస్ సిబ్బంది ముద్దాయిలను అరెస్ట్ చేసినారు. ముద్దాయిలు ఇచ్చిన సమాచారం ఆధారంగా గంజాయి సరఫరా చేస్తున్న తూర్పు గోదావరి జిల్లా ఏలూరు పట్టణానికి చెందిన గాలం పాపారావు, విశాఖపట్నం జిల్లా రోల్లగుంట మండలం చెన్నగోపాలపట్నం గ్రామంకు చెందిన పోతురాజు అప్పలనాయుడు లను అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించారు. వీరి నుండి భారీ మొత్తంలో గంజాయి స్వాధీనం చేసుకోవడం జరిగింది.గుంటూరు ప్రథమ అదనపు జిల్లా న్యాయస్థానంలో కేసు విచారణకు రావడంతో జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఐపీఎస్ ఆదేశాల మేరకు బాపట్ల రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ హరికృష్ణ, కర్లపాలెం ఎస్సై రవీంద్ర లు కేసు ట్రైన్ ను ఎప్పటికప్పుడు పర్యవేక్షించుకుంటూ, సరైన రీతిలో సాక్ష్యం చెప్పే విధంగా సాక్షులకు తర్ఫీదు ఇవ్వగా కోర్టు విధులు నిర్వహించిన కానిస్టేబుల్ కె.శివాజీ సాక్షులను సకాలంలో కోర్టు వారి ఎదుట హాజరు పరచగా ఏపీపీ బి.కోటేశ్వరరావు సరైన రీతిలో వాదనలు వినిపించినారు. కేసు దర్యాప్తు, సాక్షుల వాంగ్మూలం, పోలీస్ అధికారులు సేకరించిన భౌతిక సాక్షాదారాలు, నిపుణుల నివేదికల ఆధారంగా Ist ఏ డి జె కోర్టు న్యాయమూర్తి వి .ఎల్ .ఏ సత్యవతి ఏ 1 ముద్దాయి దాసరి శ్రీనివాసరావు s/o సాంబయ్య కు ఒక సంవత్సరం జైలు శిక్ష మరియు రూ.10,000/- జరిమానా. ఏ 3 ముద్దాయి గాలం పాపారావు s/o బాబూరావు కు 4 సంవత్సరము జైలు శిక్ష మరియు చరో రూ.10,000/- నగదు జరిమానా, ఏ 4. ముద్దాయి పోతురాజు అప్పలనాయుడు s/o రాజాబాబు కు 4 సంవత్సరము జైలు శిక్ష మరియు చెరో రూ.10,000/- నగదు జరిమానా విధిస్తూ సోమవారం ఈ కార్యక్రమంలో వెలువరించినారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ తుషార్ డూడి మాట్లాడుతూ డ్రగ్స్ నియంత్రణపై పోలీస్ శాఖ శూన్య సహన విధానం Zero Tolerance పాటిస్తున్నదన్నారు. యువత భవిష్యత్‌ను దెబ్బతీసే గంజాయి ఇతర మత్తు పదార్థాలను ఎవరైనా కలిగి ఉన్న రవాణా, విక్రయాలకు పాల్పడిన చర్యలు తీవ్రంగా ఉ ంటాయని హెచ్చరించారు. గతంలో గంజాయి కేసులలో పట్టుబడిన వారు, వారి ప్రవర్తనను మార్చుకొని యడల



పిడి చట్టం ప్రయోగించడానికి కూడా వెనకాడబోమని హెచ్చరించారు.కర్లపాలెం గంజాయి కేసులోని ముద్దాయిలకు జైలు శిక్ష పడే విధంగా చర్యలు తీసుకున్న పోలీస్ అధికారులను, కోర్టు విధులు నిర్వహించే సిబ్బందిని జిల్లా ఎస్పీ అభినందించారు.

## నిబంధనలు ప్రకారం టెండర్ల నమోదు చేయాలి

- **జిల్లా స్థాయి కోడి గుడ్ల ప్రోక్యూర్ మెంట్ పై నిర్వహించిన ప్రీ బిడ్ సమావేశంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**



**నేటి సాక్షి ప్రతినిధి,రాజన్న సిరిసిల్ల : ( కోక్కుల వంశీ ) :** రాజన్న సిరిసిల్ల జిల్లాలోని అంగన్వాడి కేంద్రాలు రెసిడెన్షియల్ విద్యాసంస్థలకు అవసరమైన కోడిగుడ్ల సరఫరా చేసేందుకు నిబంధనలు ప్రకారం టెండర్ దాఖలు చేయాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ అన్నారు.సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో జిల్లా స్థాయి కోడి గుడ్ల ప్రోక్యూర్ మెంట్ పై నిర్వహించిన ప్రీ బిడ్ సమావేశంలో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ పాల్గొన్నారు.ఒక సంవత్సరం పాటు కోడిగుడ్ల సరఫరా టెండర్ ప్రక్రియ పై జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి వివరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ఝ మాట్లాడుతూ, జిల్లాలో ఉన్న అంగన్వాడీ కేంద్రాలు, రెసిడెన్షియల్ విద్యాసంస్థలకు ( ఎస్సి,ఎస్టీ, బీసి, మైనారిటీ కేజీబీవీ....)మధ్యాహ్న భోజన పథకం మినహాయించి ఒక సంవత్సరం పాటు అవసరమైన కోడి గుడ్లు ప్రమాణాల ప్రకారం సరఫరా చేసేందుకు టెండర్ ప్రక్రియ నిర్వహిస్తున్నామని కలెక్టర్ తెలిపారు.కోడిగుడ్ల సరఫరా టెండర్ ను దాఖలు చేయాలంటే తెలంగాణలోని కోళ్ల ఫారం గల పౌల్ట్రీ రైతులు గత 3 సంవత్సరాల ఓనర్ షిప్ (2022-25) చూపించే టెండర్లలో పాల్గొనే అవకాశం ఉంటుందని, లీజ్ కోళ్ల ఫారంకు అర్హత లేదని, ఆగ్ మార్క్ సర్టిఫికేషన్ ఉండాలని, ఒక హెకోళ్ల ఫారం 8 జిల్లాల వరకు దరఖాస్తు చేసుకోవచ్చని, టెండర్ డాక్యుమెంట్ లో ఉన్న గుడ్లలో కనీసం 40 శాతం వరకు సొంతంగా కోళ్ల ఫారం నుంచి ఉత్పత్తి చేయాలని మిగిలినవి పౌల్ట్రీ రైతుల నుంచి జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి సర్టిఫికేషన తో టై అప్ చేసుకోవచ్చని అన్నారు.టెండర్ దాఖలు చేసే పౌల్ట్రీ రైతులకు గత మూడు సంవత్సరాలలోహా ఒక సంవత్సరంలో ఐదు కోట్ల రూపాయల విలువగల గుడ్లు సరఫరా చేసిన అనుభవం ఉండాలని, వార్షిక టర్న్ ఓవర్ 4 కోట్ల పైగా ఉండాలని, అవసరమైన లైసెన్సులు ఉండాలని అన్నారు.రాజన్న సిరిసిల్ల జిల్లాలో సంవత్సరం పాటు అవసరమైన కోటి 34 లక్షల 6 వేల 730 కోడిగుడ్లు సుమారుగా అవసరం ఉ న్నాయని, ప్రతి కోడి గుడ్డుకు 7 రూపాయల చొప్పున నెక్ NECC రేట్స్ ప్రకారం ప్రభుత్వం చెల్లింపు చేస్తుందని, వీటీ పంపిణీకి ఆసక్తి, అర్హత గల వారు నాన్ రిఫండబుల్ డీడీ 10 వేల రూపాయలు జిల్లా ఎస్సీ అభివృద్ధి అధికారి రాజన్న సిరిసిల్ల పేరు మీద డిడి తీసి టెండర్ దాఖలు చేయాలని, టెండర్ దక్కిన వారు 1% ఈ.ఎం.డీ క్రింద 9 లక్షల 38 వేల 471 రూపాయలు చెల్లించాల్సి ఉ ంటుందని అన్నారు.కోడిగుడ్ల సరఫరా టెండర్ బిడ్ డాక్యుమెంట్ జూలై 29 లోపు డౌన్ లోడ్ చేసుకొని ఆగస్టు 7,2025 సాయంత్రం 4 గంటల లోపు ఆన్ లైన్ లో, ఆగస్టు 8,2205 సాయంత్రం 4 గంటల లోపు కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హల్ నందు టెండర్ డాక్యుమెంట్లు హార్డ్ కాపీలు సమర్పించాలని కలెక్టర్ తెలిపారు. కలెక్టరేట్ సమావేశం మందిరంలో ఆగస్టు 12న టెక్నికల్ బెడ్, 13న ఫైనల్ బెడ్ ఓపెనింగ్ ఉంటుందని పేర్కొన్నారు.టెండర్లను ఆన్ లైన్ లో ఈ - టెండరింగ్ ప్లాట్ ఫామ్ లో మాత్రమే నమోదు చేయాలని, ఆఫ్ లైన్ విధానంలో అనుమతించడం లేదని అన్నారు. టెండర్ దాఖలు సమయంలో తప్పుడు సమాచారం అందిస్తే సదరు టెండర్ నుహాపి క్షణంలోనైనా రద్దు చేయడమే కాకుండా బిడ్డను బ్లాక్ లిస్ట్ చేయడం జరుగుతుందని, క్రిమినల్ ప్రాసీక్యూషన్ కూడా చేస్తామని అన్నారు.ఈ సమావేశంలో జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి రవీందర్ రెడ్డి, జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి రాజ మనోహర్ రావు, జిల్లా విద్యాధికారి వినోద్ కుమార్, జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీరాజం, ఆయా విద్యాలయాల బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణితో సమస్యల పరిష్కారం

**కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**

**ప్రజావాణికి మొత్తం 204 దరఖాస్తులు**

**నేటి సాక్షి ప్రతినిధి, రాజన్న సిరిసిల్ల : ( కోక్కుల వంశీ ) :** ప్రజావాణితో సమస్యలకు పరిష్కారం లభిస్తుందని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తెలిపారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో సోమవారం ప్రజావాణి నిర్వహించి ప్రజల నుంచి కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సోమవారం అర్జీలు స్వీకరించారు. అనంతరం ఆయా సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు వచ్చాయి.రెవెన్యూ శాఖకు 69, హౌసింగ్ శాఖకు 48, డీఆర్డీఓకు 28,ఎస్ డీ సీ కి 9, మున్సిపల్ కమిషనర్ సిరిసిల్లకు 8, జిల్లా పంచాయతీ అధికారి 7, జిల్లా విద్యాధికారికి 6, సెస్, జిల్లా ఉపాధి కల్పన శాఖకు నాలుగు చొప్పున, మైన్స్, జిల్లా వైద్యాధికారి, డీసీ ఎస్ ఓ, జిల్లా సంక్షేమ అధికారి, ఎస్ డీ ఎస్ ఎల్ ఆర్, హ్యాండ్లూమ్స్ అండ్ టెక్స్టైల్స్, జిల్లా నీటి పారుదల శాఖ అధికారి, ఎస్పీ ఆఫీస్ కు రెండు చొప్పున, ఎక్సైజ్ శాఖ, అటవీ శాఖ, ఈఓ ఎస్ ఆర్ ఆర్ టెంపుల్ వేములవాడ, ఎస్ సీ కార్పొరేషన్, సీ పీ ఓ కు ఒకటి చొప్పున వచ్చాయి.కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) గడ్డం నగేష్, జడ్పీ సీఈవో వినోద్ కుమార్, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## కెసిఆర్ సంక్షేమ పథకాలను కాంగ్రెస్ విస్మరిస్తుంది

- **బిఆర్ఎస్ సీనియర్ నేత రాజు**

**నేటి సాక్షి ప్రతినిధి, చందుర్తి ( సతీష్ ) :** బిఆర్ఎస్ సీనియర్ నేత ఈర్లపల్లి రాజు ఆధ్వర్యంలో చందుర్తి మండలంలోని మల్యాల గ్రామంలో కెటీఆర్ జన్మదినం సందర్భంగా బాలింతలకు కెసిఆర్ కిట్లను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం కెసిఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను విస్మరిస్తోందని ఆరోపించారు. కెసిఆర్ పాలనలో ప్రసూతి మాతలకు కిట్లు, 12వేలు నగదు అందించారన్నారు. “కాంగ్రెస్ ప్రభుత్వం మాటలతో పరిపాలిస్తోంది, కానీ ప్రజలు ప్రతిస్పందనలో తగిన బుద్ధిచెప్పుతారు,” అని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లక్ష్మీనారాయణ, నాయకులు పడిగల శ్రీనివాస్, నగరం శంకర్, మోత్కుపల్లి రాజమల్లు, బోదాసు గంగయ్య, ఐరిని రవి తదితరులు పాల్గొన్నారు.



# భవాని శంభులింగేశ్వర స్వామి ఆలయానికి 'శ్రావణ' శోభ

- తెల్లవారుజాము నుంచే ప్రత్యేక పూజలు..
- భక్తులతో కిటకిటలాడిన ఆలయం..



శ్రావణ మాసం ప్రారంభంకావడంతో సోమవారం రుద్రంగి మండలం మానాల గ్రామంలోని భవాని శంభులింగేశ్వర స్వామి ఆలయం భక్తులతో కిటకిటలాడింది. శ్రావణ మొదటి సోమవారం కావడంతో ఆలయానికి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. శ్రావణ సోమవారం సందర్భంగా తెల్లవారుజామునే స్వామి వారికి రుద్రాభిషేకాలు, బిల్వార్చన, పంచామృతాభిషేకం, అలంకరణ, ప్రత్యేకమైన పూజలను అర్చక స్వామి ఉపేందర్ నిర్వహించారు. భక్తుల శివనామస్మరణతో శ్రీ భవాని శంభులింగేశ్వర స్వామి ఆలయం మార్మోగింది.

- నేటి సాక్షి ప్రతినిధి, రుద్రంగి ( కోక్కుల వంశీ ):

# బీజేపీ నేతలు ఒక్క స్కూల్ నిర్మించారా?

**ఎంఐఎం నాయకులు చేసిన సైకిళ్ల పంపిణీ చూసి బండి సంజయ్ కాపీ కొట్టారు**

**ఎంఐఎం కరీంనగర్ అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్**



**నేటి సాక్షి, కరీంనగర్:** సెక్యులర్ వాదుల దేశభక్తిని నిత్యం శంకించే బీజేపీ, ఆర్ఎస్ఎస్, సంఘ్ పరివార్ నాయకులు, ముస్లింలను బూచిగా చూపిస్తూ, హిందువులను ఓటు బ్యాంకుగా మాత్రమే మార్చుకొని రాజకీయ లబ్ది పొందుతున్నారని ఎంఐఎం కరీంనగర్ అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ విమర్శించారు. ఎంఐఎం అధినేత బారిష్టర్ అసదుద్దీన్ ఓవైసీ ఆదేశాల మేరకు, ఆదివారం రాత్రి నగరంలోని కశ్మీర్ గడ్డలోని ఓ ఫంక్షన్ హాల్‌లో 43, 61వ డివిజన్ల బాధ్యులు బర్కత్ అలీ, ఆతిన ఆధ్వర్యంలో 200మంది యువకులు, పెద్దలు ఎంఐఎంలో చేరారు. పార్టీలో చేరిన యువకులకు కండువాలు కప్పి గులాం అహ్మద్ ఎంఐఎంలోకి ఆహ్వానించారు. అనంతరం నిర్వహించిన రెండు డివిజన్ల స్థాయి సదస్సులో గులాం అహ్మద్ మాట్లాడుతూ.. ఎంఐఎం పార్టీ శాసనసభ పక్ష నేత అక్బరుద్దీన్ ఓవైసీ నిరుపేదల కోసం విద్యాసంస్థలను స్థాపించి, ఉచితంగా ప్రతి ఏడాదికి 22000 మంది విద్యార్థులను చదివిస్తున్నారని చెప్పారు. ఇలాంటి మంచి పనులను నాటి జనసంఘ్ వ్యవస్థాపకుడు శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ మొదలుకొని, నేటి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, అమిత్ షా, బండి సంజయ్ వరకు పేద విద్యార్థులకు కార్పొరేట్ విద్యను అందించేందుకు, తమ సొంత డబ్బులతో ఒక్క స్కూల్ ను నిర్మించారా అని ప్రశ్నించారు. గోదాం గడ్డలో గత రెండేళ్ల క్రితం ఎంఐఎం పార్టీ కార్పొరేటర్ కుటుంబ సభ్యులు విద్యార్థుల కోసం ఉచితంగా సైకిళ్లను తమ సొంత డబ్బులతో పంపిణీ చేస్తే, అట్టి కార్యక్రమాన్ని కేంద్రమంత్రి బండి సంజయ్ కాపీ కొట్టారన్నారు. దేశంలోని ప్రభుత్వ రంగ సంస్థల నుండి వచ్చే సీఎస్ఆర్ నిధుల (కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ) ద్వారా మాత్రమే బండి సంజయ్ సైకిళ్లను పంపిణీ చేశారన్నారు. ఈసైకిళ్లు మోడీ గిఫ్ట్ అని చెప్పడం, వాళ్లు పంపిణీ చేసే సైకిళ్లకు కాషాయపురంగు పులమడం ఎంతవరకు సమంజసమో సభ్య సమాజం ఆలోచించాలన్నారు. ఎంఐఎం పార్టీ చొరవతో నగరంలోని దళిత, ముస్లిం డివిజన్లలో స్మార్ట్ సిటీ ద్వారా వందల కోట్ల అభివృద్ధి పనులు జరగాయని పేర్కొన్నారు. కాశ్మీర్ గడ్డలో మోడల్ రైతు బజార్ నిర్మాణంతో పాటు గోదాం గడ్డలో మోడల్ దోబీ ఘాట్ నిర్మాణం ఎంఐఎం కృషి వల్లనే జరుగుతుందన్నారు. 2005-2006లో కాలంలో శాసహబ్ మొహోళ్ల నుంచి నగరంలోనే అత్యధికంగా 1280పైచిలుకు ఇందిరమ్మ ఇండ్ల స్థలాల పట్టాలు ఇప్పించిన ఘనత ఎంఐఎం కార్పొరేటర్ రాఫీయాసుల్తానా కే దక్కిందన్నారు. జగిత్యాలలో ఎంఐఎం కౌన్సిలర్ రజియుద్దీన్ కృషి ఫలితంగా 900డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ముస్లింలకు మంజూరయ్యాయని గుర్తు చేశారు. ఎంఐఎం పార్టీ విధి విధానాలకు ఆకర్షితులై యువకులు, సీనియర్ సిటిజన్స్ పెద్ద ఎత్తున పార్టీలో చేరుతున్నారన్నారు. రాబోయే రోజుల్లో పార్టీ బలోపేతం, విస్తరణ కోసం బారిష్టర్ అసదుద్దీన్ ఓవైసీ ఆదేశాల మేరకు చేరికలు కొనసాగుతాయన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ డిప్యూటీ మేయర్ అబ్బాస్ సమీ, నాయకులు బర్కత్ అలీ, ఆతిన, ఖమరొద్దీన్, ఇబ్రహీం, అఖీల్ ఫిరోజ్, శర్ఫుద్దీన్, అలిబాబా, అజర్ దబీర్, అన్నేమల్ల సురేశ్, మొహసీన్, సాజిద్, అన్వర్ ఖాన్, ఖాజా మజహరోద్దీన్, అజ్మత్ అలీ, ఖాలీద్, నసీం ఖాన్, అశు, అబిద్ అలీ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీకి స్థానిక సంస్థల ఎన్నికల్లో బుద్ధి చెప్పాలి




**నేటి సాక్షి కొమరం భీమ్ ఆసిఫాబాద్ ప్రతినిధి జూలై 28 :** కొమరం భీం జిల్లా. రెబ్బెన మండల కేంద్రంలో అదిలాబాద్ పార్లమెంట్ సభ్యులు గోడం నగేష్ . ఎంపీ లాడ్స్ కేంద్ర ప్రభుత్వ నిధులచే నిర్మించిన హైమాస్ లైట్లను ప్రారంభించిన కేసరి ఆంజనేయులు గౌడ్. పార్లమెంటు కో కన్వీనర్ కొలిపాక కిరణ్ . మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చేపడుతున్న అభివృద్ధి పథకాల ద్వారా కేంద్రం నుండి ఇచ్చిన నిదులు ద్వారానే గ్రామాలలో అభివృద్ధి జరుగుతుందని రాష్ట్రంలో ఆరు గ్యారంటీలు 420 అమలు కాని ఉచిత హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలన రెండు సంవత్సరాలు కావస్తున్న గ్రామ పంచాయతీలకు నిధులు ఇవ్వకపోవడంతో గ్రామాల్లో అభివృద్ధికి నోచుకోవడం లేదని కామారెడ్డి డిక్లరేషన్ బీసీలకు 42% రిజర్వేషన్లు ఇస్తామని చెప్పి 56 శాతం ఉన్న బీసీల్లో ముస్లింలను కలిపి బీసీలకు కాంగ్రెస్ పార్టీ తీవ్ర అన్యాయం చేస్తుందని. 42% బీసీ రిజర్వేషన్లు అమలు చేయడంలో కాంగ్రెస్ పార్టీ విఫలమైందని వృద్ధులకు నెలకు 4000 పెన్షన్ మహిళలకు నెలకు 2500. సంవత్సరానికి రెండు లక్షల ఉద్యోగుల జాబ్ క్యాలెండర్ ఏమైంది అని. నిరుద్యోగ భృతి 4016. రైతు భరోసా ఎకరాకు 15000. కౌలు రైతుకు 15000. విద్యార్థులకు స్కూటీలు. ఇస్తానని చెప్పి మోసం చేసిన కాంగ్రెస్ పార్టీని రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు బుద్ధి చెప్తారని అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కుందారపు బాలకృష్ణ. జిల్లా నాయకులు గోలెం తిరుపతి. మండల అధ్యక్షులు రాంబాబు. ప్రధాన కార్యదర్శి మల్లేష్. మండల మధుకర్. వెంకట్ గౌడ్ తదితర నాయకులు పాల్గొన్నారు

# కౌశిక్ రెడ్డిపై అసభ్య పోస్టులు

- బిఆర్ఎస్ నాయకుల ఫిర్యాదు



**నేటి సాక్షి హుజూరాబాద్ :** హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పై తప్పుడు ప్రచారాలు, అసభ్య పోస్టులు సోషల్ మీడియాలో పెడుతున్నారంటూ బిఆర్ఎస్ కార్యకర్తలు స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసారు కాంగ్రెస్ నాయకులు సోషల్ మీడియా లో అసభ్యమైన వ్యాఖ్యలు, అధికారిక పోస్టులు పెడుతు న్నారని ఆరోపిస్తూ, కౌశిక్ రెడ్డి కుటుంబ సభ్యులను హానీ చేయాలని కుట్రలు జరుగుతున్నాయంటూ ఫిర్యాదు చేశారు. కాంగ్రెస్ పార్టీ రాజకీయ పరాజయాన్ని మూలంగా చేసుకుని, దమ్ము లేకుండానే ఇలాంటి చర్యలకు పాల్పడుతోందని బిఆర్ఎస్ నాయకులు అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పరిపాలనపై నిలదీస్తున్న ఎమ్మెల్యేను లక్ష్యంగా చేసుకుని ఇలా బదనాము చేయాలన్నది కాంగ్రెస్ కుట్ర అని అన్నారు. ఇక నుంచి కుటుంబ సభ్యులపై పోస్టులు పెడితే చూస్తూ ఊరుకోబోమని బిఆర్ఎస్ నాయకులు హెచ్చరించారు. ఈ ఫిర్యాదు సమయంలో నియోజక వర్గంలోని కీలక బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ద్రౌపది సమేత ధర్మరాజు స్వాముల వారికి పుష్ప యాగం



**నేటి సాక్షి తిరుపతి జిల్లా (బాదూరు బాల) రామచంద్రాపురం :** మండలంలోని చుట్టుగుంట రామాపురం మహాభారతం ఉత్సవాలలో ముగింపు సందర్భంగా సోమవారం వైభవోపపేతంగా ద్రౌపది సమేత ధర్మరాజు స్వాముల వారికి పుష్పయాగం ఘనంగా నిర్వహించారు. దంపతులు ఉభయ దారులుగా చలం ప్రమీల, శివశంకర్ రెడ్డి వ్యవహరించారు వివిధ రకాల పుష్పాలను బెంగుళూరు నుంచి ప్రత్యేకంగా తెప్పించారు అర్చకులు కృష్ణ మూర్తి అయ్యంగార్ ఆధ్వర్యంలో వేదమంత్రాలు నడుమ మేళ తాళాలు మంగళ వాయిద్యాలు నడుమ అమ్మవారికి పుష్పాలను ఆలయానికి తీసుకొచ్చి పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహకులు, ఆలయం పూజారి మురుగయ్య,భక్తులు పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

# షటిల్ ఆడుతూ కుప్పకూలిన యువకుడు




**హైదరాబాద్, జూలై 28:** షటిల్ ఆడుతుండగా నాగోల్‌లో గుండెపోటుతో యువకుడు మృతి చెందాడు. ఖమ్మం జిల్లాలో తల్లాడకు చెందిన గుండ్ల రాకేష్ (25) హైదరాబాద్ లో ఓ ప్రైవేట్ సంస్థలో పని చేస్తూ నాగోల్ నివసిస్తున్నాడు. నాగోల్ లోని ఇండోర్ స్టేడియంలో రాకేష్ షటిల్ ఆడుతూ ఒక్కసారిగా కుప్పకూలి పడిపోయాడు. వెంటనే అతడిని స్థానిక ఆస్పత్రికి తరలించారు. రాకేష్‌ను పరీక్షించిన వైద్యులు అప్పటికే అతడు చనిపోయాడని వెల్లడించారు. గుండెపోటుతోనే మృతి చెందినట్లు వైద్యులు ప్రకటించారు.

# నిండుకుండలా సాగర్ జలాశయం

**నల్గొండ, జూలై 28:** ఎగువ నుంచి భారీగా వరద నీరు చేరుతుండటంతో సోమవారం నాగార్జున సాగర్ డ్యాం నిండుకుండను తలపిస్తుంది. శ్రీశైల ప్రాజెక్టు నుంచి 93,127 క్యూసెక్కుల వరద సాగర్‌కు వచ్చి చేరుతున్నది. ఇప్పటికే పూర్తి స్థాయి నీటిమట్టానికి చేరుకోవడంతోపాటు- ఎగువ నుంచి పెద్ద ఎత్తున వరద వస్తుండటంతో క్రస్టు గేట్లను ఎత్తడానికి అధికారులు సిద్ధమవుతున్నారు. మంగళవారం ప్రాజెక్టు రెండు గేట్లను ఎత్తే అవకాశం ఉన్నట్లు- తెలుస్తుంది. సాగర్ పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులు కాగా, ప్రస్తుత నీటిమట్టం 583.8 అడుగులుగా ఉంది. ప్రాజెక్టులో గరిష్ఠంగా 312.05 టీ-ఎంసీల నీటిని నిల్వ చేయవచ్చు. ఇప్పుడు 293.97 టీ-ఎంసీల నీరు ఉన్నది.